ANDHRA JYOTI, VIJAYAWADA Regd No. H. 543

ఉదయం ★★★ Telephones 74212, 74343

జర్మనీలో కొత్త శస్త్ర చికిత్స

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10— వ్యాధిగ్రస్తమైన టిష్యూను తొలగించ కుండా నాశనం చేయడానికి శస్త్ర వైద్య నిపుణులు కొత్త పద్ధతిని కనుగొన్నారు. ఎక్కువ జర్మనీలో డాక్టర్లు ఇక్విడ్ నైట్రోజన్ ద్వారా 0 180 సెంటిగ్రేడ్ డిగ్రీలవరకు శీతలం కావించిన పరికరాలను విజయవంతంగా ఉపయోగించారు. ఈ పద్ధతిని అనుసరించినప్పుడు టిష్యూలో అధిక భాగం ఘనీభవించగలదు. అది గడ్డ కట్టుకొని పోగానే నెర్వ్స్ నాశనంఅవుతాయి. మిగిలిన భాగాలు ఎట్టి ఇబ్బంది లేకుండా వాటంతట అవి నిర్జీవమౌతాయి. శీతలం కావించిన శస్త్ర పరికరాలను రక్తం ఎక్కువగా వుండే భాగాలను చికిత్స చేయడానికి ఉపయోగించవచ్చు.

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

చిట్టి చిట్టి బిస్కట్లు చిట్టి పాపలకు ముచ్చట్లు
కారవెల్లి సాల్టు బిస్కట్లు కరకరలాడే బిస్కట్లు
ampro
ఆంప్రో వారి చిట్టీచిట్టీ
నూతన సృష్టిలోనే యున్నది
బాలలకు మంచి పుష్టి
AMPRO FOOD PRODUCTS, Hyderabad-39.

122601

సంపుటి 13 : : సంచిక 72 | విజయవాడ, సెప్టెంబరు 11, 1972 సోమవారం | 8 పేజీలు : : 18 పైసలు (Inclusive of Excise Duty)

పట్టణ ఆస్తుల పరిమితిపై రెండు, మూడు మాసాలలో బిల్లు



విజయవాడ ఆటోనగర్‌లో సహకార రంగంలో నెలకొల్పిన తవుడు నూనె ఫ్యాక్టరీకి ఆదివారంనాడు ముఖ్యమంత్రి శ్రీ పి. వి నరసింహారావు ప్రారంభోత్సవం చేస్తున్న దృశ్యం

వ్యవసాయ ప్రాతిపదికపై రాష్ట్రంలో విశేషంగా పరిశ్రమల సంస్థాపన

విజయవాడలో ముఖ్యమంత్రి శ్రీ పి.వి. ప్రకటన

సహకారరంగంలో 20.21 లక్షల పెట్టుబడితో నెలకొల్పిన తవుడు నూనె కర్మాగారానికి ఆటోనగర్‌లో ప్రారంభోత్సవం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, సెప్టెంబర్ 10 —

వ్యవసాయం ప్రాతిపదికగా హెచ్చుగా పరిశ్రమలను రాష్ట్రంలో స్థాపించి, ముడి పదార్థాల ఎగుమతికి స్వస్తిచెప్పాలని ఇక్కడ తవుడు, నూనె ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం చేస్తూ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తెలియ చేశారు.

ఆంధ్రప్రదేశ్, ముఖ్యంగా ముడిపదార్థాలు అమ్ముకునే రాష్ట్రంగావుంది, తక్కువ ధరలకు ముడిపదార్థాలను విక్రయిస్తున్నారు. నూతన పరిశ్రమల ద్వారా వాటికి మరొక రూపం తెస్తే అదాయం కూడా పెరుగుతుందని ఆయన అన్నారు.

"వ్యవసాయం అభివృద్ధి చెందిన మన రాష్ట్రం వ్యవసాయానికి చెందిన పరిశ్రమలను నెలకొల్పి, మన రాష్ట్రంనుంచి సరకులను ఇతర రాష్ట్రాలకు ఎగుమతిచేయవలసి వుంది. అందుకుగాను పరిశోధనలు జరపవలసి వుంటుంది. గోధుమలు వందే చోట గోధుమ ఉత్పత్తులు వున్నాయని, మన దియ్యానికి మారుమూలాలు కలుగచేయడానికి ఏవిధంగా వీలుంటుందో పరిశీలించా'' లని ఆయన పేర్కొన్నారు.

సహకార రంగం విషయం ప్రస్తావించి, సహకార సంస్థలు ప్రభుత్వంద్వారా ఇంతవరకు సహాయం పొందడం జరుగుతున్నది. ఆ విధానం హర్షణీయమైపోయి, ప్రతిసంస్థ తన కాళ్ళమీద నిలబడేట్టు చూడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఏ స్వరూపంలో ఏది అవసరమో అనేది ఆ సంస్థలు చూడగోరాలని అన్నారు.

నాల్గవ పంచవర్ష ప్రణాళికవరకు సహకార సంస్థలకు సహకారాన్ని ప్రభుత్వం అందచేసిందని, అయిదవ పంచవర్ష ప్రణాళికలో ఆ సంస్థల స్వరూపాన్ని మార్చి, ఆ స్థానే కొత్త సంస్థలను నెలకొల్పడంవల్ల నష్టమేమీ వాటిల్లదని ఆయన పేర్కొన్నారు.

''రాజకీయ చైతన్యంవున్న కార్యకర్తలు ఓపిక పట్టండి. మీకు ముమ్ముందు చేతినిండా పని వుంది. ప్రజలను అభ్యుదయ పంథాలో నడపండి."

"మరాతత్వాలలోను, నాయకుల మధ్య విభేదాలలోను మీరు పావులలా వుండి మీ భవితవ్యాన్ని పాడుచేసుకోకండి" అని అన్నారు.

సహకార సంస్థలలో అందరు పనిచేసినవారవేనని అన్నారు. రాజకీయాలకు అతీతంగా సహకార సంఘాలు వుండాలని పార్టీ రాజకీయాలను విస్మరించి పనిచేసినప్పుడే అవి సక్రమంగా పనిచేయగలవని ఆయన అన్నారు.

సహకార సంస్థల పరిస్థితులను గమనించి, వాటి ఆర్థిక పరిస్థితులను మెరుగు పరచడానికి ఆలోచించవలసి వుంటుందని అన్నారు.

అయిదవ పంచవర్ష ప్రణాళికలో 40 వేల కోట్ల వ్యయం కానున్నదని, అందులో 50 శాతం సహకార రంగానికి కేటాయించేంట్టుగా చూడాలని అన్నారు.

అయిదవ పంచవర్ష ప్రణాళికలో గుత్తాధిపత్యం పోతుందని కార్యక్రమాల నిర్వహించినవారికే ప్రాముఖ్యత ప్రోత్సాహం పుండగలదని ఆయన తెలియచేశారు.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యాన 20.21 లక్షల రూపాయల వ్యయంతో ఇక్కడ జహ్వాన్ ఆటోనగర్‌లో తవుడునుంచి నూనెను తయారుచేసే కర్మాగారాన్ని నెలకొల్పారు.

సమావేశానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం ప్రారంభోత్సవంచేస్తూ, నూనె మిల్లును లాభసాటి సంస్థగా నిర్వహించబడేట్టు చూడాలని విజ్ఞప్తిచేశారు.

రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు ప్రసంగిస్తూ, కృష్ణా జిల్లాలో ఏడి సహకార రైసు మిల్లులు వున్నాయని, అందులో రెండు తప్ప మిగిలినవి లాభసాటిగా పనిచేయడం లేదని అన్నారు. సహకార సంస్థలలో అమితంగా నష్టాలు వస్తున్నాయని. దానికి నివారణోపాయం కనుగొనాలని అన్నారు.

పార్టమెంటు సభ్యురాలు శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ప్రసంగిస్తూ, సహకార సంస్థల ద్వారా నిత్యావసర వస్తువులను, వ్యవసాయిక పనిముట్లను అందచేయాలని అన్నారు.

శాసనమండలి సభ్యుడు శ్రీ గంటా కృష్ణమూర్తి, శ్రీ దుగ్గిరాల నారాయణరావులు కూడా ప్రసంగించారు.

రాష్ట్ర ఫెడరేషన్ ప్రెసిడెంటు శ్రీ వి. జగపతిరావు స్వాగతం చెబుతూ జిల్లాలో రెండు వందల రైస్ మిల్లులు వున్నాయని. అందువల్ల తవుడు అధికంగా సరఫరా కాగలదని అన్నారు. నేడు ప్రారంభించిన మిల్లువల్ల పంద మందికి ఉపాధి కలుగగలదని అన్నారు.

ఈ మిల్లు నుంచి వచ్చే ఉప ఉత్పత్తుల ద్వారా పశువులకు దాణాను సరఫరాచేసే యూనిట్‌ను కూడా పెట్టగలమని అన్నారు.

శ్రీ ఎ. భక్తవత్సలరెడ్డి వందన సమర్పణ చేశారు.

ఉత్తర కోస్తాకు తుపాను ప్రమాదం

మద్రాసు, సెప్టెంబర్ 10— ఉత్తర ఆంధ్ర కోస్తాకు చేరువలో కళింగపట్నం వద్ద నేటి ఉదయం తుపాను కేంద్రీకృతమై వుంది. ఈ తుపాను దిశ్యాహ్నానికి కళింగపట్నం దాటి వుండవచ్చు తెలుస్తున్నది.

గంటకు 150 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఈ తుపాను గాలులు వచ్చే 24 గంటలలో శ్రీకాకుళంజిల్లా కోస్తా తీరాన్ని తాకవచ్చు.

ఆంధ్రప్రదేశ్ అంతటా ఈదురు గాలులతో కూడా వాతావరణం వుంటుంది.

ఆంధ్రప్రదేశ్ ఉత్తర కోస్తా తీరంలో భారీ వర్షాలు కురుస్తాయి. తెలంగాణా, దక్షిణ కోస్తాలలో ఒక మాదిరి వర్షాలు పడవచ్చు.

కలకత్తాలో తుఫానువల్ల ఇల్లుకూలి ముగ్గురికి గాయాలు

కలకత్తా, సెప్టెంబర్ 10— సెప్టెంబరులో కురిసిన తుఫాను కారణంగా కలకత్తాలో ఒక ఇల్లు కూలిపోగా ముగ్గురు వ్యక్తులకు గాయాలు తగిలాయి. గాయాలు తగిలిన వారిని ఆసుపత్రిలో చేర్చారు.

విజయవాడ కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి వెల్లడి

నాయకుల మధ్య విభేదాలలో తలదూర్చి శక్తి యుక్తులను వృథా చేసుకోనరాదని శ్రీ నరసింహారావు హెచ్చరిక

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ సెప్టెంబర్ 10—

వచ్చే రెండు మూడు నెలలలో నగరాలలోని ఆస్తులపై ఒక పరిమితి విధించడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి వి. నరసింహారావు నేటి ఉదయం ఇక్కడ జరిగిన కాంగ్రెస్ కార్యకర్తల సభలో వెల్లడించారు.

సిటీ కాంగ్రెస్ కార్యాలయంలో ముఖ్యమంత్రి కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగిస్తారనే కారణంతో పట్టణంలోని వివిధ వర్గాలకు చెందిన కార్యకర్తలు హాజరయ్యారు.

కాని అంతలో ఒకరిమీద ఒకరు నిందారోపణలు చేసుకొంటూ వివాదాలు చేసుకొని గలాభా చేశారు. ముఖ్యమంత్రి సభాస్థలికి వచ్చిన గలభా సద్దుపాటు కాలేదు.

అంతలో ముఖ్యమంత్రి వేదిక దద్దరిల్లేలా ఈ విధంగా ప్రసంగించారు. ఏది నిమిషాలపాటు వివాదాలలో గడిచింది. విజయవాడ కాంగ్రెసు కార్యకర్తలలో ఎంత ఉద్రేకం వుందో అంత నిబ్బరాన్ని కూడా అలవరచుకోవాలి. రాజకీయ కార్యకర్తలకు ఉద్రేకం అవసరం.''

"మీ ఉద్రేకాన్ని కాంగ్రెస్ సంస్థపట్ల గల భక్తిని పరీక్షించే సమయం వచ్చింది. రెండు మూడు రోజుల్లో ఈ సంస్కరణ బిల్లు బయటపడుతుంది. మరి రెండు మూడు నెలలలో పట్టణ ఆస్తులపై గరిష్ఠ పరిమితిని కూడా పెట్టబోతున్నాము. అప్పుడు తెలుస్తుంది. ఎవరు కాంగ్రెసో ఎవరు కాదో కాకి కోకిల ఒకరీతి మాదిరిగా పుంటాయిఇప్పుడు.

"మరాతత్వాలలో నాయకుల మధ్య వున్న విభేదాలలో మీరు పావులు కాకండి" అని ఉపన్యాసాన్ని ముగించారు

సిటీ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ముఖ్యమంత్రి సభకు హాజరయ్యే ముందుగానే. విభిన్న వర్గాల మధ్య గలభా జరిగింది ముఖ్యమంత్రి సభకు హాజరయ్యారు.



విజయవాడ అభ్యుదయ వేదిక ఆధ్వర్యాన ఆదివారంనాడు జరిగిన స్వాతంత్ర్యయోధుల సన్మానసభలో ప్రసంగిస్తున్న ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు

తెలంగాణా ప్రాంతంలో తీవ్ర దుర్భిక్ష పరిస్థితి

పరిష్కారానికి ప్రాంతీయ సంఘంచే సప్త సూత్ర కార్యక్రమం సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 10—

తెలంగాణా ప్రాంతంలో దుర్భిక్ష పరిస్థితిని లక్షణం ఎదుర్కొనడానికి ప్రాంతీయ సంఘం ఏడు అంశాల కార్యక్రమాన్ని సూచించింది.

ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఇక్కడకు వచ్చినప్పుడు గత శుక్రవారం వారు ప్రాంతీయ సంఘం అధ్యక్షులు శ్రీ కె. రాజమల్లు, పరిశీలకులు సభ్యులకలసి తొమ్మిది పేజీల విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు. ఆ విజ్ఞప్తి పత్రంలో ఈ ఏడు అంశాల కార్యక్రమాన్ని సూచించారు. తెలంగాణా ప్రాంతానికి సహాయక బర్యలకోసం ఒక్కొక్క జిల్లాకు అయిదుకోట్ల రూపాయల చొప్పున 45 కోట్ల రూపాయల సహాయం తక్షణం ఇవ్వాలని ఆ మెమొరాండంలో పేర్కొన్నారు.

ఆ విజ్ఞప్తి పత్రంలో ఈ క్రింది చర్యలను సూచించారు :

మంచినీటి సౌకర్యాలు కలిగించడానికి పెద్ద ఎత్తున. విస్తృతంగా కార్యక్రమాలు ప్రారంభించాలి. ఇందుకుగాను అత్యవసర్యోరిగ్గలన్నింటిని స్వాధీనం చేసుకోవాలి.

చౌక డిపోలను ఎక్కువగా ప్రారంభించాలి. ఆ డిపోలకు తగినంతగా ఆహార ధాన్యాలు సప్లయి చేయడానికి ఏర్పాట్లు చేయాలి.

గ్రామాలలో పశుగ్రాస కేంద్రాలను ఏర్పాటుచేయడంద్వారా పశుగ్రాసం సప్లయికి ఏర్పాట్లు చేయాలి. అవసరమైనంత తగినంతగా సప్లయి చేయాలి. ఇతర ప్రాంతాలనుంచి తెప్పించాలి.

పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు, వృద్ధులకు ప్రత్యేక పోషకాహారం సప్లయి కార్యక్రమం ప్రారంభించాలి.

ఇక ముందు వర్షాలు కురిసినట్లయితే సాధ్యమైన చోట్ల రాబి పంట కార్యక్రమాలు చేపట్టాలి.

పోచంపాడు, నాగార్జునసాగర్ వంటి మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టుల వంటి దీర్ఘకాల కార్యక్రమాలను, మంచినీటి సప్లయి కార్యక్రమాలను త్వరితం చేయాలి.

తెలంగాణా ప్రాంతంలో ఇటీవల కాలంలో ఇటువంటి అసాధారణ దుర్భిక్ష పరిస్థితి ఏర్పడలేదని ఆ మెమొరాండంలో తెలియజేశారు. గత సంవత్సరం కూడా తీవ్ర అనావృష్టి పరిస్థితి ఏర్పడడంవల్ల ఈ సంవత్సరం పరిస్థితి మరింత ప్రమాదకరంగా తయారయిందని, అసలే వెనుకబడిన ప్రాంతం కావడం చేతనగా రెండు సంవత్సరాలు దుర్భిక్షానికి గురికావడంతో పంచనీరు, ఆహార ధాన్యాలు పశుగ్రాసం కొరత ఏర్పడిందని ఆ పత్రంలో వివరించారు.

దాదాపు వర్షాలు ఏమీ కురవక పోయిన ఫలితంగా 16.72 లక్షల ఎకరాలు సాగు కావలసి వుండగా 4.67 లక్షల ఎకరాలు మాత్రం సాగుఅయ్యిందని. 1971-72 సంవత్సరంలో బరీప్ పంట 49 శాతం తగ్గగా ఈ సంవత్సరం 72 శాతం తగ్గిందని తెలియజేశారు.

జూన్ నెల చివరలో జరిపిన కొద్దిపాటి జల్లులకు కొన్ని ప్రాంతాలలో వేసిన పెట్టుబడులు తీవ్ర అనావృష్టివల్ల ఎండిపోయాయని. మీడియం, మైనర్ ఇరిగేషన్ వనరుల క్రింద కూడా తగినంతగా నీరు సప్లయి కాకపోవడం వల్ల పరిణామాలు చేయలేకపోయారని. ఆ ప్రాంతంలోని చెరువులన్నీ ఎండిపోయి వున్నాయని ఆ పత్రంలో తెలియజేశారు.

ఉదాహరణకు మహబూబ్‌నగర్ జిల్లాలోని 3254 చెరువులలోను 4 వేలకు పైగా చెరువులకు ఒక్క చుక్క నీరు కూడా రాలేదని, మిగిలిన చెరువులకు కూడా 2 నుంచి 5 అడుగుల నీరు మాత్రం వచ్చిందని. ఇదే పరిస్థితి ఆ ప్రాంతంలోని అన్ని జిల్లాలలోను వుందని వారు వివరించారు. నిజామ్‌సాగర్ రిజర్వాయర్‌లో నీరు తక్కువగా వుండడం వల్ల గత జూలై 31వ తేదీన మెయిన్ కాలువలు మూసివేయడం జరిగిందని. వైరా, పాలేరు ప్రాజెక్టులలో నీటిమట్టం మామూలుకంటే తక్కువగా వుందని వివరించారు. ఆ ప్రాంతంలోని

(మిగతా 3 వ పేజీలో)

పశ్చిమ జర్మనీకి స్వర్ణపతకం

ఒలింపిక్ హాకీపోటీలో పాకిస్తాన్‌కు రజత, ఇండియాకు కాంస్య పతకాలు లభ్యం

మ్యూనిక్, సెప్టెంబర్ 10—

ఒలింపిక్ హాకీ ఫైనల్స్‌లో పాకిస్తాన్‌ను, పశ్చిమజర్మనీ ఓడించి 48 సంవత్సరాల తర్వాత మొట్టమొదటిసారిగా యూరోపియన్ దేశం స్వర్ణపతకాన్ని గెలుచుకున్నది.

1920 హాకీపోటీలో ఇంగ్లండ్ హాకీ గెలుచుకొనగా, పాకిస్తాన్ రజత పతకాన్ని గెలుచుకొంది.

సెమి-ఫైనల్స్‌లోపాకిస్తాన్ రోడిపోయిన ఇండియా హాలెండ్‌పై గెలిచి కాంస్య పతకాన్ని గెలుచుకున్నది.

ఆసియన్ పద్ధతిలో ఆటను యూరోపియన్ జట్టు సమర్థవంతంగా ప్రతిఘటించగలిగింది.

ఆట మొదటి సగంవరకు ఎవరు ఒక్క గోలుకూడా చేయలేకపోయారు. 60 వ నిమిషంలో జర్మన్ ఆటగాడు హైహేల్‌క్రాసీ ఒక గోలు కొట్టారు.

ఆట రసీసం డ్రా చేసుకొనడానికి పాకిస్తాన్ తీవ్రంగా ప్రయత్నించింది కాని ఫలితం లేకపోయింది.

ఇండియాకు కాంస్య పతకం

హాలెండ్‌పై ఇండియా 2-1 గోలులతో గెలిచి కాంస్య పతకం గెలుచుకొన్నది.

ఇండియా జట్టులో రెండు గోలు

(మిగతా 3 వ పేజీలో)

సెలవు

వినాయక చవితి పండుగ సందర్భంగా "ఆంధ్రజ్యోతి" కార్యాలయానికి సెప్టెంబర్ 11 వ తేదీ సెలవు. తరువాత సెప్టెంబర్ 12 వ తేదీ మంగళవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం సెప్టెంబర్ 13 వ తేదీ బుధవారం.

మేనేజరు,
"ఆంధ్రజ్యోతి"

విల్లీబ్రాంట్‌తో పాంపిడో చర్చలు

మ్యూనిక్, సెప్టెంబర్ 10— ఫ్రాన్స్ ప్రెసిడెంట్ జార్జిపాంపిడో ఐదుదిట్టమైన భద్రతా చర్యల మధ్య పశ్చిమజర్మనీ ఛాన్సలర్ విల్లీబ్రాంట్‌ను కలుసుకుని చర్చలు జరిపారు.

ఇరువురు నాయకులు ఒలింపిక్ క్రీడలు జరుగుతున్న మ్యూనిక్‌కు సమీపంలోని ఒక గ్రామీణ ఎస్టేటువద్ద సమావేశమై యూరప్ ఉమ్మడి మార్కెటు గురించి, భద్రతా సమస్యల గురించి చర్చించారు.

పాంపిడో అధికార పర్యటన నిమిత్తం ఇక్కడికి వచ్చారు. ఇక్రాడెల్ క్రీడాకారుల మృతివల్ల అయన సంతాపం వెలిబుచ్చారు.

NSC NATIONAL

పనియోగదారులకు మా కానుక

రేపల్లె - మెయిన్‌రోడ్‌లో మా 5వ బ్రాంచి షోరూమ్‌ను 12-9-72 న ప్రారంభించు సందర్భమున మీ సహకారమును అభ్యర్థించుచున్నాము.

ప్రతివారికి అనువైన ధరలలో నాణ్యత నిపుణత, నవీనత దృష్టితో తయారైనవే మా "నేషనల్" బ్రాండ్ పాదరక్షలు. ఒక్కసారి మా షాపును సందర్శించిన మీరు మాతో తప్పక ఏకభావిస్తారు.

నిత్య నవీనత మా "నేషనల్" ప్రత్యేకత.

నేషనల్ షూ కంపెనీ
హనుమాన్‌పేట - విజయవాడ - 3

ఆనందానికి శ్రేష్ఠమైన వర్జీనియా మిశ్రమం!
కింగ్ సైజ్ 10 సిగరెట్లు 80 పైసలు
రెగ్యులర్ సైజు 10 సిగరెట్లు 75 పైసలు
Newdeal FILTERS
Newdeal
FILTER KINGS
హర్షిగా భారతీయం విదేశ మారకం అదా చేయుటకు సాయం పడును
MADE IN INDIA
న్యూడీల్ ఫిల్టర్-టిప్
గోల్డెన్ టొబాకో కంపెనీ లిమిటెడ్, బొంబాయి-56
భారతదేశమందు ఇట్టి పరిశ్రమల్లో పెద్ద స్వదేశీయ సంస్థ
GT (M)-105- Tel

1972 సెప్టెంబర్ 11 సోమవారం
శ్రీ పరీధావి నామ సంవత్సర
భాద్రపద శుద్ధ చవితి
చవితి: తె॥ 4-18
చిత్త: మ॥ 2-03
వర్జ్యం: రా॥ 9-17నుంచి 11-04 వరకు

* * *

1972 సెప్టెంబర్ 12 మంగళవారం
శ్రీ పరీధావి నామ సంవత్సర
భాద్రపద శుద్ధ పంచమి
పంచమి: పూ॥ 7
స్వాతి: మ॥ 4-36
వర్జ్యం: రా॥ 12-04 నుంచి 1-52వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

వినాయక చవితిపై వ్యాప్తిలోవున్న కథలు

భాద్రపదశుద్ధ చవితినాడు వినాయకుని జన్మదినం. ఆరోజున సమస్త దేవతలు అయనను భక్తితో పూజిస్తారు. అయనను అనేక పేర్లతో పిలుస్తారు. "గజాననుడు" అని. "గణపతి" అని. "విఘ్నేశ్వరుడు" అని. "విఘ్నరాజు" అని. "ఏకదంతుడు", "గణాధిపతి" అని.

ప్రతి శుభకార్యానికి గణపతిని పూజించనిదే అది నిర్విఘ్నంగా పూర్తికాదని నమ్మకం. శ్రీరామచంద్రమూర్తి రావణ సంహారానికి ముందుగా గణపతిని పూజించినట్టు రామాయణంలో కలదు. కురుక్షేత్ర యుద్ధానికి ముందుగా పాండవులు విఘ్నేశ్వరుని పూజించినట్టు మహాభారతంలో వున్నది.

విఘ్నేశ్వరుడు పొట్టి రూపంలో, గజాననంలో, పెద్ద బొజ్జతో, నాగబంధంతో చాలాముచ్చటగా వుంటాడు.

రుద్రగణాలపై అధికారం లక్ష్మీగణాధిపతులకు ఇస్తానని పరమేశ్వరుడు దేవగణాధిపతి అయిన కుమారస్వామితో అన్నాడు. అందుకు కుమారస్వామి ఒప్పుకోలేదు. అప్పుడు తమ్ముడు కుమారస్వామికి, లక్ష్మీ గణాధిపతి అయిన వినాయకునికి ఒక పోటీ కల్పించాడు. "మీ ఇద్దరు మీ మీ వాహనాలపై వెళ్ళి పుణ్యక్షేత్రాలు చూస్తూ, పుణ్య తీర్థాలలో స్నానాదులు చేస్తూ భూప్రదక్షిణంచేసి, ఎవరు ముందుగా కైలాసానికి వస్తారో వారికి సర్వ గణాధిపత్యం ఇస్తాను" అన్నాడు. అందరు ఇద్దరు సమ్మతించారు. కుమారస్వామి నెమలి వాహనమెక్కి వెళ్ళిపోయాడు. లక్ష్మీ



"ఓ బొజ్జ గణపయ్య...."

లక్ష్మీ గణపతికి గణాధిపత్యం ఇచ్చాడు. అందుకని అయన "గణాధిపతి" అయినాడు.

"ఏకదంతుడు"

పార్వతీ, పరమేశ్వరులు ఏకాంతంలో వుండగా అగస్త్య మహామునివచ్చి లోనికి పోతుండగా వినాయకుడు అడ్డగించాడు. దానికి ఆ మునికి కోపం వచ్చి యుద్ధంచేయగా, గణపతి తనకువున్న దంతాలలో ఒకదాన్ని విరచి దానితో యుద్ధం చేశాడని ఒక పురాణగాథ కలదు. అందుకే "ఏకదంతుడు" అని పేరు వచ్చింది.

"గజాననం"

గణపతి జన్మదినంనాడు కైలాసానికి అందరు వచ్చారు. దేవతలు అందరు సమస్త విధాలుగా దీవించారు. కాని, శనేశ్వరుడు మాత్రం తలఎత్తి గణపతిని చూడలేదు. పార్వతి తలఎత్తి చూచి, దాదుడిని దీవింపమని కోరింది. అప్పుడు శనేశ్వరుడు "తల్లీ! నేను తలఎత్తి చూచిన వారి తల పగిలిపోతుంది. అలానాకు శాపంవున్న"దనిఅన్నాడు. దానికి పార్వతి "పరవాలేదు. పార్వతీ పుత్రునికి ఆ భయంలేదని అన్నది. అప్పుడు శనేశ్వరుడు తల ఎత్తిచూచినాడు. వెంటనే గణపతి తల పగిలిపోయింది. మూర్ఛపోయాడు. అప్పుడు పరమేశ్వరుడు "యదు స్థానమైన దక్షిణ దిశచూస్తూ ఉత్తర దిశను తలపెట్టి కొనివున్న వాని శిరస్సు నరికి తెం"డని చారులను పంపాడు. వారు ఉత్తర దిశగా తలపెట్టుకొని నిద్రిస్తున్న ఒక ఏనుగు తల నరికి తెచ్చి పరమేశ్వరునికి ఇచ్చారు. పరమేశ్వరుడు దాన్ని గణపతి మొండెమునకు అతికించి ప్రాణంపోశాడు. అందుకని గణపతికి ఏనుగు తల వచ్చిందని ఒక పురాణ కథ వున్నది. ఈ భాద్రపద శుద్ధ చవితినాడు గణపతిని పూజించితే, సర్వ శుభాలు కలుగుతాయని హిందువుల విశ్వాసం.

గణపతి కళ్యాణం

పార్వతీ పరమేశ్వరులు గణపతికి వివాహం చేయ సంకల్పించారట. విశ్వరూపుడైన ప్రజాపతికి సిద్ధి, బుద్ధి అనే ఇద్దరు కుమార్తెలు వున్నారు. వారు గుణవతులు. రూపవతులు. విశ్వరూపుడు తన కుమార్తెలను గణపతికి భార్యలుగా చేయమని కుమారకుడును కోరాడు. గౌరీ శంకరులు అంగీకరించి విశ్వరూపుని కుమార్తెలైన సిద్ధి. బుద్ధిలను గణపతికి యిచ్చి వివాహంచేశారు. కొంతకాలానికి సిద్ధికి క్షేమ అనే పుత్రుడు. బుద్ధికి లాభుడనే పుత్రుడు కలిగారు.

భాద్రపద శుద్ధ చవితినాడు అందరు అభ్యంగన స్నానంచేసి, పాలపిల్లినితెచ్చి, దాన్ని కలువపూలు, తామరపూలు మొదలైన పుష్పాలతో అలంకరించి, పెరుగన్నం, మొక్కజొన్న పొత్తులు కడతారు. దాని క్రింద పీట వేసి మట్టితో చేసిన వినాయకుని బొమ్మ పెట్టి పూజిస్తారు. చైత్రశుద్ధ పాడ్యమి మొదలు శ్రీరామనవమి వరకు వసంత నవరాత్రులు, అశ్వయుజ శుద్ధ పాడ్యమి నుంచి నవమి వరకు దేవీ నవరాత్రులు ఎలా చేస్తారో అదే విధంగా ఈ చవితినుంచి రెండ్రోజులు గణపతి నవరాత్రులు చేస్తారు. ఈ రెండ్రోజులు సంగీత, నృత్య వాయిద్యాలతో పూజలు చేసి, రెండ్రోజు రోజున నదులలో పడిపెడతారు. గణపతికి పదహారు నామాలు వున్నవి. వాటిని ప్రమాణ సదయంలో పఠించితే ఎలాంటి బాధలు కలగవని కొందరి విశ్వాసం. సుముఖాయ, ఏకదంతాయ, కపిలాయ, గజకర్ణాయ, లంబోదరాయ, వికటాయ, విఘ్నరాజాయ, గణాధిప, ధూమకేతవే, గణాధ్యక్షాయ, ఫాలచంద్రాయ, గణాననాయ, వక్రతుండాయ, శూర్పకర్ణాయ, హేరంభాయ, స్కన్దపూర్వజాయ."

ఈ రోజున ఏ వృత్తిలోవున్నవారు ఆయావృత్తి పనుపులు పెట్టి పూజచేస్తారు. త్యాగరాజస్వామి గణపతిపై చాలా కృతులు వ్రాశారు. ఈ గణపతి ఉత్సవాలు మన దేశంలోనేకాక విదేశాలలో కూడా చాలా ఘనంగా చేస్తారు. మార్వాడీయ, గుజరాతీలు దీన్ని "గణేశ చతుర్థి" అంటారు. వినాయకుడు కోరిన కోర్కెలు తీర్చే కల్పవృక్షమని హిందువుల విశ్వాసం.

విజయవాడ తవుడు నూనె కర్మాగారం విశేషాలు

సహకార రంగంలో తవుడు నుంచి నూనె తీసే కర్మాగారం ఒకటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య వారు జవహర్ ఆటోనగర్, విజయవాడలో స్థాపించారు. ఈ సమాఖ్యకు శాసనసభ్యులు శ్రీ వి. జగపతిరావు అధ్యక్షులు. ఈ కర్మాగారం 24 గంటలలో 30 టన్నుల తవుడు నుంచి సుమారు 5 టన్నుల నూనె తీస్తుంది. ఇది ఆరోతీయ సహకార అభివృద్ధి సంస్థ, ఢిల్లీ వారి ఆర్థిక సహాయంతో, సమాఖ్య స్వంత ధనంతో నిర్మించబడింది. దీని నిర్మాణానికి 21 లక్షల రూపాయలు ఖర్చు అయింది.

ఈ కర్మాగారంలో తవుడునుంచి, వేరుశనగ పిండికరగే రాసుంచి కూడా నూనె తీయవచ్చు. ఈ నూనెను సబ్బులు వగైరా చేయడానికుపయోగిస్తారు. తవుడునుంచి నూనె తీయుకర్మాగారం మన రాష్ట్రంలో సహకార రంగంలో ఇదే మొదటిది. అయితే ఇట్టివి ప్రయివేటు రంగంలో మన రాష్ట్రంలో చాలా వున్నాయి. సహకార రంగంలో ఇటువంటి కర్మాగారాలు పంజాబ్, మధ్యప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, మహారాష్ట్రలలో వున్నాయి.

తవుడునూనె కర్మాగారాలు లేనప్పుడు ఉత్పత్తి అయిన తవుడు పశువులకు, కోళ్ళకు ఆహారంగా వినియోగించేవారు. ఈ కర్మాగారాలు స్థాపించిన తరువాత నైతం నూనె తీయగా మిగిలే తవుడును మామూలు తవుడు పరలేనే పశువులు, కోళ్ళు పగయిరాలకు ఆహారంగా ఉపయోగించవచ్చు. ఈ తవుడు ఇతర దేశాలకు కూడా పెద్దఎత్తున ఎగుమతి అవుతోంది. దీని ఎగుమతివలన మనకు విదేశ దూరక ద్రవ్యం కూడా లభిస్తున్నది. ఉత్పత్తి అయిన నూనె మాత్రం మన దేశములోనే వాడుతున్నాడు.

మన రాష్ట్రంలో 143 సహకార విద్యుత్ మిల్లులు ఎక్కువగా కృష్ణా, పశ్చిమ గోదావరి, గుంటూరు జిల్లాలలో వున్నవి. ధాన్యం ఉత్పత్తి అధికంగా జరిగే కృష్ణా, గోదావరి డెల్టాలు కేంద్ర స్థానమైన విజయవాడలో యీ కర్మాగారం నిర్మించటంవల్ల తవుడు నూనె రవాణా చాలా సౌకర్యంగా ఉంటుంది.

ఈ కర్మాగారంవలన మొత్తం 60మందికి ఉద్యోగాలులభించాయి. ఇందులో ఇంజనీర్లు, కెమిస్టులు, ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, బాయిలర్ అటెండర్లు, ఫిట్టర్లు మొదలుగాగల సాంకేతిక సిబ్బందిని, గోదాము కీపర్లు, తవుడు కొనుగోలు అధికార్లు, నూనె అమ్మకపు అధికార్లు, గుమస్తాలు మొదలుగాగల పరిపాలనా సిబ్బంది ఉన్నారు. వీరందరకు నెలకు రు. 12,000/-లు జీతాల క్రింద ఖర్చవుతుంది. వీరు గాక 30, 40 మంది దినసరిత్వపు కార్మికులు కూడా ఉన్నారు. యీ కర్మాగారం మొత్తం 100 మందికి ప్రస్తుతం ఉపాధి కల్పించినది.

దీనిని నడుపుటకు నెలకు 900 టన్నుల తవుడు కావాలి. రు. 5 లక్షలు ధనము

శ్రీ
సి. వి. గోపాలకృష్ణ
(స్పెషల్ కాడర్ డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ కో-ఆపరేటివ్ సొసైటీస్)

కావాలి. ఆర్థిక సహాయం కొరకు ఢిల్లీలోని ఆరోతీయ సహకార అభివృద్ధి సంస్థవారిని 19 లక్షల రూపాయలు రాష్ట్రప్రభుత్వం వారి ద్వారా కోరడమైనది.

ఇది బదు ఎకరములు విస్తీర్ణంలో నిర్మించారు. అవరణలో పశువులకు, కోళ్ళకు మిశ్రమ ఆహారం తయారుచేసే యంత్రాలను స్థాపించబూనారై అలోచన జరుగుతున్నది. నూనె తీసిన తవుడును యీ కర్మాగారంలోనే చాలవరకు పుపయోగించి మిగిలినది అమ్ముతారు.

రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య సభ్య సహకార సంఘాలు అజమాయిషీలో ఉత్పత్తి అవుతున్న తవుడును కూడా ఖచ్చితమైన మార్కెటు హామీ ధర్మ దుతుంది.

సెప్టెంబరు 10వ తేదీన 10-45 గంటలకు యీ తవుడు నూనె కర్మాగారానికి మనరాష్ట్ర ముఖ్య మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రారంభోత్సవం చేస్తారు. రాష్ట్రగవర్నరు సహకార శాఖ మంత్రి, ఇతర మంత్రులు సహకార రంగంలోని పెద్దలు, అధికారులు ప్రారంభోత్సవ సందర్భంలో తమ శుభాకాంక్షలు, సందేశాలు పంపించారు.

ఈ కర్మాగారం సత్వర నిర్మాణానికి చేయూతనిచ్చిన సహకార మార్కెటింగ్ సంస్థ అధ్యక్షులైన శ్రీ జగపతిరావు, జనరల్ మేనేజర్ శ్రీ ముస్తఫా హుస్సేన్ అభినందనీయులు.

ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య గురించి చెప్పవలసివుంది:

ఈ సమాఖ్యలో మార్కెటింగ్ సంఘాలు, విద్యుత్ మిల్లులుపున్న సహకార సంఘాలు సభ్యులుగా ప్రమేయాన్నికి కూడా సభ్యత్వంవుంది. ముఖ్యంగా సభ్యులకు ఆహార ధాన్యాల కొనుగోలుకు అప్పులు ఇస్తున్నది.

రైతులు ఉత్పత్తులకు న్యాయమైన ధరలను యిస్తూ ప్రయివేటు వ్యాపారుల పన్నుపన్నుల నుంచి రైతులకు రక్షణ కల్పిస్తున్నది. ముఖ్యంగా 1970-71 సంవత్సరంలో భారత ఆహార సంస్థ అధికార ప్రతినిధిగా సుమారు 40 వేల టన్నుల ధాన్యం సభ్య సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేశారు. ధరల స్థిరీకరణ పథకం క్రింద ఈ మార్కెటింగ్ సమాఖ్యను రాష్ట్రప్రభుత్వం అధికార ప్రతినిధిగా సహకారవిద్యుత్ మిల్లులనుంచి బియ్యం కొనుగోలుచేసింది. కరంగల్లు, కరీంనగర్, ఖమ్మం మార్కెట్లలో సుమారు 15 లక్షల రూపాయలు విలువగల పెసలు కొనుగోలు చేశారు.

మన రైతాంగానికి సహకార సంస్థల ద్వారా రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్య ప్రశంసనీయమైన సేవలుచేస్తూ వున్నది.

యూరప్ జర్మనీ నాయకునితో శ్రీ రాజేశ్వరరావు భేటి

బెర్లిన్, సెప్టెంబర్ 10— భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు యూరప్ జర్మనీ సోషలిస్టు యూనిటీపార్టీ కేంద్ర కమిటీ పొలిట్ బ్యూరో సభ్యుడు కుర్టహాగార్ ప్రాగతం చెప్పినట్టు టాస్ ప్రకటించింది.

రెండు దేశాలమధ్య ఇరోధిక సహకారంతో బాటు ఇతర సమస్యల గురించి కూడా వారు చర్చించారు.

రాశిఫలం

11-9-1972 సోమవారం

భాద్రపద శుద్ధ చవితి సోమవారం చిత్త నక్షత్రం వ్యాపారారంభం పనులకు పనికిరాదు. స్థోదయం 18/27 గణపతి పూజోపాసనలు సిద్ధిస్తవి. ఇంటర్, ప్రయోగాలు, అంతరగ అనుకూలమయిన రోజు

మేషం: ప్రోత్సాహకరమయిన రోజు వృత్తిలో, చాల దాగుంటుంది. గౌరవం లాభం పొందుతారు. వ్యవహారంగంలో అనుకూలత ఉంటుంది. విద్య, పరిశ్రమకు ఈ రోజు యుక్తం కాదు. అలంకారాలు మొదలయినవి సంపాదిస్తారు.

వృషభం: మనస్సు చాల విషయాలలో ఇదమిత్థమని తేల్చుకోలేక బాధపడతారు. డబ్బు లేనిదేనాలలో ఈ రోజు చిక్కులు వుంటవి. పనులంలో ప్రశాంతత వుండదు. బంధువుల రాకపిడి వుంటుంది. వృత్తిలో ఉత్సాహం తక్కువ.

మిథునం: ఈ రోజుబాగాలాభ. విజయప్రదంగావుంటుంది. బుద్ధి బలం బాగా వుంటుంది. వాహనాలు. నగలు మొదలైనవి సంపాదించుకొంటారు. కాగితపు వ్యవహారాలలో ఈ రోజు విజయవంతంగా వుంటుంది. విద్యావ్యాసంగాలు తృప్తికరంగా సాగవని.

కర్కాటకం: విజయవంతమయిన రోజు. మీకు డబ్బు ఇవ్వవలసినవారు కొంత బాధపెట్టినా, మీరు ఏదో ఒక విధంగా డబ్బు సమకూర్చుకొంటారు. ఈ రోజు బట్టలు, నగలు కొంటారు. విద్యా పరిశ్రమకు విఘ్నాలు వస్తవి. ఆరోగ్యం సరిగా ఉండదు.

సింహం: ఏవి ముఖ్యమయిన పనులో, వాటిని గురించి మాత్రమే గట్టిగా ప్రయత్నాలు చేయండి. ఈరోజు మీకు చాల కష్టాలయిన విఘ్నాలను ఎదుర్కొనవలసి వస్తుంది. విద్యా వ్యాసంగాలకు బాగా అటంకాలు వస్తవి. డబ్బుకు లోటు.

కన్య: ఇరుమీద ఉన్న పట్టు, మీమీద యూగయిన వాలకు. అధికారులు మొదలయిన వారు, మీకు అనుకూలంగా లేకపోయినా, వ్యవహారాలలో విజయం సాధిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ధనాదాయం పెరుగుతుంది.

తుల: బంధుమిత్రులవల్ల నేరచేరగలదని ఆశించిన పనుల విషయంలో వ్యతిరేకత వింటారు. ఈరోజు వృత్తి వ్యాపారాలలో శ్రమ యెక్కువ. ఆదాయం తక్కువ. ఆరోగ్యం బాగుండదు.

వృశ్చికం: గౌరవాలు బాగా అనుకూలంగా వుంటుంది. మిత్రులు మొదలైన వారివద్దనుంచి మంచిమాటలు వింటారు. వ్యవహారాలు నిశ్చితంగా అనుకూలమవుతవి. కుటుంబంలో బంధువులెక్కువయినా సంతోషంగా వుంటారు.

ధనుస్సు: దాగా ప్రోత్సాహకరమైన రోజు. దూరంలో వుంటున్న బంధువులను కలుసుకొంటారు. వ్యాపారాలలో బాగా లాభం పొందుతారు. ఆస్తి మీద డబ్బు ఖర్చుపెట్టుతారు.

మకరం: వృత్తిలో నవక ప్రోత్సాహకరంగా కనబడదు. పరిచితులతో వివాదాలు రాకుండా, హుషారుగా వుండండి. నగలు, వాహనాలు మొదలైనవి చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలి. ఖరీదయిన వస్తువులు పోయి దొరుకుతవి. భార్యా బాలు నిర్వహిస్తారు.

కుంభం: శత్రు బాధ యెక్కువ. ఏ కారణం చేతనూ ఉంటారు. బాటరీ వంటి పనులలో లాభం రాగల అవకాశాలున్నవి. వృత్తిలో అనుకూలత ఉండదు. ఇతరులకు ఉపకారం చెయ్యబోతే అది మీకు బాధాకరంగా పరిణమిస్తుంది.

మీనం: మీరు చేసిన పొరపాట్లకు మీరు వత్తాపపడతారు. కుటుంబంలో సంతానం వలన మనస్సుకు అనుకూలంగా ఉండదు. వృత్తిలో విపరీతమయిన బాధ లుంటవి. ఈ రోజు మొత్తంమీద మంచిరోజుకాదు.

—"మిహిరశ్రీ"

12-9-1972 మంగళవారం

శ్రీ పరీధావి భాద్రపద శుద్ధ పంచమి మంగళవారం. స్వాతి విశాఖలు నక్షత్రాలు. వారం మంగళవారమయినా, అంత భయం లేదు. పగలంతా స్వాతి ఉన్నది. అగ్నికర్యలు, తీవ్రవ్యవహారాలు నిర్వహించటానికి అనుకూలం. కొండర, రాళ్ళు, సున్నపు పనులు సాగించవచ్చు. వ్యవసాయదారులకు మంచి రోజు.

మేషం: ఈ రోజు ప్రోత్సాహకరంగా ఉంటుంది. వ్యవహారాలన్నీ సాయంత్రం నాలుగు గంటలోగా పూర్తి చేయండి. వృత్తిలో ప్రోత్సాహకరంగా ఉంటుంది. సగలు, వాహనాలు కొంటారు.

వృషభం: ఈ రోజు బాగా విజయవంతంగా వుంటుంది. చిక్కయిన వ్యవహారాలను, సమర్థతతో సాధిస్తారు. మంచివారి సహవాసం ఏర్పడుతుంది. ఆస్తి కొనే పనులు ఈ రోజు, అనుకూలంవావు.

మిథునం: చాలా మంచిరోజు. అప్రయత్నంగా, వృత్తి వ్యాపారాలలో బాగా లాభం వస్తుంది. ఇంకా వస్తుందని పోవడానికి దారులు కనబడుతవి. ఆస్తి సంపాదించుకొంటారు. ఉద్యోగంలో ప్రమోషను బదిలీ మార్పులు వస్తవి.

కర్కాటకం: ఈ రోజు విజయమిచ్చే రోజే అయినా, అహంకరించటానికి అవకాశం కనబడదు. చేసేవారి పనస్వత్వాన్ని అనుసరించి మెలగి, పనులు సాధించాలి. వృత్తిలో లాభదాయకంగా ఉంటుంది.

సింహం: ఈ రోజు విజయదాయకమయినా, డబ్బు ఖర్చులు నడపటంలో చాలా జాగ్రత్తగా ఉంటారి. మంచి పెద్దగా ఖర్చులు నడిపి. తరువాత ఇబ్బందిపడే పోరబడి వద్దు. విద్యా వ్యాసంగాలలో హుషారు అవసరం.

కన్య: ఇరుమీద ఉన్న పట్టు, మీమీద యూగయిన వాలకు. అధికారులు మొదలయిన వారు, మీకు అనుకూలంగా లేకపోయినా, వ్యవహారాలలో విజయం సాధిస్తారు. వృత్తి, వ్యాపారాలలో ధనాదాయం పెరుగుతుంది.

తుల: బంధుమిత్రులవల్ల నేరచేరగలదని ఆశించిన పనుల విషయంలో వ్యతిరేకత వింటారు. ఈరోజు వృత్తి వ్యాపారాలలో శ్రమ యెక్కువ. ఆదాయం తక్కువ. ఆరోగ్యం బాగుండదు.

వృశ్చికం: గౌరవాలు బాగా అనుకూలంగా వుంటుంది. మిత్రులు మొదలైన వారివద్దనుంచి మంచిమాటలు వింటారు. వ్యవహారాలు నిశ్చితంగా అనుకూలమవుతవి. కుటుంబంలో బంధువులెక్కువయినా సంతోషంగా వుంటారు.

ధనుస్సు: దాగా ప్రోత్సాహకరమైన రోజు. దూరంలో వుంటున్న బంధువులను కలుసుకొంటారు. వ్యాపారాలలో బాగా లాభం పొందుతారు. ఆస్తి మీద డబ్బు ఖర్చుపెట్టుతారు.

మకరం: వృత్తిలో నవక ప్రోత్సాహకరంగా కనబడదు. పరిచితులతో వివాదాలు రాకుండా, హుషారుగా వుండండి. నగలు, వాహనాలు మొదలైనవి చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలి. ఖరీదయిన వస్తువులు పోయి దొరుకుతవి. భార్యా బాలు నిర్వహిస్తారు.

కుంభం: శత్రు బాధ యెక్కువ. ఏ కారణం చేతనూ ఉంటారు. బాటరీ వంటి పనులలో లాభం రాగల అవకాశాలున్నవి. వృత్తిలో అనుకూలత ఉండదు. ఇతరులకు ఉపకారం చెయ్యబోతే అది మీకు బాధాకరంగా పరిణమిస్తుంది.

మీనం: మీరు చేసిన పొరపాట్లకు మీరు వత్తాపపడతారు. కుటుంబంలో సంతానం వలన మనస్సుకు అనుకూలంగా ఉండదు. వృత్తిలో విపరీతమయిన బాధ లుంటవి. ఈ రోజు మొత్తంమీద మంచిరోజుకాదు.

—"మిహిరశ్రీ"

శాసనసభల సచివాలయ సిబ్బంది బోనస్ సమస్య

ముఖ్యమంత్రి పరిశీలనలో వున్నట్టు కౌన్సిల్ వెలడి

హైదరాబాదు, సెప్టెంబరు 10— రెజిస్ట్రార్ సెక్రటేరియట్ ప్రొఫెసర్లకు బోనస్ ఇవ్వాలన్న ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో కలదని ఈ విషయమై ముఖ్యమంత్రి ఒక నిర్ణయం రీసికోవలసి వుంటుందని ఆర్థిక మంత్రి శ్రీ ఎ. భగవంతరావు మొన్న శాసనసభలో తెలిపారు.

ప్రశ్నోత్తరాల సమయంకాగానే జనసంఘం సభ్యుడు శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ సిబ్బందికి బోనస్ చెల్లించాలని కోరుతూ పబువుడు సభ్యుల సంతకాలతో ఒక పిటిషన్ యిచ్చామని, ఈ విషయంలో ప్రభుత్వం త్వరగా ఒక నిర్ణయం రీసికోవాలని అన్నారు. బోనస్ చెల్లించలేమని లోగడ ఆర్థిక మంత్రి హామీ కూడా యిచ్చారని అయన చెప్పారు.

శ్రీ భగవంతరావు జవాబు చెబుతూ అలా చిస్తాం అని హామీ యిచ్చిన మాట నిజమేనని. అయితే ఇంకా అది పరిశీలనలో కలదని, ఆ ఫైలు ముఖ్యమంత్రివద్ద వున్నదని అయన దానిని గురించి నిర్ణయం తీసుకోవలసి వున్నదని అన్నారు.

హుజూరాబాద్ సమితి అధ్యక్షుని ఎన్నిక సందర్భంలో సర్పంచుల కళ్ళలో కారం చల్లి వారిని ఒక వర్గం ఎత్తుకుపోయిన వుదంతం గురించి మరో జనసంఘం సభ్యుడు శ్రీ వి. రామారావు ప్రస్తావించారు.

ఆ సమితి మాజీ అధ్యక్షుడు శాసనసభ్యుడుగా యెన్నిక కావడంలో కొత్తగా ఎన్నిక జరగవలసివుండగా, ఎన్నికను రెండు,మూడు వర్యాయాలు వాయిదా వేశారని, చివరికి ఆగస్టు ఏడవతేదీ ఎన్నిక జరిగినరోజు, మైనారిటీలో వుండిన శాసనసభ్యుని వర్గం, కొందరు సర్పంచుల కళ్ళలో చల్లి వారిని ఎత్తుకుపోయారని శ్రీ రామారావు ఆరోపించారు.

పోలీసులకు ఫిర్యాదు చేసినా, వారు పట్టించుకోలేదని, పైగా మైనారిటీ వర్గానికి అండగా నిలిచారని ఆయన అన్నారు.

ఈ అంశం శాంతి భద్రతలకు సంబంధించినదని, తమకు అంత వివరంగా తెలియదనీ పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ టి. హయగ్రీవాచారి సమాధాన మిచ్చారు.

ఉస్తాద్ అల్లాఫుద్దీన్‌ఖాన్ భౌతిక కాయానికి అంత్యక్రియలు

మైహార్ (మధ్యప్రదేశ్), సెప్టెంబర్ 10- ప్రముఖ సరోద్ వాయిద్య విద్వాంసుడు ఉస్తాద్ అల్లాఫుద్దీన్‌ఖాన్ భౌతిక కాయాన్ని మొన్న సాయంత్రం ఇక్కడ మదీనా భవనం అవరణలో దహనం చేశారు

(ఉస్తాద్ అల్లాఫుద్దీన్‌ఖాన్ ఇక్కడ మదీనా భవనంలో గత బదు దశాబ్దాలుగా నివసిస్తున్నారు.)

14వ తేదీన ప్రధాని ఇందిరతో ముజిబ్ చర్చలు

ఢిల్లీ, సెప్టెంబర్ 10— బంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్ 14వ తేదీన స్వదేశం తిరిగి వెడుతూ న్యూఢిల్లీలో మూడు గంటలపాటు ఆగినప్పుడు భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో చర్చలు జరపగలరని ముజిబుర్ రహమాన్ ప్రతినిధి మొన్న ఇక్కడ చెప్పారు.

ముజిబుర్ రహమాన్ 13 వ తేదీ పూర్వం ఇక్కడనుంచి బయలుదేరి, 14 వ తేదీ స్థానిక కాలమానం ప్రకారం పూర్వాహ్నం తొమ్మిది గంటలకు చేరగలరని అయన చెప్పారు.

ముజిబుర్ ఆరోగ్య పరిస్థితి మెరుగుపడినదని, ఈ వారంలో మొదటిసారిగా ఆయన బసచేస్తున్న హోటల్‌నుంచి నేడు బయటకు వచ్చినట్టు ఆ ప్రతినిధి తెలియచేశారు.

దేశమంతటా ఒకే పంచదార ధర

అక్టోబరు ఒకటి నుంచి అమలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10— దేశమంతటా ఎనిమిదిరూపాయలకు ఒకే రకమైన పంచదార ధరను నిర్ణయించడానికి ప్రభుత్వం ఒక పథకం రూపొందిస్తున్నది. ఈ పథకం అక్టోబరు మొదటి తేదీనుంచి అమలులోకి వస్తుందని అధికార ప్రకటనలుబట్టి తెలుస్తున్నది.

ప్రస్తుతం రకరకాల పంచదార ధర బహిర్గత ప్రాంతాలలో ఒక్కొక్క విధంగా వుంటున్నది.

అక్టోబరు నెల నాటికి 3.1 లక్షలటన్నుల విడుదల చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వం మిల్లులను ఆదేశించింది.

కొత్త విధానం ప్రకారం 2.06 లక్షల టన్నుల రకరకాల పంచదార అక్టోబరులో దేశం మొత్తంమీద అభిస్తుంది. మిగిలిన 26 వేల టన్నులు ఎంటుగల అవసరాల కోసం విడిచి వుంచారు.

మద్రాసు రిపోర్టర్స్ గిల్డు ప్రెసిడెంట్‌గా యు. ఎస్. ఐ. టీవీ రిపోర్టర్ శ్రీ కె. వి. నారాయణన్ ఎన్నికైనాడు.

విద్యుచ్ఛక్తి కేంద్రాల నిర్వహణకు ఉన్నత స్థాయి సంఘాలు

భారత పారిశ్రామిక,వాణిజ్య మండలి సిఫారసు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10— దేశంలోని విద్యుదుత్పాదక కేంద్రాల నిర్వహణను మెరుగుపరచడానికి ఉన్నత స్థాయి సంఘాన్ని ఏర్పాటుచేయాలని విద్యుచ్ఛక్తి అభివృద్ధి సదస్సు నిన్న ఇక్కడ సిఫారసు చేసింది.

విద్యుత్ సరఫరాను కలుగుతున్న అంతరాయానికి కారణం యంత్రాలను సక్రమంగా నిర్వహించకపోవడమేనని సదస్సు అభిప్రాయ పడింది.

విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేసే కేంద్రాలను సందర్శించి, నిర్వహణను మెరుగుపరచే చర్యలు తీసుకోవడానికి ఉన్నత స్థాయి సంఘానికి బాధ్యత ఇవ్వాలని సదస్సు పేర్కొంది.

ఈ సంఘంలో పబ్లిక్, ప్రైవేట్ రంగాలకు చెందిన నిపుణులయిన ఇంజనీర్లు వుండాలని సదస్సు సూచించింది.

ప్రభుత్వ ప్రతినిధులు, ప్లానింగ్, కమిషన్, విద్యుచ్ఛక్తి సంస్థలు, విద్యుచ్ఛక్తి సామగ్రిఉత్పత్తిదారులు, పబ్లిక్, ప్రైవేటు రంగాలలోని విద్యుచ్ఛక్తి వినియోగదారులు హాజరయిన ఈ సమావేశం రెండు రోజులు జరిగింది.

బొగ్గును గనుల నుంచి విద్యుచ్ఛక్తి కేంద్రాలకు బొగ్గురవాణా చేయడంలో ఎదుర్కొంటున్న సమస్యలను గురించి చర్చించే నిమిత్తం ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖలు రైల్వే బోర్డు ప్రతినిధులు, విద్యుదుత్పాదక కేంద్రాల ప్రతినిధులు సమావేశం తక్షణం ఏర్పాటు చేయాలని సదస్సు తీర్మానించింది.

యుద్ధ ప్రాతిపదికపై సమర్థవంతమైన చర్యలు తీసుకుని, విద్యుత్ సరఫరాను నిర్వహించని పక్షంలో, పారిశ్రామిక, వ్యవసాయోత్పత్తులకు తీవ్ర అవరోధం ఏర్పడుతుందని, శాంతి భద్రతల సమస్యలకు రూపు తీస్తాయని సదస్సు హెచ్చరించింది.

విద్యుత్ సామగ్రి దిగుమతికి అనుమతించాలని, దేశీయ వస్తువులను పూర్తిగా ఉపయోగించాలని సదస్సు విజ్ఞప్తి చేసింది.

పరిశ్రమలు స్వంతంగా ఉపయోగించుకోవానికి వీలుగా జనరేటింగ్ ప్లాంటులు ఏర్పాటు చేసుకోవానికి అనుమతించాలని సిఫారసు చేసింది.

బంగ్లాలో అయిదుగురు బందిపోట్ల వధ

ఢాకా, సెప్టెంబర్ 10— తీరప్ పట్టణానికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో పోలీసులను, బందిపోటు దొంగలను మధ్య మూడు గంటలపాటు జరిగిన కాల్పులలో అయిదుగురు బందిపోటుదొంగలు మరణించినట్లు బి. ఎస్. ఎఫ్. ప్రకటించింది.

రైఫిల్స్, రివాల్వర్స్‌తో సమావేశమైన బందిపోట్లపై పోలీసులు దాడిచేయగా ఈ కాల్పులు జరిగినట్టు అధికార వర్గాలు చెప్పాయి. ఈ కాల్పులలో గాయపడిన నల్గురు బందిపోట్లను అరెస్టు చేశారు.

"అరబ్ దేశాలతో నాచర్చలు ఫలప్రదం"

బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి అబుస్ సమద్ ప్రకటన

ఢాకా, సెప్టెంబర్ 10— ఇరాక్, సిరియా, ఈజిప్టులలో పర్యటించి తిరిగివచ్చిన బంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి అబుస్ సమద్ మొన్న ఇక్కడి పత్రికా

భద్రతా సంఘం ప్రత్యేక సమావేశం

ఇజ్రాయెల్ విమానదాడి గురించి సిరియా చేసిన ఫిర్యాదు పరిశీలనకు ఏర్పాటు

న్యూయార్క్, సెప్టెంబర్ 10—

మధ్యప్రాచ్య సంక్షోభం గురించి చర్చించేనిమిత్తం భద్రతా సంఘం ప్రత్యేక సమావేశాన్ని అధ్యక్షులు హువాంగ్ హువా నేడు ఏర్పాటు చేశారు.

ఇజ్రాయెల్ విమానదాడి గురించి సిరియా చేసిన ఫిర్యాదును పరిశీలించే నిమిత్తం ప్రత్యేక సమావేశం భారత కాలమానం ప్రకారం నేటి రాత్రి 7-30 గంటలకు జరుగుతుంది.

గత రాత్రి సమావేశం ఏర్పాటు చేయడానికి 15 సభ్యదేశాలలో సంప్రదించవలెనని ఈరాత్రి సమావేశం ఏర్పాటుచేయడం జరిగింది.

వాలీమ్ ఆందోళన

మధ్యప్రాచ్య పరిస్థితిపట్ల సమితి ప్రధాన కార్యదర్శి కర్ట్‌వాల్డీమ్ మరొకసారి ఆందోళన వెలిబుచ్చినట్టు రాయిటర్ విలేకరి తెలియచేస్తున్నాడు.

ఇజ్రాయెల్ విమానదాడిని గురించి లెబనాన్ ఫిర్యాదు చేసినట్టు ప్రాంతంలోని సమితి నైస్యం ప్రధానాధికారి మేజర్ జనరల్ సిలాసిదాస్ చెప్పారు ఈ దాడులను సమితి పరిశీలనలు ధృవీకరించలేక పోయారని ఆయన అన్నాడు.

భద్రతాసంఘం అధ్యక్షులు సభ్యదేశాలతో సంప్రతింపులు ప్రారంభించారు.

విమాన దాడిని గురించి చర్చించే నిమిత్తం భద్రతా సంఘం సమావేశం కావాలని సిరియా కొనినట్టు అధికారపూర్వకంగా ప్రకటించారు.

ఐక్యరాజ్య సమితిలో తమ శాశ్వత ప్రతినిధి వర్గానికి విదేశాంగ శాఖ అత్యవసర ఆదేశాలు ఇచ్చినట్టు అధికార ప్రకటనలో వెల్లడించారు.

18 మంది పౌరుల మరణం

విమాన యుద్ధంలో ఒక జోర్డాన్ గ్రామంలోని 18 మంది పౌరులు మరణించారని మరి 17 మంది గాయాలు గురిఅయారని జోర్డాన్ సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు.

నాలుగు రాకెట్లు గురిఅయిన ఆ గ్రామంలోసహాయక చర్యలు ప్రారంభమైన పని ఆయన అన్నాడు.

ఈ సందర్భంగా 13 ఇళ్ళు ధ్వంసమైనాయి. మరి మూడు దెబ్బతిన్నవని ఆయన చెప్పాడు.

గ్రామస్థులకు వెంటనే సహాయం చేయాలని రాజహుసేన్ ఆదేశించాడు.

గోలన్‌హైట్స్ యుద్ధ విరమణ శ్రేణిపద్ద ఇజ్రాయెల్, సిరియా శతఘ్నిదళాల మధ్య రాత్రులు జరిగినవి.

ఈ సందర్భంగా నష్టాలు ఏమీ తెలియరాలేదు.

ఈజిప్టు ఖండన

సిరియా, లెబనాన్‌లపై ఇజ్రాయెల్ జరిపిన విమానదాడిని ఈజిప్టు ఖండించింది.

తీవ్రమైన ఇజ్రాయెల్ వైఖరిపట్ల అరబ్‌లు చొరవగా వుండజాలరని ఈజిప్టు స్పష్టంచేసింది.

ఇజ్రాయెల్ దాడులు అమాయకులైన నిరాయుధులైన పౌరులను ఉద్దేశించి చేసినవేనని ఒక అధికార ప్రతినిధి చెప్పారు.

ఇజ్రాయెల్ చర్యలవల్ల నిరాశ్రయులైన పాలస్తీనా కాందిశీకుల బిరాలపై ఈదాడులు జరిగినవని ఆయన అన్నారు.

పాలస్తీనా వాసులపై ఇజ్రాయెల్ దాడిని పునఃప్రారంభించడానికి అమెరికా ప్రోత్సాహం వున్నదని ఆయన అన్నారు.

అమెరికా ఆతురత

పాలస్తీనా గెరిల్లా చర్యలను ఇజ్రాయెల్ ప్రతీకార చర్యలు మధ్యప్రాచ్యంలో తిరిగి యుద్ధం చెలరేగడానికి యుద్ధ వ్యాప్తికి దారి తీయరాదని అమెరికా ఆదుర్దాగా వున్నది.

పరిస్థితి క్షమించలేదని ఇజ్రాయెల్ ఆగ్రహం మిన్నంటకుండా చేయవచ్చునని వాషింగ్టన్ వారులు అన్నారు.

లెబనాన్ ప్రెసిడెంట్ విజ్ఞప్తి

తమ దేశంపై ఇజ్రాయెల్ విమానదాడిని అరికట్టాలని లెబనాన్ ప్రెసిడెంట్ సులేమాన్ ఫ్రాంజి అగ్రరాజ్యాలకు విజ్ఞప్తి చేశారు.

రెండు గంటల మంత్రివర్గ సమావేశం అనంతరం ప్రెసిడెంట్ విజ్ఞప్తిని రేడియో ప్రసారం చేసింది.

ఇజ్రాయెల్ అల్లెల్స్‌హత్యకు లెబనాన్ ఇతర అరబ్ దేశాలు నిందిస్తూ పశ్చిమ జర్మనీ చేసిన ప్రకటనలపట్ల ప్రెసిడెంటు విచారం వెలిబుచ్చారు.

భూసంస్కరణల బిల్లు కౌన్సిల్‌లో ప్రతిపాదన

హైదరాబాద్, సెప్టెంబర్ 10— శాసన సభ ఆమోదించిన ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల బిల్లును న్యాయ శాఖమంత్రి శ్రీ పి. జనిరెడ్డి నిన్న శాసనమండలిలో ప్రతిపాదించారు.

అసెంబ్లీలో ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఈ బిల్లును ప్రవేశపెట్టారు.

శ్రీ జనిరెడ్డి బిల్లును ప్రవేశపెట్టిన తరువాత వచ్చే సోమవారం ఉదయం 8-30 గంటలవరకు వాయిదా పడినట్టు సభాధ్యక్షులు ప్రకటించారు.

"కరవు నిధులను కంట్రాక్టర్లు, ఉద్యోగులు స్వాహా చేయకుండా చూడాలి"

శాసనమండలిలో జరిగిన చర్చలో ప్రభుత్వానికి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, సెప్టెంబర్ 10—

దుర్భిక్ష సహాయక చర్యల నిమిత్తం ప్రభుత్వం కేటాయించే నిధులను కంట్రాక్టర్లు, ఉద్యోగులు స్వాహాచేయకుండా జాగ్రత్తపడాలని, అన్యాయాలకు పాల్పడినవారిపై వెంటనే విచారణ జరిపి, అక్కడి కక్కడే ఉద్యోగంనుంచి సస్పెండ్ చేయాలని, ఈ పరిస్థితిని స్వార్థానికి ఉపయోగించుకునే శక్తులను అణచివేయాలని నిన్న శాసనమండలిలో జరిగిన చర్చలో శ్రీ ఎస్. టి. పి. వి. కూర్మాచార్యులు విజ్ఞప్తి చేశారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ రహమాన్‌ఖాన్ ప్రసంగిస్తూ, శ్రీకాకుళం జిల్లాలో శిస్తు వసూళ్ళను నిలిపివేయాలన్నారు.

శ్రీ పి. భుజంగరావు ప్రసంగిస్తూ,రాయలసీమలో 1952 లో గంజికేంద్రాలు ఏర్పాటు చేసినప్పుడు అప్పటి ప్రధాని పండిత జవహర్‌లాల్ నెహ్రూ సయితం వచ్చి, పరిస్థితి చూసి కన్నీరు కార్చారని, ఆ దీనావస్థ ఇప్పటికి వుందని అన్నారు.

శ్రీ ఎస్. టి. పి. వి. కూర్మాచార్యులు ప్రసంగిస్తూ, ముఖ్యమంత్రి లోగడ ఇచ్చిన హామీల ప్రకారం దుర్భిక్ష సహాయ కార్యక్రమాలను నిర్వహిస్తున్నందుకు అభినందించారు.

వ్యవసాయ కూలీలకు రోజు ఒక రూపాయి అయినా కూలి లభించేటట్టుపనులు చూపించాలని, ప్రభుత్వం కేటాయించే నిధులను కంట్రాక్టర్లు, ఉద్యోగులు స్వాహా చేయకుండా జాగ్రత్తపడాలని, అన్యాయాలకు పాల్పడినవారిపై విచారణ జరిపి అక్కడికక్కడే ఉద్యోగంనుంచి సస్పెండ్ చేయాలని, ఈ పరిస్థితిని స్వార్థానికి ఉపయోగించుకునే శక్తులను అణచివేయాలని అయన కోరారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు మాట్లాడుతూ, చిత్తూరుజిల్లాలో ప్రజలు త్రాగడానికి కూడా నీరు లేక బాధపడుతుండగా, అధికారులు రైతులనుంచి శిస్తులు, ఋణ వాయిదాలను జబ్బర్‌స్తీగా పోలీసుల సహాయంతో వసూలు చేస్తున్నారన్నాడు. జిల్లాలోని మొత్తం 90 వేల దాపులలో 60 వేల దాపులలో నీరులేదంటూ, దాపులను లోటు త్రవ్వించుకొనడానికి రైతులకు ఆర్థిక సహాయం అందజేయాలని అయన కోరాడు.

పశుగ్రాసం సరఫరాకు ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటుచేయాలని, మైనర్ ఇరిగేషన్ పనులకు ప్రాధాన్యం ఇవ్వాలని కూడా ఆయన విజ్ఞప్తిచేశారు.

శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి మాట్లాడుతూ, అనావృష్టి పరిస్థితి అతితంగా వున్నదన్నారు. రాష్ట్రంలో అకలి చావులు, తగిన ఆహారం లేక రోగాలతో బాధలు, దోపిడీలు, పశువులను కసాయి దుకాణాలకు లోలడంవంటి విషాదకర వార్తలు వస్తున్నాయన్నారు. కేంద్ర పరిశీలక బృందం రాయలసీమలో ఎందుకు పర్యటించలేదని ఆయన ప్రశ్నించారు.

వెంటనే ముఖ్యమంత్రి లేచి, ఆ బృందం రాయలసీమలో పర్యటనకు తొలత కార్యక్రమాన్ని సిద్ధంచేసిందని. అయితే, ప్రధాని కడప వెడుతున్నందువల్ల వారి పర్యటన అవసరం లేదని భావించడం జరిగిందని, మన దగ్గరవున్న ఆ జిల్లాల రిపోర్టులను వారికి అందజేశామని తెలిపారు.

దుర్భిక్ష సహాయక చర్యలకు కేంద్రం ఇచ్చే 28 కోట్లు చాలవని. వంద కోట్లు అయినా అవసరమని. రిగ్గులు కూడా చాలవని. సైన్యంతోవున్న శక్తివంతమైన రిగ్గులను కూడా సేకరించి జిల్లాలకు పంపాలని శ్రీ సూర్యప్రకాశరెడ్డి అన్నారు.

శ్రీ వి. ఎస్. గురవారెడ్డి మాట్లాడుతూ, రాయలసీమలో చిత్తూరు జిల్లా మరీ వెనుకబడివున్నదని, అక్కడ ఏ ప్రాజెక్టు లేదని అన్నాడు.

శ్రీ సి. వి. రామారావు మాట్లాడుతూ, రాష్ట్రంలో 27 వేల గ్రామాలుండగా, 28 వేల టన్నుల దియ్యం సరఫరాచేస్తే ఎలా సరిపోతుందని ప్రశ్నించారు.

సహాయక కార్యక్రమాలను ప్రభుత్వం కేటాయించిన నిధులను. ఇంకా అనేక జిల్లాలకు విడుదలచేయలేదని అయిన అన్నాడు. రాష్ట్రమంతటిని ఒకే ఆహార మండలంగా పరిగణించాలని ఆయన సూచించారు.

శ్రీ పై. వి. కృష్ణారావు ప్రసంగిస్తూ, ఒకటి రెండు చోట్ల కొద్దిగా వర్షంపడినా అలసత్వం కూడదని. ఎప్పుడు వర్షంపడినా కొన్నిచోట్ల ప్రయోజనం వుండదని అన్నారు.

ఇంతలో వ్యవసాయశాఖ మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం జోక్యాలు చేయవచ్చునన్నారు.

"ఎలా చేస్తారు? ఎర్రరేగడి నేల ప్రాంతాలలో జొన్నలు వేస్తారా? కొన్ని ప్రాంతాలలో వైబుతి బుతువవసం మీద ఆధారపడే వ్యవసాయం జరుగుతుంది. జొన్నలు వేస్తారట! దయచేసి అయన (శ్రీ కాకాని) హాట్లాడకపోతే వుంటే బాగుంటుంది" అని శ్రీ కృష్ణారావు అన్నారు.

ఎక్కడైనా అకలికి అగలేక పేదప్రజలు ఆహారధాన్యాల పాతరలను త్రవ్వి, వంచుకుంటే, కేవలం శాంతి భద్రతల సమస్యగా చూడరాదని, మానవతా దృష్టిలో చూడాలని. అయితే, తాము దోపిడీలను జరగనివడంలేదని. విధిలేని పరిస్థితులలో ఆకలికి తాళలేక, ఎవరైనా అటువంటి పని చేస్తే, కఠినంగా చూసి వారిని జైళ్ళలో తక్కి, బాధలు పెట్టరాదని అయన అన్నారు.

తిరుపతిలో పంచినీటి కొరత సమస్య అతి తీవ్రంగా వున్నదంటూ, బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రభుత్వమే దార్వాతపహించి, యాత్రికులకు లారీలద్వారా మంచినీరు సరఫరాచేయాలని కోరారు.

ఈ బాధులను నిర్వహించే ఆర్థిక స్థోమత మునిసిపాలిటీకి లేదని. అ మునిసిపల్ చైర్మన్ కూడా అయిన శ్రీ గురవారెడ్డి ప్రకటించారు.

శ్రీ నివర్తి వెంకట సుబ్బయ్య మాట్లాడుతూ, వందేళ్ళ కరవు చరిత్ర కలిగిన రాయలసీమలో ఈ ఏడాది పరిస్థితి అత్యంత భయంకరంగా వున్న దన్నాడు.

కృష్ణానదీ జలాలను రాయలసీమకు మళ్ళించాలని. శ్రీ శైలం ప్రాజెక్టును ఇరిగేషన్ ప్రాజెక్టుగా కూడా నిర్మించాలని. గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరాచేయాలని. వివిధ పరిశ్రమలు నెలకొల్పాలని అయన విజ్ఞప్తిచేశారు.

శాశ్వత కరవు నివారణ చర్యలు తీసుకోవాలని శ్రీ చింతమనేని బాపయ్యచౌదరి అన్నారు.

పేద ప్రజలు ఆకులు, దుంపలు, తాటి పళ్ళు, కలబంద గుజ్జు తిని కళ్ళలో ప్రాణం పెట్టుకుని బ్రతుకుతున్నారని శ్రీ సింగరాజు రామకృష్ణయ్య అన్నారు.

రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలతో కేంద్రం కొత్త పథకాల మార్గాల నిర్మాణం చేపట్టి, వ్యవసాయ కూలీలకు పనులు చూపించాలని శ్రీ సి. వై. ఎస్. రంగారెడ్డి సూచించారు.

పంచాయతీరాజ్ బిల్లులో ముద్రారాక్షసం

కౌన్సిల్‌లో ప్రతిపక్ష సభ్యుల తీవ్ర విమర్శ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 10— పంచాయతీ సమితుల అధ్యక్షులుగా శాసనసభ్యులు కొనసాగరాదని పుద్దేశించే బిల్లులో "ముద్రారాక్షసం" వున్నందువల్ల మొన్న శాసనమండలిలో చర్చించుటకు తిరస్కరించింది.

గత మూడు రోజులనుంచి ప్రభుత్వం పరుసగా ప్రవేశపెట్టిన రెండు బిల్లులలో ముద్రారాక్షసం పొందడంపట్ల ఆగ్రహం వ్యక్తంచేసిన ప్రతిపక్ష సభ్యులతోపాటు కాంగ్రెసు సభ్యులు కూడా చేరారు.

ఇలాంటి పొరపాటు దొర్లడం ప్రభుత్వ యంత్రాంగంలో పెరిగిపోతున్న అలక్ష్యానికి నిదర్శనంగా వుందని. చాలా నిర్లక్ష్యవైఖరితో వున్నదని ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

శాసనసభ ఆమోదించిన బిల్లు ఈ పొరపాటులోనే వున్నదో లేక ఇక్కడి సభ్యులకు సరిచేసిన దైవు ప్రతులలోనే ఈ పొరపాటు దొర్లిందా అన్న అంశాన్ని పరిశీలించాలని సభ్యులు చేసిన సూచనను పంచాయతీరాజ్ మంత్రి శ్రీ హయగ్రీవాచారి అంగీకరించారు.

అధ్యక్ష స్థానంలో వున్న ఉపాధ్యక్షులు సయ్యద్ ముఖిస్దా సభ్యుల అభిప్రాయాలను ఏకీభవిస్తూ, శాసనసభ ఆమోదించిన ప్రతిలో ఈ పొరపాటువున్నదో, లేదో పరిశీలించవలసిందిగా అదేశించారు.

ఒకచోట 'ఈజ్' అన్న పదమైనాపుండాలి లేదా అర్థవంతమైన "అర్" అన్న పదమైనా తొలగించాలని, లేదంటే అర్థం మారిపోతుందని మొట్టమొదటి ఉపాధ్యక్ష ప్రతినిధి శ్రీ ఎస్. రామకృష్ణయ్య సభ దృష్టికి తెచ్చారు.

మంత్రి బిల్లు ప్రకటన సమయం జరిగిన తర్వాత, బిల్లు వుద్దేశ్యాలను తెలియచేస్తున్నప్పుడు సభ్యుల పొరపాటును సభ దృష్టికి తెచ్చారు. జరిగిన పొరపాటును మంత్రి అంగీకరిస్తూ, అందుకు క్షమాపణ కోరారు.

సభ్యుడు పొరపాటును సభ దృష్టికి తెచ్చినప్పుడు పంచాయతీరాజ్ మంత్రి శాసన మండలి కార్యదర్శి, తన శాఖ అధికారులతో కొన్ని క్షణాలు సంప్రతింపులు జరిపారు.

శాసనసభ ఏ తీరులో ఆమోదించినది అన్న వివరం శాసనసభపతి ఆమోదంతో రావాలని శ్రీ వి. పి. రామారావు సూచించారు

కాంగ్రెసు సభ్యుడు శ్రీ పాండుస్వామి జోక్యం చేసుకుంటూ. జరిగిన ఈ పొరపాటును ప్రభుత్వం తీవ్రమైన విషయంగా పరిగణించాలని కోరారు.

బంగ్లాదేశ్‌తో పరిమిత సమాఖ్య ఏర్పాటుకు పాకిస్తాన్ ప్రయత్నాలు

లండన్ రహస్య చర్చలలో ఢాకా నాయకులకు రావల్పిండి ప్రతిపక్షానికి ఒప్పందం?

వాలీఖాన్ ప్రభృతులను తన చొరవపై ప్రభుత్వం పంపలేదని ఇస్లామాబాద్ ప్రకటన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9—

పాకిస్తానీ నాయకులకు, కొందరు బంగ్లాదేశ్ నాయకులకు మధ్య చర్చలు జరిగినట్టు, ఈ చర్చల ఫలితంగా భవిష్యత్తులో బంగ్లాదేశ్‌నుకూడా కలుపుకొని మొత్తం పాకిస్తాన్‌ను పరిమిత సమాఖ్యగా ఏర్పాటుచేస్తూ రాజ్యాంగ వ్యవస్థను రూపొందించాలని అంగీకరించినట్టు లండన్ వార్తలు తెలుపుతున్నాయి. ఈ వార్తలను నేడు పాకిస్తాన్‌లో అధికార పత్రికలు ప్రముఖంగా ప్రచురించుచున్నాయి

ఈ రాజ్యాంగ వ్యవస్థ షేక్ ముజిబుర్ రహమాన్ సూచించిన షడ్సూత్ర పథకంపై ఆధారపడివుండగలదని ఈవార్తలు పేర్కొన్నాయి.

కొందరు బంగ్లాదేశ్ నాయకులతోలండన్‌లో జరిపిన చర్చలలో పాల్గొన్న కొందరు పాకిస్తానీ ప్రతిపక్షం నాయకులలో నేషనల్ అవామీపార్టీ నాయకుడు ఖాన్ అబ్దుల్‌వాలీఖాన్ (సరిహద్దు గాంధి గిఫార్‌ఖాన్ కుమారుడు) కూడా వున్నారని లండన్ వార్తలు పేర్కొన్నాయి.

లండన్ పర్యటనలోవున్న శ్రీ వాలీఖాన్, బలూచిస్తాన్ ముఖ్యమంత్రి శ్రీ అలీఖుల్లాఖాన్ మెంగల్, ఆర్థిక మంత్రి శ్రీ అహ్మద్ నవాజ్‌బుగ్టీ. కొన్ని వార్తలు పేర్కొన్నట్టు రహమాన్‌ను కలుసుకునేందుకు ప్రభుత్వం కోరికపై యూరప్ వెళ్ళలేని ఇస్లామాబాద్‌లో అధికారులు వివరించారు.

రహమాన్ సమ్మతి పథకం ఆధారంగా నాలుగు రాష్ట్రాలకు రాజ్యాంగ వ్యవస్థ ఏర్పాటుకు ఉభయ పక్షాలు అంగీకరించాయట.

పాకిస్తాన్ ప్రభుత్వం అధ్వర్యాన నడిచే వార్తా సంస్థ (ఎపిపి) లండన్ నుంచి పంపిన వార్తను రేడియో పాకిస్తాన్ నేడు ఉటంకించింది. లండన్ నుంచి వెలువడే "టైమ్స్" సాధికార వార్తను ఇది ప్రకటించింది.

పాకిస్తాన్ ప్రతిపక్షాల నాయకులు లండన్‌లోవున్న "బాధ్యతాయుత బంగ్లాదేశ్ నాయకులతో కూడా" సంప్రతింపులో వున్నారని రేడియో ప్రకటించింది.

ఈ చర్చలలో పాల్గొంటున్న పాకిస్తానీ, బంగ్లా నాయకుల పేర్లను అది పేర్కొనలేదు.

1966లో ముజిబుర్ రహమాన్ సూచించిన షడ్సూత్రాల పథకం పాకిస్తాన్‌కు ఫెడరల్ రాజ్యాంగ వ్యవస్థ ఏర్పడాలని ప్రతిపాదించింది. రాష్ట్రాలకు స్వయం ప్రతిపత్తి వుండాలి. కేంద్రానికి పరిమితమైన వ్యవహారాలు.. రక్షణ, కరెన్సీ వ్యవహారాలు సంబంధిత బాధ్యతగా వుండాలని ఈ పథకం సూచించింది.

ఈ పథకం ఆధారంగా రాజ్యాంగ వ్యవస్థ ఏర్పడడానికి పాకిస్తాన్ మిలిటరీ పాలకులు, భుట్టోలాంటి ఎన్నికైన పాకిస్తానీ రాజకీయ నేతలు అంగీకరించి నిరాకరించినందునే, బంగ్లా వేర్పాటుకు మార్గం ఏర్పడింది.

ప్రస్తుతం లండన్‌లో బంగ్లా నాయకులు, పాకిస్తాన్ ప్రతిపక్షం నాయకులు మధ్య జరిగినట్టు లండన్ "టైమ్స్" పత్రిక ప్రకటించిన ఒప్పందం ప్రకారం, పాకిస్తాన్‌లోని నాలుగు రాష్ట్రాలు పరిమితమైన సమాఖ్య (ఫెడరేషన్)గా వుంటూ అతి తరువాత బంగ్లాదేశ్‌కు పరిణమించుతుంది.

ఈ విషయం "టైమ్స్" స్పష్టంగా పేర్కొన్నది.

బులెటిన్ ప్రచురణ

తరువాత ప్రకటించిన బులెటిన్‌లో రేడియో పాకిస్తాన్ ముగ్గురు అవామీ పార్టీ నాయకులుగాని, ఇతరులుగాని ప్రభుత్వం కోరికపై ముజిబుర్ రహమాన్‌తో చర్చించడానికి విదేశ పర్యటనకు వెళ్ళలేదని ప్రభుత్వం ఇస్లామాబాద్ నుంచి చేసిన ప్రకటనలో పేర్కొన్నదని తెలిపింది.

తాము వైద్య చికిత్స నిమిత్తం వెడుతున్నామని శ్రీ వాలీఖాన్, మెంగల్ తెలిపారని, విశ్రాంతికోసం వెడుతున్నానని శ్రీ బుగ్టీ చెప్పారని ప్రభుత్వం ప్రకటనలో వుంది.

"వీరు తెల్పిన ఈ కారణాల రీత్యా, వారి పదేశ పర్యటనకు ప్రభుత్వం అడ్డు చెప్పి వీలేదు. అయినా దేశం వెలుపలవారు ఏమి చేసినా ప్రభుత్వం అందుకు బాధ్యులు కాదని" ప్రభుత్వం ప్రకటనలో వుంది.

(1 వ పేజీ తరువాయి)

లకు వైస్-ప్రెసిడెంట్ ముఖిదీన్‌సింగ్, శ్రీ పి. సి. గోస్వామిలు చేశారు.

అట మొదట అర్థభాగానికి ఉభయ జట్లు చెరొక గోల్ చేసినవి.

హాఫ్‌టైం జట్టుపై గెలిచిన భారత జట్టులోని అటగాళ్ళు వేసు: ధాల్సింగ్, ముఖ్తిసింగ్, మైఖేల్‌కిండో, కృష్ణమూర్తి. అజీత్‌పాల్ సింగ్, హర్మిక్ సింగ్ (కెప్టెన్) గజేంద్ర, హర్బిందర్‌సింగ్. గోపాలన్, అశోక్ కుమార్, హరిందర్‌సింగ్.

పంచాయతీరాజ్ సవరణ బిల్లు

శాసనమండలి ఆమోదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబర్ 10— విస్తృత పొరపాటు వున్నదని శాసనమండలిలో ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్ సవరణ బిల్లును నిన్న మళ్ళీ శాసనమండలి ఆమోదించింది.

ఆ పొరపాటు శాసనసభ ఆమోదించిన బిల్లులో జరగలేదు. అర్థరాత్రివరకు జరిగిన డివిజన్‌లో పద్నాలుగు లరిగిన డైవింగ్‌లో పొరపాటు జరిగింది అని పంచాయతీరాజ్ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి వివరణ ఇచ్చిన తరువాత బిల్లుపై స్వల్ప చర్చ జరిగింది.

ఒకే వ్యక్తి పంచాయతీ సమితి అధ్యక్షుడుగా గాని, శాసన, పార్లమెంటు సభ్యుడుగా గాని ఒకే సమయంలో పుండరాదని, ఒక దానికి ఎన్నికైనా వెంటనే ఒకదానికి 15 రోజులలో రాజీనామా చేయాలని సవరణ రెడ్డా పంచాయతీరాజ్ మంత్రి ఈ బిల్లును ప్రతిపాదించారు.

రాష్ట్రంలో పరిపాలన సజావుగా జరగడానికు దీనికంటే ముందు సంస్థ నుంచి ఇచ్చిన కొన్ని రూపాయలు ఋణం తీసుకొనేందుకు కూడా ఈ బిల్లు ఆటంకం కల్గిస్తుంది.

సరసీయం కమిటీ నివేదిక వచ్చిన తరువాత పంచాయతీరాజ్ వ్యవస్థను జనరేట్లో సమగ్రమైన పద్ధతి తీసుకొని వస్తేమంటు ఇలాంటి చిన్న సవరణలతో బిల్లును లేవడం సంపదను బయపడు ప్రమాదం సభ్యులు ప్రశ్నించారు.

బిల్లుపై త్రియులు కూర్మాచార్యులు వి. పి. రామారావు, రోశయ్య, పై. మీ. కృష్ణారావు, బాబయ్యచౌదరి, సి. కృష్ణ మోహన్, అమ్మరరామరాజు ప్రసంగించారు.

ది. ఈస్ట్ కోస్ట్ ఫ్లోర్‌మిల్స్ (ప్రై) లిమిటెడ్,

గుంటూరు.

వినియోదారుల సౌకర్యార్థం, మైదా, రవ్వ కంట్రోలు ధరలకు అమ్మే నిమిత్తం **గుంటూరులో** బండ్ల బజార్‌లోను, **విజయవాడలో** మార్వాడీ లేన్‌లో, సూపర్‌బజార్ ప్రక్కన మా సేల్స్ డిపోలు ప్రారంభిస్తున్నామని తెలియజేయడానికి సంతసిస్తున్నాం.

స్వాతంత్ర్యయోధులకు ఘన సత్కారం

విజయవాడలో అభ్యుదయ వేదిక ఆధ్వర్యాన

కాంగ్రెసు పూర్వం ఆమోదించిన కార్యక్రమాలనే తాము నేడు అమలుపరుస్తున్నట్టు ముఖ్యమంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, సెప్టెంబర్ 10—

స్వాతంత్ర్య సమరయోధులు విడిచిపెట్టిన కార్యక్రమాలను యథాశక్తిగా కొనసాగిస్తున్నామని, వారికి సంతృప్తి కలిగించడమే తమ ధ్యేయమని నేటి ఉదయం ఇక్కడ "అభ్యుదయ వేదిక" ఆధ్వర్యాన స్వరాజ్య యోధులకు సన్మానం ఏర్పాటుచేసిన సందర్భంలో రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఉద్ఘాటించారు.

"అభ్యుదయ వేదికపై ఆచార్య రంగాను కలవడం అభ్యుదయమైనది అన్నారు. కాంగ్రెసు సంస్థను పోషించి, పెద్దచేసిన వారిని తిరిగి కాంగ్రెస్ ఆహ్వానించడం తప్ప విధి అన్నారు.

ఆచార్య రంగాగారితో ఏకమైనందుకు, ఏకమై కాంగ్రెస్‌ను పటిష్ఠం చేసేందుకు వారి అండదండలు లభించగలవన్నారు.

స్వాతంత్ర్య సమరయోధులు కొన్ని విలువలు కూడాలని, మౌళికమైన మార్పులు రావాలని కోరుతూ కొన్ని కార్యక్రమాలకు రూపకల్పన చేశారని, అవి ఆవరణ రూపం దాల్చామోలేదో చూడవలసిన దాధత స్వరాజ్య యోధులపై వున్నదని ఆయన అన్నారు.

నిజమైన అభ్యుదయంకల సంఘంలో మార్పులు రావాలని. అందుకు కృషిచేయాలని అన్నారు. అభ్యుదయాన్ని సాధించాలంటే సమానత్వాన్ని తీసుకురావాలని పేద ఎకరాలకల భూస్వాములను 54 ఎకరాలు కలిగి వుండే స్థాయికుతీసుకువచ్చాడు. అందుకుగాను ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి బ్రహ్మాండమయిన అండదండలు అందించారని ముఖ్యమంత్రి పేర్కొన్నాడు.

స్వాతంత్ర్య సమరయోధులు ఇచ్చిన ప్రేరణ సంఘ సేవకులకు ఆశాజ్యోతిగా వుండగలదని. అందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని ఆయన పేర్కొన్నాడు.

కృష్ణాజిల్లాలోని నుమూడు రెండు పదుల మంది స్వరాజ్యయోధులను అభ్యుదయ వేదిక సంఘ అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి మురళీమోహన్ సన్మానించి సత్కరించారు.

అభ్యుదయ వేదిక ప్రధాన కార్యదర్శి శ్రీ అప్పిమిల్లి పూర్ణచంద్రరావు స్వాగతం చెబుతూ, తమ సంస్థ అనేక అభ్యుదయ కార్యక్రమాలను నిర్వహించింది. అందులో స్వరాజ్యయోధులను సన్మానించడం మౌలికమైనదిగా భావిస్తున్నామని అన్నారు.

ఆంధ్ర ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు శ్రీ యలమంచిలి చంద్రశేఖర్ సభకు అధ్యక్షత వహిస్తూ స్వాతంత్ర్య సమర యోధులు కాంగ్రెసు రంగాలలోనేకాక, సాంఘిక రంగంలో కూడ ప్రవేశించి కుల, మత రహిత సమాజంకోసం కృషిచేయాలని, యువతరానికి కూడా చేయూత నివ్వాలని నిజ్ఞప్తిచేశారు.

మంత్రి కాకాని ప్రారంభోత్సవం

స్వాతంత్ర్య సమరయోధుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ కాకాని సభను ప్రారంభిస్తూ, 1930. 1932, 1941. 1942 సంవత్సరాలలో జిల్లాలో పదులమంది సత్యాగ్రహోద్యమాలలో పాల్గొన్నారని, అందులో ముఖ్యులు శ్రీలు అని అన్నారు.

దేశంకోసం త్యాగంచేసిన వారిని సత్కరించడం పవిత్రమని అన్నారు. ప్రభుత్వం అట్టివారిని మరచిపోలేదని అన్నారు. సమరయోధులు, కార్యకర్తలు ముందుకు వచ్చి, ప్రభుత్వం చేపట్టిన అభ్యుదయకర కార్యక్రమాలను చేయాలని నివ్వాలని కోరారు.

ఆచార్య రంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ సంస్థ ఒక మామిడిచెట్టు వంటిదని అన్నారు. ఒక కొమ్మను అంటుకట్టామని, దానినుంచి నేడు పండ్లు, కాయలు లభించడంవల్ల కొత్త చెట్టును తాము కొగలించుకొనడం జరిగిందని కాంగ్రెస్‌లో మమకారత్వం పెరగకుండా చూడాలని అయన అన్నారు. పార్టీ పెంటు సభ్యులు శ్రీమతి లక్ష్మీకాంతమ్మ ప్రసంగించారు.

తెలంగాణాలో దుర్భిక్ష పరిస్థితి

(1 వ పేజీ తరువాయి)

పెద్ద ప్రాజెక్టులు కూడా ఈ సంవత్సరం విఫలమైనాయన్నారు. ఆ విధంగా తెలంగాణా ప్రాంతంలోని 79 తాలూకాలు దుర్భిక్షానికి గురైనాయని, భరీఫ్ పంట మొత్తం దెబ్బతిన్నదని వారు తెలియజేశారు.

మంచినీటి సౌకర్యం కల్పించడం తక్షణ సమస్యయని, ఆ మెమొరాండంలో తెలియజేశారు. లభ్యమైన రిగ్గులు కొద్దిమాత్రమేనని, అవి చాలవని, అందువల్ల లభ్యమయ్యే రిగ్గులన్నింటిని తెప్పించి, పనిచేయించాలని కోరారు. వ్యవసాయ కార్మికులకు, గత సంవత్సరం వర్షాభావంవల్ల పనులు లేకపోవడమేగాక పనులు కూడాలేకుండాపోయిన నష్టకారు రైతులకు తగిన ఉపాధి కల్పనకు అన్ని ప్రాంతాలలోను పెద్ద ఎత్తున పనులు కల్పించాలని వారు ఆ పత్రంలో కోరారు. తక్షణ సహాయంగా అటువంటివారికి తక్కువ జీతాలు కల్పించాల్సిన అవసరం వుందని వారు తెలియజేశారు. ఉపాధి కల్పించడంలోపాటు తగినంతగా చౌకడిపోలు ఆ ప్రాంతంలో ప్రారంభించాలి. ఆహారధాన్యాలు లభ్యం కాక పోవడంవల్ల శాంతిభద్రతలు భగ్నం కావడమేగాక, చెట్లప్రేమృతిని బ్రతకవలసిన పరిస్థితి ఏర్పడిందని వారు వివరించారు.

ఆహారధాన్యాలు, పశుగ్రాసం సక్రమంగా పంపిణీ చేయడానికి పరిపాలనా యంత్రాంగాన్ని మరుగుగా పని చేయ

విస్తృత ప్రాతిపదికపై ప్రణాళికా కార్యక్రమాలు

ప్రజలకు పూర్తి భాగస్వామ్యం వుండేటటు రూపొందించడానికి ప్రయత్నాలు

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10—

ప్రణాళికలను పెక్కు స్థాయిలలో ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించడానికి ప్రాధాన్యమిస్తూ పానింగ్రు విస్తృత ప్రాతిపదిక కల్పించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఎనిమిది రాష్ట్రాలలో అనుబంధ ప్రణాళికా సంస్థలను ఏర్పాటుచేయడం ద్వారా ఈ విధానంలో కృషి అప్పుడే ప్రారంభమయింది. ప్రణాళికా సంఘం సలహాపై ఏర్పాటుచేసిన ఈ అనుబంధ సంస్థలకు ముఖ్యమంత్రులు చెయిర్మన్‌గా, ఒక అనధికారి డిప్యూటీ చెయిర్మన్‌గా, ఆర్థిక, ప్రణాళికా శాఖల మంత్రులు, అనధికార ఆర్థిక నిష్ణాతులు, నిపుణులు, సభ్యులుగా వుంటారు.

ప్రణాళికా కార్యక్రమాల స్థాయిలో ప్రజలు ఎలా పాల్గొనాలి? ఏ దశలో, ఏ స్థాయిలో ప్రజల భాగస్వామ్యం వుండాలి? అనేవి ప్రణాళికాపేత్తల ప్రధాన సమస్య.

రెండు దశాబ్దాల ప్రణాళికాబద్ధమైన ప్రగతి తరువాత స్వయంసమృద్ధమైన ఆర్థిక వ్యవస్థ ఇంకా మనకు ఏర్పడ లేదని, యు. ఎస్. ఐ. సర్వే వల్ల స్పష్టమవుతున్నది.

గ్రామీణ ప్రజల జీవన ప్రమాణాలను పెంచడంలో మనం అభివృద్ధి సాధించలేదని స్పష్టంగా తెలుస్తున్నది.

జనాభాలో 40 శాతం ప్రజలు ఇంకా దుర్భరమైన దారిద్ర్యం అనుభవిస్తున్నారు.

దేశంలో 22 కోట్ల మంది ప్రజలు ఇప్పటికి నెలకు తలసరి 37.20 ల కంటె ఖర్చు చేయలేకపోతున్నారు.

ఈ పరిస్థితిని ఎదుర్కొనడానికి సరైన విధానం కనుగొనాలనే లక్ష్యంతో అయిదవ ప్రణాళికనురూపొందించడం జరుగుతున్నది.

నాలుగు ప్రణాళికల అమలు గురించి సమీక్షించుకుంటే మన వైఫల్యాలు తెలుస్తాయి.

తలసరి ఆదాయం రెట్టింపు చేయాలన్న లక్ష్యం నెరవేరలేదు.

1951లో 35 లక్షల మంది నిరుద్యోగులుండగా, 1971 లో 140 లక్షల మంది అయారు.

14 సంవత్సరాల వయస్సు వరకు పిల్లలకు ఉచిత విద్యాబోధన జరగాలన్న లక్ష్యం సంపూర్తికాలేదు.

ఇప్పటికి 1.50 లక్షల గ్రామాలలో నీటి కొరత వున్నది.

ఆహారోత్పత్తి మాత్రం 1951 కంటె రెట్టింపు అయింది.

మొదటి ప్రణాళికలో జాతీయాదాయం 4.3 శాతం పెరిగింది.

రెండవ ప్రణాళికలో లక్ష్యాలు నెరవేరలేదు.

జాతీయాదాయాన్ని 25 శాతం పెంచాలనుకుంటే, 20 శాతం మాత్రమే పెరిగింది.

నాగభూమి సమస్యపై ప్రతిపాదనలు

ప్రధానికి విజ్ఞప్తి

కోహిమా, సెప్టెంబరు 10—నాగభూమి సమస్యలపై పరిష్కారానికి నిర్దిష్టమైన ప్రతిపాదన ఏదయినా వచ్చే పక్షంలో దానిని పరిశీలించవలసింగిగా నాగాలాండ్ ఆర్థిక మంత్రి శ్రీ ఆర్. సి. థితెన్ జమీర్ ఇటీవల ఢిల్లీలో ప్రధాన మంత్రిని కోరారు.

నాగాలాండ్‌లో సైనిక చర్యలు నిలుపుదలను కొనసాగించడంద్వారా కేంద్రం రాజకీయ దౌన్నత్యం ప్రదర్శించిందనిఆయన పత్రికల వారితో అన్నారు.

అజ్ఞాత నాగా హింసాయుత చర్యలను రాష్ట్ర ప్రభుత్వం చూస్తూ వుండలేదని ఆయన చెప్పారు.

సామరస్య పూర్వకమైన పరిష్కారం కోసం అజ్ఞాత నాగాలు చాలినంత గడువు ఇచ్చామని, అయితే శాంతికాముకులయిన రాష్ట్ర ప్రజల తీర్పును వారెప్పుడూ గౌరవించలేదని ఆయన విమర్శించారు.

శాంతియతంగా ఏవించగోరే అజ్ఞాత నాగాల పునరావాస సౌకర్యాలకోసం మరిన్ని నిధులు మంజూరు చేయడానికి ప్రధాని సూత్రప్రాయంగా అంగీకరించారని ఆయన అన్నారు.

మంగినపూడి బీచ్ అభివృద్ధి

దక్షిణాది రాష్ట్రాల వినోద యాత్రాభివృద్ధి శాఖ మంత్రుల సమావేశంలో బృహత్ పథకం

త్రివేంద్రం, సెప్టెంబర్ 10 — తమిళనాడు, మైసూరు, కేరళ రాష్ట్రాలలోని అడవులలో వన్యమృగ సంరక్షణ కార్యక్రమాలను సమగ్ర ప్రాతిపదికపై నిర్వహించే పథకానికి దక్షిణాది రాష్ట్రాల వినోదయాత్ర అభివృద్ధి శాఖల మంత్రుల సమావేశంలో అంగీకరించారు.

ఈ పథకానికి 3.36 కోట్లు ఖర్చు అవుతుంది.

ఈ పథకాన్ని ఆయా రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు మైసాయిదా పథకాన్ని పరిశీలించి దానికి ఒక రూపమివ్వగలరని సమావేశాన్ని ప్రారంభించిన కేరళ మంత్రి మహమ్మద్ కోయా విలేకరులతో చెప్పారు.

కేరళ, తమిళనాడు, మైసూరు, ఆంధ్రప్రదేశ్‌లలో బీచ్‌ల అభివృద్ధికి బృహత్ ప్రణాళికను తయారుచేయడానికి సమావేశంలో నిర్ణయించారని ఆయన చెప్పారు.

ఈ పథకం క్రింద ఆంధ్రప్రదేశ్‌లో భీమునిపట్నం, మంగినపూడి బీచ్‌లను అభివృద్ధి పరుస్తారు.

ఆంధ్రప్రదేశ్‌లో సంక్రాంతి జాతీయ పండుగగా ప్రకటించి, ఆ పండగ విశేషాలను తెలుపుతూ పబ్లిసిటీ ఇవ్వాలని నిర్ణయించారు.

సెంట్రల్ పి.డబ్ల్యు.డి, మద్రాసు

"రాజమండ్రిలోని సెంట్రల్ టుబాకో రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ వద్ద పాట్ కల్చర్ హౌస్‌కు చేర్పులు మరియు మార్పులు" పనికిగాను సెంట్రల్ పి.డబ్ల్యు.డి. అర్హుడుగ కంట్రాక్టర్లు మరియు ఎం. ఇ. ఎస్/రైల్వేస్/హైవేస్ మరియు స్టేట్ పి. డబ్ల్యు. డి. కు సమానక్లాసులో వున్నవారినుండి సీలుచేసిన అయిటంరేటు టెండర్లు తీసుకొనుటకు ఆహరులేదీ భారతదేశ అర్హులని తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, మద్రాసు సెంట్రల్ డివిజన్ నెం. I. సెంట్రల్ పి. డబ్ల్యు. డి., 55-హడోస్ రోడ్, నుంగంబాకం, మద్రాసు-6 వారిచే 20-9-72 తేదీ మధ్యాహ్నం గం. 3-00 ల వరకు కొడిగిండడమైనది.

ఎస్టిమేటు విలువ: రు. 31,122/-
ఎర్నెస్టుమనీ: రు. 778/-

టెండర్లు అదేరోజు మధ్యాహ్నం గం. 3-30 లకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మద్రాసు సెంట్రల్ డివిజన్ నెం. I సెంట్రల్ పి. డబ్ల్యు. డి., మద్రాసు-6 వారి కార్యాలయమునందు తెరువబడును.

టెండరు ఫారములకు రు. 5-20 (వాపసు చేయబడినది) చెల్లించి యీఆఫీసు నుండి మరియు అసిస్టెంటు ఇంజనీర్, వైఆగ్ సెంట్రల్ సబ్‌డివిజన్, సెంట్రల్ పి. డబ్ల్యు. డి., వైఆగ్-4 వారి నుండి 18-9-72 తేదీ సాయంత్రం గం. 5-00 ల వరకు పొందవచ్చును.

ఇతర షరతులలో మార్పులేదు.

ఒలింపిక్ స్కోర్ బోర్డు

మ్యూనిక్, సెప్టెంబర్ 10— ఒలింపిక్ క్రీడోత్సవాలలో శనివారం పోటీలు ముగిసిన సమయానికి వివిధ దేశాలు సంపాదించిన స్వర్ణ, రజత, కాంస్య పతకాల వివరాలు:

దేశం	స్వర్ణ	రజత	కాంస్య	మొత్తం
సోవియెట్ యూనియన్	41	28	18	82
అమెరికా	28	28	25	81
తూర్పు జర్మనీ	19	19	21	59
జపాన్	12	7	8	27
పశ్చిమ జర్మనీ	9	10	13	32
ఆస్ట్రేలియా	8	7	2	17
ఇటలీ	5	3	7	15
పోలెండ్	5	3	5	13
హంగరీ	3	10	14	27
బల్గేరియా	3	7	3	13
స్వీడన్	4	5	4	13
బ్రిటన్	4	4	4	12
ఉత్తర కొరియా	1	0	3	4
హాలెండ్	2	1	1	14
డెన్మార్క్	1	0	0	1
నార్వే	2	1	1	4
కెనడా	0	2	3	5
ఫ్రాన్స్	2	4	5	11
రుమేనియా	1	4	5	10
ఆస్ట్రియా	0	1	2	3
ఇరాన్	0	1	1	2
చెకోస్లావాకియా	1	3	2	6
లెబనాన్	0	1	0	1
మంగోలియా	0	2	0	2
టర్కీ	0	1	0	1
కొలంబియా	0	1	0	1
స్విట్జర్లెండ్	0	2	0	2
ఫిన్లెండ్	1	0	2	3
జమైకా	0	0	1	1
బ్రెజిల్	0	0	2	2
కెన్యా	1	1	2	4
న్యూజిలెండ్	1	1	0	2
ఉగాండా	1	0	0	1
దక్షిణ కొరియా	0	1	0	1
అర్జెంటీనా	0	1	0	1
బెల్జియమ్	0	1	0	1
ఇథియోపియా	0	0	1	1
క్యూబా	0	0	1	1
స్పెయిన్	0	0	1	1
గ్రీస్	0	1	0	1

ముజిబ్‌కు వాక్ ప్రతిపక్ష నాయకుల విజ్ఞప్తి

సిమ్లా సంధి అమలును నిరోధించాలనిసూచన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10—సెప్టెంబర్ 15 లోగా అక్రమిత ప్రాంతాలనుంచి సేనల ఉపసంహరణను విలుపుదల చేయడానికి ఇండియాపై పలుకుబడిని ఉపయోగించాలని ఖాన్ అబ్దుల్ వాలీఖాన్‌తోసహా ముగ్గురు పాకిస్తాన్ ప్రతిపక్షనాయకులు బంగ్లా ప్రధాని షేక్ ముజిబుర్ రహమాన్‌కు విజ్ఞప్తిచేసినట్టు తెలుస్తున్నది.

ఈ అంశాలు అభిజ్ఞవర్గాలద్వారా తెలిసినట్టు పాకిస్తాన్ రేడియో వెల్లడించింది.

సిమ్లా ఒప్పందం పూర్తిగా అమలుజరిగి సేనల ఉపసంహరణ అయిదువేల చదరపు మైళ్ళఅక్రమిత ప్రాంతం విమోచన జరిగితే ఘట్టా బలం అపరిమితంగా పెరిగిపోగలదని ప్రతిపక్షనాయకులు చెప్పినట్టు ఈ వర్గాల వారు వెల్లడించారు.

రహమాన్ ఆరు అంశాల సూత్రంపై ముందు ముందు బంగ్లాదేశ్‌కు విస్తరించే ఏర్పాటు చేయడానికి కొందరు పాకిస్తాన్ ప్రతిపక్ష నాయకులు అంగీకారానికి వచ్చినట్టు లండన్ వార్తలను ఉదహరిస్తూ రేడియో ఒక వార్త ప్రసారం చేసింది.

వాలీఖాన్ బెలూచిస్థాన్ మాజీ మంత్రి అలా వుల్లాఖాన్ మెంగల్, ఆర్థిక మంత్రి నవాజ్‌ఖాన్ ఒకసారి లండన్‌లో వుండడం వల్ల వీరు ముగ్గురు రహమాన్‌ను కలుసుకొనడానికే లండన్ వెళ్ళారన్న వదంతి పాకిస్తాన్‌లో వ్యాపించింది.

ఇటలీనుంచి 40 మంది అరబ్‌ల బహిష్కరణ

రోమ్, సెప్టెంబర్ 10 — మ్యూనిక్ సంఘటనల తరువాత ఇటలీ నుంచి 40 మంది అరబ్‌లను బహిష్కరించారని తెలుస్తున్నది.

వీరిలో చాలమంది ఇక్కడ స్థిరంగా వుండేవారు కాదని పోలీస్ వర్గాల వారు చెప్పారు.

ఒంగోలుజిల్లాలో లారీ దోపిడీకి విఫలయత్నం

పోలీస్ కాల్పులలో ఒకని మృతి

ఒంగోలు, సెప్టెంబరు 10— ఇక్కడికి 150 మైళ్ళదూరంలోని అల్లినగరంవద్ద ఒక లారీని దోచుకొనడానికి ప్రయత్నించిన జనసమూహంపై పోలీసులు కాల్పులు జరపగా, ఒకరు మరణించారు.

మూవర్లనుంచి చిత్తూరు జిల్లాకు సిమెంటుతో వెడుతున్న లారీని వందమంది అటకాయించారు, వారు లారీ డ్రైవరును బయటకులాగి జేబులు వెతికారని తెలుస్తున్నది.

ఈలోగా లారీలో వెడుతున్న ఇరువురు పోలీసు కానిస్టేబుల్స్‌లో ఒకరు క్రిందికి దిగగా, జనసమూహం ఆయనపై అత్యాచారం జరిపినట్లు తెలుస్తున్నది. వారు కానిస్టేబుల్‌నుంచి తుపాకు లాగివేశారు.

రెండవ కానిస్టేబుల్ కాల్పులు జరపగా తుపాకి లాగుకొని వెడుతున్న వ్యక్తికి గాయం తగిలింది. మిగిలినవారు పారిపోయారు.

లారీ డ్రైవర్, పోలీసులు గాయపడిన వ్యక్తిని గిద్దలూరు చేర్చారు. అతడు దారిలోనే మరణించాడు.

పోలీసులు కేసు నమోదుచేశారు. ఒంగోలు పోలీస్ సూపరింటెండెంట్ నేరం జరిగిన ప్రాంతం చూసివచ్చారు.

మ్యూనిక్ ఒలింపిక్ పోటీలలో బంగారు పతకాన్ని గెలుచుకున్న రష్యన్ ట్రిపుల్ జంపర్ శ్రీ విక్టర్ సన్‌యేవ్. ఈయన 17.35మీటర్ల దూరం ట్రిపుల్ జంప్‌చేసి బంగారు పతకాన్ని గెలుచుకున్నారు.

క్యానోయింగ్‌లో రష్యాకు ఆరు స్వర్ణపతకాలు

పతకాల సంపాదనలో అమెరికా కంటె సోవియెట్ యూనియన్ అధిక్యత

మ్యూనిక్, సెప్టెంబర్ 10—

అమెరికా ఒలింపిక్‌జట్టు నిన్న మరిన్ని చిక్కులను ఎదుర్కొనవలసి వచ్చింది. రష్యన్‌జట్టు అత్యధిక స్వర్ణ పతకాలు సంపాదించి అమెరికాకంటే అధిక్యతలో వున్నది.

క్యానోయింగ్ పోటీలలో అరు స్వర్ణ పతకాలు గెలిచిన సోవియెట్ జట్టు మొత్తం 41 స్వర్ణపతకాలను వశపరచుకోనడమేకాక మొత్తం పతకాలలోకూడా అధిపత్యం సంపాదించింది.

సోవియెట్ జట్టుకు 82 పతకాలు రాగా, అమెరికాకు మొత్తం 81 పతకాలు లభించినవి.

అమెరికా ఇంతవరకు 28 స్వర్ణపతకాలను మాత్రం పొందగలిగింది. రష్యా జట్టు కంటె 13 స్వర్ణపతకాలు వెనుకబడి వున్నది. మిగిలిన పోటీలలో అమెరికా పని స్వర్ణపతకాలకంటె ఎక్కువ సంపాదించలేకపోవచ్చునని పరిశీలకులు అంటున్నారు.

రోమ్ ఒలింపిక్స్ తరువాత 12 సంవత్సరాల కాలంలో అమెరికా స్వర్ణపతకాల సంపాదనలో వెనుకపడడం ఇదే ప్రథమం.

ఇది ఇలావుండగా అమెరికాకు మరి ఒక చిక్కు ఏర్పడింది.

ఏడుగు ప్రవీణులు. కాలెట్ మాథ్యూస్‌లు జీవితకాలం ఒలింపిక్స్‌లో పాల్గొనరాదని అంతర్జాతీయ ఒలింపిక్ సంఘం చేసిన నిర్ణయాన్ని ఛాయపరచారు. ఈ విషయంలో అమెరికా విజ్ఞప్తిని అంతర్జాతీయ సంఘం తిరస్కరించింది.

అంతర్జాతీయ సంఘం ఉత్తర్వులను పలువురు విమర్శిస్తున్నారు.

నేడు జరిగే 4×400 మీటర్ల రిలే పందెంలో అమెరికా జట్టు తరపున పాల్గొనే వారు లేరు: కనుక ఈ పోటీలో అమెరికా స్వర్ణ పతకం సంపాదించే అవకాశం లేకుండా పోయింది.

కుస్తీ పోటీలలో స్వర్ణ పతకం

గ్రెకో రోమన్ పద్ధతి కుస్తీ పోటీలలో మొదటి స్వర్ణ పతకాన్ని సోవియట్ యూనియన్ వస్తాదు అనటోలి రోషిన్ కైవసం చేసుకున్నారు.

ఈ పోటీలలో తూర్పు యూరప్ దేశాలు ఎక్కువ పతకాలు సంపాదించే అవకాశం కనబడుతున్నది.

ఇండివిడ్యువల్ డ్రెసేజి గ్రాండ్‌ప్రిక్స్ పోటీలో పశ్చిమ జర్మనీ స్వర్ణపతకం సంపాదించింది.

వాలీబాల్

వాలీబాల్ పోటీలలో జపాన్ స్వర్ణ పతకం సంపాదించింది. జపాన్ జట్టు తూర్పు జర్మనీ జట్టును 11-15, 15-2, 15-10, 15-10 స్కోరుతో ఓడించారు.

పరుగు పోటీలో ప్రపంచ రికార్డు

శ్రీల 15 వందల మీటర్ల పరుగు పందెంలో సోవియెట్ యూనియన్‌కు చెందిన లుడ్మిలా బ్రగినీ ప్రపంచ రికార్డును అధిగమించింది.

4×400 మీటర్ల పరుగుపందెంలో తూర్పు జర్మనీ స్త్రీలజట్టు ప్రపంచ రికార్డును అధిగమించింది.

షాట్‌పుట్ పోటీలలో పోలెండ్‌కు స్వర్ణ పతకం లభించింది.

లాంగ్‌జంప్‌లో అమెరికా యువకుడు స్వర్ణపతకం సంపాదించాడు.

రుమేనియాకు చెందిన అర్జెంటీనా మెనిస్ స్త్రీల డిస్కస్ లో పోటీలో ఒలింపిక్ రికార్డును అధిగమించింది.

అమెరికా అథ్లెట్ అర్మ్రీరాబిన్‌సన్ వియత్నాం యుద్ధవ్యతిరేక ద్యాక్షి ధరించి పోటీలో పాల్గొన్నారు.

పెన్టాథ్లాన్‌లో గోల్స్‌గా మార్పు లేకపోవడంవల్ల ఆయన అసంతృప్తి వెల్లడించారు.

మ్యూనిక్ ఘటనలపై బాన్ వెబ్రి

పశ్చిమ జర్మనీకి ఈ జిప్సు సూచన

కయిరో, సెప్టెంబర్ 10— ఉభయ దేశాల మధ్య సంబంధాలు క్షీణించకుండా నిరోధించే నిమిత్తం మ్యూనిక్ ఉదంతంపై పశ్చిమ జర్మనీ తన వైఖరిని వివరించాలని ఈజిప్టు కోరింది.

జర్మనీ, ఈజిప్టు దేశాల మధ్య సంబంధాలకు సంబంధించిన సమస్యలు జర్మన్‌లు తమ తప్పుడు వైఖరిని కప్పిపుచ్చడానికి అరబ్ దేశాలపై ఆరోపణలు చేయడంతో ప్రారంభమైనవని అరబ్ లీగ్ కార్యదర్శి మహమ్మద్ రియాద్ పశ్చిమ జర్మనీ రాయబారిగా నియమితుడైన స్టెర్లిన్‌తో చెప్పారు.

మ్యూనిక్ ఘటనలకు ఉగాండా మంత్రి సమర్థన

దార్‌ఎస్ సలాం, సెప్టెంబరు 10 — ఇజ్రాయెల్ ఒలింపిక్ జట్టును చంపివేసిన సంఘటనను ఖండించిన వారిని ఉగాండా విదేశాంగ శాఖ మంత్రి వానుమ్‌కిబడి విమర్శించారు.

బ్లాక్ సెప్టెంబర్ సంస్థ కమాండోలదర్శ 'అర్థవంతమైనదే' నని ఆయన అన్నారు.

తూర్పు, మధ్య ఆఫ్రికా దేశాల శిఖరాగ్ర సమావేశంలో ప్రసంగిస్తూ ఆయన ఈ విమర్శ చేశారు.

ఈ సమావేశానికి ఇథియోపియా చక్రవర్తి హెయిలీ సెలాసీ, జాంబియా ప్రెసిడెంటు కెన్నెత్ కౌండాతోసహా పలువురు నాయకులు హాజరవుతున్నారు.

మ్యూనిక్ సంఘటనలను ఖండిస్తూ యూనియన్ సంపూర్ణ ఆధిక్యత ప్రదర్శించింది. మొత్తం ఏడు పోటీలలో అరు స్వర్ణ పతకాలను సంపాదించింది.

ఓపెన్ వెయిట్ ఊడో స్వర్ణపతకాన్ని హాలెండ్‌కు చెందిన ఎయ్‌రుస్కా పొందాడు.

ముగింపు ఉత్సవాలలో ఆడంబరత తగ్గింపు

ఒలింపిక్ ముగింపు ఉత్సవాలను మరణించిన ఇజ్రాయెలీ క్రీడాకారుల గౌరవార్థం నిరాడంబరంగా జరుపుతారు.

అయితే, స్టేడియం ఎగువ భాగాన కృత్రిమంగా కనిపించే ఇంద్రధనుస్సు వుంటుంది.

బల్‌బీర్ సింగ్ రాజీనామా

భారత హాకీ సమాఖ్య సెలక్షన్ కమిటీ సభ్యుడు శ్రీ బల్‌బీర్‌సింగ్ తన ఎదనికి రాజీనామాచేశారు.

భారత హాకీజట్టు వైఫల్యానికి బాధ్యత వహిస్తూ వీరు రాజీనామా చేశారు.

ధ్యాన్‌చంద్ విమర్శ

భారత హాకీజట్టు వైఫల్యానికి హాకీ సమాఖ్య కారణమని మాజీ ఒలింపిక్ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్, ప్రతిపాల్‌సింగ్ విమర్శించారు.

హాకీ కోచింగ్‌ను పాటియాలా ఇన్‌స్టిట్యూట్‌కు అప్పగించవలసిందని ధ్యాన్‌చంద్ అన్నారు.

'శ్రీ హనుమంతయ్య ప్రకటనలలో తప్పులేదు'

శ్రీ కె. మల్లప్ప వివరణ

బెంగుళూరు, సెప్టెంబర్ 10— శరావతి హైడ్రో ఎలక్ట్రిక్ ప్రాజెక్టు నిర్మాణంపై దర్యాప్తుకు ఉన్నత స్థాయి న్యాయ విచారణ కమిషన్‌ను నియమించాలని పార్లమెంటు సభ్యులు, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు శ్రీ కొల్లూరు మల్లప్ప రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ విషయమై దర్యాప్తుకు కర్ణాటక అసెంబ్లీ సమావేశంలో ప్రతిపక్ష సభ్యులు కోరారని, దర్యాప్తు కమిటీ నియామకంలో జాప్యం పనికిరాదని ఆయన విలేకరులతో చెప్పారు.

శ్రీ హనుమంతయ్య వ్యవహారంగురించి ప్రస్తావించి, శ్రీ హనుమంతయ్య పార్టీ వ్యవహారాలను గురించి బహిరంగంగా ప్రకటనలు చేయనని అంగీకరించడంతో ఆ వ్యవహారం అంతటితో ముగిసినట్టేనని శ్రీ మల్లప్ప వివరించారు.

పార్టీ క్రమశిక్షణ గురించి శ్రీ హనుమంతయ్య చేసిన ప్రకటనలో తప్పు ఏమీ లేదని ఆయన అన్నారు.

గెరిల్లాలపై బాన్ పోలీసులఆరోపణలు

మ్యూనిక్, సెప్టెంబర్ 10— ఇజ్రాయెల్ ఒలింపిక్ క్రీడాకారులపై దాడిచేసి బ్రతికివున్న ముగ్గురు పాలస్తీనా గెరిల్లాలపై పశ్చిమ జర్మన్ పోలీసులు, హత్య, అపహరణ నేరాలను ఆరోపించారు.

అపహరణ యత్నంలో పాల్గొన్నారు కాని, ఒలింపిక్ గ్రామంవద్ద కాని, విమానాశ్రయంవద్దగాని తుపాకులను ఉపయోగించలేదని గెరిల్లాలు చెప్పినట్టు పోలీస్ ప్రతినిధి ఒకరు చెప్పారు.

విమానాశ్రయం కాల్పులలో ఇరువురు గెరిల్లాలు గాయాలకు గురిఅయారు.

బీరూట్‌లో బాన్ ఎంబసీకి రక్షణ

బీరూట్, సెప్టెంబర్ 3— మ్యూనిక్ విమానాశ్రయం సంఘటనల తరువాత దేశంలోని పశ్చిమ జర్మనీ అధికారులగురించి ఇరువురు లెబనాన్ నాయకులు వెదిరించడంతో ప్రభుత్వం బాన్ ఎంబసీవద్ద, రాయబారి నివాసగృహంవద్ద: జర్మనీ ఎయిర్ లైన్స్ ఆఫీస్‌వద్ద అదనపు బందోబస్తు ఏర్పాటుచేసింది.

నిర్బంధంలోవున్న పాలస్తీనా గెరిల్లాలకు హానిజరిగితే, లెబనాన్‌లోవున్న జర్మన్ల ప్రాణాలకు ముప్పు వస్తుందని ఇరువురు వామపక్ష నాయకులు, పిల్లీబాండ్‌కు టెలిగ్రామ్ పంపారు.

పశ్చిమజర్మనీకి పెట్రోల్ నిలిపివేయాలని వీరు ప్రభుత్వాన్ని కోరారు.

"బఫూన్"

ఉగాండా అధ్యక్షుని విమర్శిస్తూ జాంబియా పత్రికల అభివర్ణన

ఉసాకా, సెప్టెంబర్ 10— జాంబియా ప్రభుత్వ వార్తా పత్రికలు ఉగాండా అధ్యక్షుడు ఇడీ అమీన్‌ను ఒక 'బఫూన్'గా వర్ణించడంతో జాంబియా, ఉగాండాల మధ్య చెలరేగుతున్న యుద్ధ ప్రచారాలు చరమస్థాయికి చేరుకున్నాయి.

పెద్ద సంఖ్యలో బ్రిటిష్ ఆసియన్లను ఉగాండానుంచి వెళ్ళగొట్టడాన్ని, జాంబియా అధ్యక్షుడు కెన్నెత్ కౌండా ఖండించారు. అవహేళనకరం అని అభివర్ణించారు.

హానోయ్‌వద్ద రెండు మిగ్ విమానాల కూల్చివేత

అమెరికా జెట్స్ చర్య

సైగాన్, సెప్టెంబర్ 10— హానోయ్ సమీపంలో నిన్న అమెరికా ఫాంటమ్ జెట్ విమానాలు రెండు మిగ్ యుద్ధ విమానాలను కూల్చివేసినట్టు సైనిక ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఉత్తర వియత్నాంపై దాడికి వెడుతున్న అమెరికా విమానాలను హానోయ్ విమానాలు అటకాయించగా ఈ విమాన యుద్ధం జరిగింది.

ఈ సందర్భంగా అమెరికా విమానాలకు ఏమి నష్టంజరగలేదని ఆ ప్రతినిధి చెప్పారు.

శ్రీ తుమ్మల బసవయ్య మృతికి వావిలాల సంతాపం

హైదరాబాద్, సెప్టెంబర్ 10— గుంటూరు జిల్లా వినయాశ్రమానికి చెందిన శ్రీ తుమ్మల బసవయ్య మృతి పట్ల మాజీ శాసన సభ్యుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చారు.

శ్రీ బసవయ్య గొప్ప దేశభక్తుడని, స్వామి సీతారామ్‌కు విద్యాసహాధ్యాయి అనుచరుడని శ్రీ గోపాలకృష్ణయ్య పేర్కొన్నారు.

నిక్సన్ చేసిన ప్రకటనను విమర్శించారు.

ఆసియన్ల బహిష్కరణకు సంబంధించి తమ దేశం నిర్ణయాన్ని ఆయన సమర్థించుకున్నారు.

అయితే ఈయనపట్ల మిగిలిన ప్రతినిధులు ఎవరూ సానుభూతి చూపలేదు.

అధికోత్పత్తి సాధనలో ఇంజనీర్ల పాత్ర

హైదరాబాద్‌లో జరిగిన గోష్ఠిలో మంత్రి శ్రీ పి. నరసారెడ్డి వివరణ

హైదరాబాద్, సెప్టెంబరు 10—

పచ్చ విప్లవం జయప్రదం అయ్యేందుకు వీలుగా రైతులకు ఇతోధికమైన నీటి పారుదల సౌకర్యాలను, సక్రమంగా నీటి సరఫరాను కల్పించేందుకు ఇంజనీర్లు, సాంకేతికులు కేంద్రీకరించి, కృషిసల్పాలని రాష్ట్ర భారీ నీటి పారుదల శాఖ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి నే డిక్కడ ఉద్బోధించారు.

"వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలలో ఇంజనీర్ల పచ్చ విప్లవం పాత్ర, ఆప్త అంశం" ఒక గోష్ఠికి మంత్రి ప్రారంభోత్సవం చేశారు.

భూసంస్కరణల తరువాతంలో ఇంజనీర్లు మరింత జాగరూకతతో పెద్ద బాధ్యతను నిర్వహించవలసి వుందని ఆయన అన్నారు.

సరైన నీటిపారుదల సౌకర్యాలు లేకపోయినా, నీటి సరఫరాను గురించి హామీ లేకపోయినా, రైతు తన సర్వస్వాన్ని పొలంలో పణంపెట్టి, అధికోత్పత్తి సాధించే విషయంలో చేసుకర్జ పడ్డాడని శ్రీ నరసారెడ్డి చెప్పారు.

నీటి సరఫరాను క్రమబద్ధం చేసే విషయంలోను, నీటిని సాధ్యమైనంత లాభదాయకంగా వినియోగించడంలో రైతులను విద్యావంతులను చేయడంలోను వ్యవసాయ సహకార, నీటిపారుదల శాఖల మధ్య సరైన అవగాహన లేకపోవడంవల్ల జుంత్రి విచారం వెలిబుచ్చారు.

నీరు అనేది చెట్టు తిప్పిన చుట్టుపక్కల భావించే వ్యవసాయదారులు తన ఇష్టం వచ్చినట్టు దానిని వాడవచ్చునని అనుకుంటారని శ్రీ నరసారెడ్డి చెప్పారు.

పరపతి సౌకర్యాలు కల్పించడంలో సహకార శాఖ రైతు అందక వచ్చినప్పటికీ, వివిధ రకాల భూములలో ఏ మేరకు నీటిని లాభసాటిగా వినియోగించవచ్చు ననే విషయంలో వ్యవసాయ, నీటి పారుదల శాఖలు పరస్పరం సంప్రతించుకొని, రైతులకు సూచించాలని మంత్రి పేర్కొన్నారు.

జనాభా అపరిమితంగా పెరుగుతుండడం వల్ల అధికోత్పత్తికి ప్రభుత్వం అందజేస్తున్న సహాయం పేర్కొనదగినదిగా లేని పంటకుండా పోతున్నదని ఆయన అన్నారు.

దేశంలోగల నీటి వనరులను సాధ్యమైనంత ఎక్కువ మేరకు వినియోగించుకొని, అధికోత్పత్తిని సాధించే విషయంలో ఇంజనీర్లు లగిన సూచనలు చేయాలని మంత్రి పేర్కొన్నారు.

రాష్ట్రస్థాయిలో పార్టీ అభివృద్ధికి కృషి

మైసూర్ పాత కాంగ్రెస్ నాయకులు శ్రీ పాటిల్ వివరణ

బెంగుళూరు, సెప్టెంబర్ 10— తాను పార్టీని రాష్ట్ర స్థాయిలో అభివృద్ధిపరుస్తున్నానని, అందువల్ల అఖిల భారత స్థాయిలో అధ్యక్ష పదవిని స్వీకరించడానికి అయిష్టంగా వున్నానని మైసూరు పాత కాంగ్రెసు నాయకులు శ్రీ వీరేంద్రపాటిల్ చెప్పారు.

పార్టీ శ్రేయస్సు దృష్ట్యా ఈ పరిస్థితులలో రాష్ట్రం దాటి వెళ్ళడం సముచితం కాదని ఆయన అన్నారు.

పాత కాంగ్రెస్ మైనర్ సంస్థ కనుక, అధ్యక్షపదవి స్వీకారానికి తాను వ్యతిరేకిస్తున్నట్టు వచ్చిన పత్రికా వార్తలపై ఆయన ఈ విధంగా వ్యాఖ్యానించారు.

వామపక్షాలతో సి. పి. ఐ. పొత్తు

ఇంతవరకు ఎటి సూచన లేదట

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10— ధరలు పెరుగుదలకు వ్యతిరేకంగా, సి.పి.ఐ. చిత్రహింపనున్న ఆందోళనలో వామపక్షాలు పాలుపంచుకోవలసిందిగా మార్క్సిస్టు, ఇతర వామపక్షాలకు విజ్ఞప్తి చేసినప్పటికీ, వామపక్షాల ఐక్యసంఘటన ఏర్పడే సూచనలు ప్రస్తుతం కానరావడం లేదు.

నంబూద్రిపాద్ నివాసం ప్రాతిపదికగా, మార్క్సిస్టులతో కలసి ఐక్యసంఘటన ఏర్పాటు చేసే సమస్యలేవీ సి.పి.ఐ.వర్గాలు పేర్కొన్నాయి.

మస్కోలేగోతో సి.పి.ఐ. సంబంధాలు తెంచుకోలేదు. కాంగ్రెసులోని వామపక్ష శక్తులను కలుపుక

భీమవరం మున్సిపాలిటీ ప్రకటన

1965 సం॥ ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టముయొక్క 83 వ సెక్షను అనుసరించి ప్రచురణ

యిందుమూలముగా యాసమస్తంధికి తెలియజేయడమేమనగా 1965 వ సం॥పు ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టములోని 81, 83, 85 మరియు 87 సెక్షనుల ననుసరించి భీమవరం మున్సిపల్ పరిహద్దులలోని అన్నిరకముల కట్టడములు, మరియు కట్టడములచే ఆక్రమింపబడిన లేదా అనుకొనియున్న, మరియు చేర్చబడిన స్థలములపై నున్నూ, మరియు కట్టడములచే ఆక్రమింపబడక లేదా అనుకొని యుండక మరియు చేర్చబడి యుండనటువంటియు మరియు ప్రత్యేకముగ వ్యవసాయమునకు వినియోగించబడనటువంటి స్థలములపై అభ్యంతరములను పరిశీలించనమీదట ది. 21—3—70 వ తేదీ నెం: 491 రు గల తీర్మానమునుననుసరించి ది. 11—3—70 వ తేదీ నెం: 249 రు గల మున్సిపల్ కౌన్సిల్ తీర్మానము ప్రకారము సాంవత్సరికపు అద్దె విలువమీదనున్నూ ది. 22—3—71 వ తేదీ నెం: 562, మరియు నెం: 563 రు లు గల తీర్మానముల ప్రకారము కాపిటలు విలువమీదను 1—4—71 వ తేదీనుండి అర్ధ సం॥ ప్రాతిపదికపై ఆస్తి పన్ను విధించుటకు తీర్మానించియున్నారు. దీనిపై సదరు ఆస్తి పన్ను విధింపు ది. 30—3—71 వ తేదీగల జి. ఓ. యం. యస్. నెం. 279 యం. ఎ. గల ప్రభుత్వమువారి ఉత్తరువుల ననుసరించి నిలుపుదల చేయడమైనది. తిరిగి 18—8—1972 వ తేదీ జి. ఓ. యం. యస్. నెం. 659 యం. ఎ. గల ప్రభుత్వము వారి ఉత్తరువుల ననుసరించి ది. 8—9—1972 వ తేదీ నెం. 280 రు గల మున్సిపల్ కౌన్సిలు తీర్మానములపై సదరహరించిన తీర్మానములలో నిర్ణయించిన ఈ దిగువ రేట్లు ప్రకారము ది. 1—10—1972 వ తేదీనుండి అర్ధ సం॥ ప్రాతిపదికపై ఆస్తి పన్ను విధించుటకు తీర్మానించియున్నారు.

షెడ్యూలు 1 A

1965 వ సం॥రపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని 85 (2) ఎ. నిబంధన క్రింద యజమానిచే ఉపయోగించుచున్న, ఆక్రమించుకొన్న కట్టడములపైన (భవనములు, ఇండ్లు వగైరా), మరియు వానిని అనుకొనియున్న స్థలములపైన మూలధనపు విలువపై (కాపిటల్ విలువ) గ్రేడుల విధానముగ మున్సిపల్ ఏరియాలో నిర్ణయించిన అర్ధసంవత్సర ప్రాతిపదికపై విధింపబడు ఆస్తి పన్ను రేట్లు.

నూటికి

మూలధనపు విలువ గ్రేడ్లు	సాధారణ పనులు	నీటిసరఫరా మరియు మురుగునీటి పారుదల	లైటింగు	పారిశుధ్యము	మొత్తం
	రు. పై	రు. పై	రు. పై	రు. పై	రు. పై
1. రు. 1 నుండి 10,000/- వరకు	0—18	0—11	0—06	0—03	0—38
2. రు. 10001 నుండి 25,000/- వరకు	0—23	0—15	0—08	0—04	0—50
3. 25,001/-ల నుండి మరియు అంతకు పైన.	0—29	0—19	0—10	0—05	0—63

షెడ్యూలు 1 B

1965వ సం॥రపు ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టములోని 85 (2) బి. నిబంధన క్రింద మున్సిపల్ ఏరియాలో గల కట్టడములపైన, స్థలముల పైన లేక రెండింటి పైన అడ్డికివ్వబడి వాటిపై సాంవత్సరిక అద్దె విలువపై గ్రేడులవారీగా సదహరించిన రేట్ల ప్రకారము అర్ధసంవత్సర ప్రాతిపదికపై విధింపబడు ఆస్తి పన్ను రేట్లు.

నూటికి

సంవత్సరపు అద్దె విలువ గ్రేడ్లు	సాధారణ పనులు	నీటిసరఫరా మరియు మురుగు పారుదల	లైటింగు	పారిశుధ్యము	మొత్తం
	రు. పై	రు. పై	రు. పై	రు. పై	రు. పై
1. అద్దె విలువ రు 1/- నుండి రు.1500/-ల వరకు	5-50	3-50	2-00	1-00	12-00
2. అద్దె విలువ రు. 1501/-ల నుండి అంతకు పైన	5-73	3-65	2-08	1-04	12-50

నోటు: ఒకే కట్టడములో స్వంతదారు వాడుకొను భాగమునకు మూలధనపు విలువ పైనను (కాపిటల్ వాల్యూ) అద్దెకిచ్చిన భాగమునకు అద్దె విలువ పైననూ పన్ను విధింపబడును.

షెడ్యూలు 1 C

1965 సం॥రపు ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టమునందలి 85 (3)ఎ నిబంధన ననుసరించి మరియు గవర్నమెంటు వారి ఉత్తరువులు Ms No 41 M.A. ది 25—1—68 లో ఇచ్చిన రూల్సు ననుసరించి, భీమవరం మున్సిపల్ లిమిట్సులో వ్యవసాయమునకు ఉపయోగింపబడనటువంటి, ఇండ్లచే ఆక్రమింపబడనటువంటి, మరియు భవనములకు అనుకొనియున్న స్థలములు సదరు భవనములచే ఆక్రమింపబడిన స్థలములకు 3 రెట్లకు అధికముగనున్న స్థల విస్తీర్ణములపైన సబ్ సెక్షను 3 సెక్షను 87 క్రింద వివరణ ప్రకారము మరియు పై వివరించిన అన్నిరకముల భాగస్థలములపైన ఈ క్రింద చూపిన విధముగ కాపిటల్ విలువమీద అర్ధ సంవత్సరపు ప్రాతిపదికపై నూటికి విధింపబడు పన్ను రేట్లు.

	రు. పై.
1. సాధారణ పనులు	0—25
2. నీటి సరఫరా మరియు మురుగు పారుదల	0—25
3. లైటింగు...	0—12 ½
4. పారిశుధ్యము...	0—06
మొత్తము	0—68 ½

నోటు: నీటి సరఫరా మరియు మురుగు పారుదల పన్ను క్రమముగా 2:1 నిష్పత్తిలో నిర్ణయించబడెను.

విద్యా పన్ను: ప్రాథమిక విద్యాచట్టంలోని సెక్షన్ 35 మరియు "37" ప్రకారము అన్ని తరగతుల ఆస్తి పన్నులపై 15% అదనముగ విధించబడును.

గ్రంథాలయపు పన్ను: 1960 వ సం॥రపు పబ్లిక్ లైబ్రరీ చట్టము 20 (1) ఎ ప్రకారము అన్ని తరగతుల ఆస్తిపన్నులపై ప్రతి పూర్తి రూపాయకు 4 పైసల చొప్పున అదనముగా విధించబడును.

ఆస్తిపన్నుపై సర్‌ఛార్జి: 1958 వ సం॥రపు ఆంధ్రప్రదేశ్ అర్బన్ ఏరియాల సర్‌ఛార్జి ఆన్ ప్రాపర్టీ టాక్సు చట్టము సెక్షను 3 లో సూచించిన ప్రకారము విధింపదగు సర్‌ఛార్జీ రేట్లు ప్రభుత్వమువారు ఎప్పటికప్పుడు చేయు సవరణల ప్రకారము కట్టడముల తాలూకు ఆస్తిపన్నుపై అదనముగ విధించబడును.

మినహాయింపులు (Examptions): 1965 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టములోని 88 (5) III నిబంధనలోని షరతులకు లోబడి రు. 400/— లు కాపిటలు విలువకు మించని కట్టడములకు, మరియు స్థలములకు లేక రు. 36/— లు సంవత్సర అద్దె విలువ మించని కట్టడములకు, స్థలములకు పన్ను మినహాయింపబడును.

అయితే సదరు ఆసామికి ఎలాంటి ఇతర స్వంత కట్టడములుగాని, స్థలములుగాని లేక వృత్తి పన్ను చెల్లింపనట్టివాడుగగాని, లేక ఆదాయపు పన్ను చెల్లింపనట్టివాడుగగాని అయివుండవలెను.

1. తగ్గింపులు (డిప్రిషియేషను): కాపిటలు విలువపై విధించు కట్టడములకు ప్రభుత్వము వారి ఉత్తరువు Ms No 677, ది 13-8-69 రూలు 3 (2) లో సూచించిన ఈ దిగువ వివరించిన రేట్లు ప్రకారం కట్టడముల యొక్క కాలపరిమితి (life) ఆధారము చేసుకొని సదరు కట్టడములకు నిర్ణయించిన కాపిటలు విలువ నుండి తగ్గింపులు (డిప్రిషియేషను) ఇవ్వబడును.

కట్టడము యొక్క కాల పరిమితి (Life)	ఇవ్వబడిన తగ్గింపు (డిప్రిషియేషను)
2 సం॥ల లోపు కట్టడములకు ...	లేదు
2 సం॥ల పైబడి 5 సం॥ల లోపు...	5%
5 సం॥ల పైబడి 10 సం॥ల లోపు...	10%
10 సం॥ల పైబడి 15 సం॥ల లోపు...	15%
15 సం॥ల పైబడి 25 సం॥ల లోపు...	25%
25 సం॥ల పైబడి 35 సం॥ల లోపు...	30%
35 సం॥ల పైబడి 50 సం॥ల లోపు...	40%
50 సం॥ల పైబడిన కట్టడములకు...	50%

2. సంవత్సరపు అద్దె విలువపై విధించు కట్టడములకు ప్రభుత్వమువారి ఉత్తరువు Ms No: 41 M. A, D 25-1-68 రూలు 9 ననుసరించి సదరు కట్టడములమీద నిర్ణయించిన సంవత్సర అద్దె విలువనుండి 10% తగ్గింపులు (డిప్రిషియేషను) ఇవ్వబడును.

భీమవరం
9—9—1972

(సం) కె. హనుమంతరావు,
మున్సిపల్ కమీషనరు.

దక్షిణ రైల్వే లోకో రన్నింగ్ సిబ్బందిలో నలుగురి అరెస్టు

దేశరక్షణ నిబంధనల కింద

మద్రాసు, సెప్టెంబర్ 10— దక్షిణ రైల్వే లోకో రన్నింగ్ సిబ్బందిలో నలుగురు వ్యక్తులను దేశ రక్షణ నిబంధనల కింద మొన్న ఇక్కడ నిర్బంధంలోకి తీసుకున్నారు.

తిరుచ్చి డివిజన్‌లో మ్యుగ్గురిని, పైనూర్ డివిజన్‌లో ఒకరిని అరెస్టు చేసినట్టు దక్షిణ రైల్వే ప్రజా సంబంధాల ప్రధానాధికారి వెల్లడించారు.

దీనితో అరెస్టయిన వారి సంఖ్య ఆరుకు పెరిగింది.

త్వరలో ఇరువురు సైనికాధికారులచే ఉద్యోగ విరమణ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10— ఇరువురు సైనికాధికారులు, పశ్చిమ కమాండ్ ప్రధానాధికారి లెఫ్టినెంట్ జనరల్ కాండెత్, తూర్పు కమాండ్ ప్రధానాధికారి లెఫ్టినెంట్ జనరల్ అరోరా 56 సంవత్సరాల వయస్సు వచ్చినందువల్ల కొద్ది మాసాలలో ఉద్యోగ విరమణ చేస్తారు.

కాండెత్‌కు అక్టోబర్ 23 నాటికి 56 సంవత్సరాలు నిండుతాయి. అరోరాకు 1973 ఫిబ్రవరికి 56 ఎక్కనుండుతాయి.

ఉద్యోగ విరమణ చేయవచ్చునని ఈ ఇరువురు అధికారులకు ప్రభుత్వం తెలియచేసినట్టు తెలుస్తున్నది.

మొక్క పెరుగుదలను క్రమపరచు సైకోసెల్★

45% వరకు ఎక్కువ ప్రత్తి పంట పీలగును

పరీక్షలు మరియు పొలములోని శోధనలు దీనిని నిరూపించినవి: సైకోసెల్ పంట దిగుబడిని 45% వరకు అధికము చేసినది. ఎందుచేతనంటే ప్రత్తికాయల పెరుగుదలను అత్యధికం చేసి, అనవసరమైన ఆకులను అతిశయముగా పుంచుటుంది. అధిక లాభాలసుకోరి ఎక్కువ ప్రత్తిని పండించువాడు అందు మొక్క పెరుగుదలను క్రమపరచే సైకోసెల్ వాడినందుకు యిది ఋజువు.

సయనమిడ్ ప్రపంచ మంతటా వ్యవసాయ రంగానికి సేవచేస్తుంది.

వ్యవసాయ విభాగము
సయనమిడ్ ఇండియా లిమిటెడ్,
పోస్టుబాక్స్ నెం. 9109, బొంబాయి-25.
★ అమెరికన్ సయనమిడ్ కంపెనీవారి రిజిస్టర్డు బ్రేడ్ మార్కు.

వర్గీకృత ప్రకటనలు

పుస్తకములు

గ్రామ కరణం అండ్ మునసబు పరీక్ష పుస్తకములకు:— బాలేపల్లి నాగభూషణరావు, అరండల్‌పేట-6 వ లైను (ఆంధ్రా బ్యాంక్ వద్ద) గుంటూరు-2 అని వ్రాయవలెను.

ప్రకటన

ది ఖమ్మం కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్, ఖమ్మం

ది ఖమ్మం కో ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీవారి ఆయిలు మిల్లు (ఎక్స్‌పెల్లర్, డికార్టికేటర్) మొత్తంగా కాని అనగా ఎక్స్‌పెల్లర్, డికార్టికేటర్ కలిపి లేక విడివిడిగా కాని మరియు దీనికి సంబంధించిన గోదాములు ఒక సంవత్సరమునకు అద్దెకు ఇచ్చుటకుగాను నిర్ణయించనైనది. కావలసినవారి నుండి ఈ సంఘ కార్యదర్శిగారి చే ది. 22-9-72 సాయంత్రము 4-00 గంటల వరకు సీల్డు టెండర్లు తీసికొనబడును. టెండరు ఆదేరోజు సాయంకాలము 5-00 గంటలకు సంఘ అధ్యక్షులవారి సమక్షములో సొసైటీ కార్యాలయం (గాంధి చౌక్)లో తెరవబడును.

డికార్టికేటర్ గంటకు 100 వేరుశనగ కాయ బస్తాలు (35 కే. జీ.) అను శక్తి గలది. ఎక్స్‌పెల్లర్ గంటకు 20 నుండి 25 బస్తాలు పప్పును నూనెగా మార్చగలదు.

మిగతా అన్ని వివరములు సొసైటీ కార్యదర్శిగారినుండి తెలిసికొనవచ్చును.

ఏ టెండరుగాని, అన్ని టెండర్లుగాని, పూర్తిగాకాని, పాక్షికంగా కాని విరాకరించుటకుగాని ఆమోదించుటకుగాని సంఘము వారికి హక్కు కలదు.

(సం) ఎస్. వి. సత్యనారాయణరావు,
తేది: 8-9-72. సెక్రటరీ.

దావా సమను

మ॥రా॥శ్రీ కొత్తగూడెం డి॥మున్సబుకోర్టులో

దావా నెం. 48/72 ఇ.

నేట్ బ్యాంకు హైదరాబాదు కొత్తగూడెం బ్రాంచి } వాది

మరియు

కొమ్మినేని నాగభూషణం వగైరాలు — ప్రతివాదులు.

TO

(1) కొమ్మినేని నాగభూషణం S/o తెలియదు. వయస్సు (63 సం॥) R/o బంగారుబాలు గ్రామం, పాల్వంచ పోస్టు, కొత్తగూడెం తాలూకా, ఖమ్మం జిల్లా.

(2) కొమ్మనేని వెంకటేశ్వరరావు S/o నాగభూషణం, వయస్సు (45) R/o బంగారుబాలు గ్రామం, పాల్వంచ పోస్టు, కొత్తగూడెం తాలూకా, ఖమ్మం జిల్లా.

(3) సూరపనేని నాగేశ్వరరావు S/o వెంకట సుబ్బయ్య, వయస్సు (36) R/o బంగారుబాలు గ్రామం, పాల్వంచ పోస్టు, కొత్తగూడెం తాలూకా, ఖమ్మం జిల్లా.

ప్రతివాదులకు

వాది రూ. 3,320-06 పై రాబట్టుటకు గాను మీపైన దావా వేసియున్నాడు, సదరు దావాలో మీరు హాజరగుటకు నోటీసు నిమిత్తం 1972 సం॥ సెప్టెంబరు నెల (30) తేదీ వాయిదా చేశారు. సదరు తేది ఉదయం 10-30 గంటలకు మీరు గాని, మీ తరపున వకీలు ద్వారాగాని హాజరై అభేషణలు తెలుపుకొనని యెడల మీ పరోక్షమందు విచారణచేసి తీర్మానింపబడునని యిందుమూలకముగా మీరు తెలుసుకొనవలెను.

(సం॥) బొల్లేపల్లి లక్ష్మీనారాయణ,
B. A. L. L. B
వాది తరపు అడ్వొకేటు,
కొత్తగూడెం కాలరీస్ పోస్టు,
ఖమ్మం జిల్లా.

వికాశవాణి

మంగళవారం, సెప్టెంబర్ 12

విజయవాడ

ఉ॥ 7-15 లలిత విన్యాసం. 7-30 వార్తలు ఫుటం. 7-45 సంగీత శిక్షణ. 8-20 అరవిల్లి రాల సత్యనారాయణమూర్తి: వయోలిన్. మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు. 12-05 అరిపిరాల సత్యనారాయణమూర్తి: వయోలిన్. 12-40 హైదరాబాద్ వార్త. 1-30 పనిలేనివాడి—స్త్రీల కార్యక్రమం. 2-10 పర్ హైమ్నాల్స్. సా॥ 5-30 హైదరాబాద్ వార్త. 6-20 పురాణ కాలక్షేపం. 6-30 కల్పలత. 6-50 కబుర్లు. 7-15 పంటనీపలు. 7-45 యువభారతి (ఆంగ్లం) 9-15 స్పాట్ రైడ్. 9-30 నేషనల్ ప్రోగ్రాం ఆఫ్ డిస్కషన్. 10-00 కొంతసేపు కడలికార—సంగీత రూపకం.

హైదరాబాద్—ఎ

ఉ॥ 7-15 బొంతలపల్లి ఎం. శివరాములు నాదస్వరం. (తిరిగి సాయంత్రం 5-30లకు). 7-45 ఈ పాట నేర్చుకుందాం. 8-20 విజయవాడవార్త. మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు. 12-05 గానసుధ. 12-20 హిందీ పాఠం. 12-40 మనరోజూబ—సంభాషణ, ఉత్తరాలు—జవాబులు. 1-10 చిత్రగీతం. 1-30 విజయవాడ వార్త. 2-10 పర్ హైమ్నాల్స్. సా॥ 6-30 గ్రామస్థులు. 7-15 లలిత సంగీతం. 8-00 చిత్తగింపవలసిన. 8-15 చిత్రసీమ. 8-30 శాస్త్రీయ కచేరి. 8-45 నాగరాజు—మూకరం. 9-15 గీతధారణ. 9-30 నేషనల్ ప్రోగ్రాం ఆఫ్ న్యూస్. 10-00 విజయవాడ వార్త.

హైదరాబాద్—బి

ఉ॥ 7-05 లలిత సంగీతం. 7-50 విద్యార్థిలోకం. 8-10 హిందీపాని సంగీతం. 9-00 చందా హాస్పిటల్: సారంగ. మ॥ 2-00 శాస్త్రీయ సంగీత. 2-30 స్త్రీలకు (హిందీ) సా॥ 5-30 హిందీపాని సంగీతం. 6-10 రంగులతెర—కదంబ కార్యక్రమం 7-05 కర్ణాణక సంగీతం. 7-20 దాక్యుమెంటరీ రూపకం. 8-25 శాస్త్రీయసంగీత. 9-30 చందా హాస్పిటల్: సారంగ. 9-45 వైరంగ్.

మద్రాస్—ఎ

ఉ॥ 6-04 తుదిప్పాడల్‌గళ్. 6-35 బెంబై వైద్యనాథ భాగవతార్. 7-25 ఎల్. కృష్ణన్. 7-45 కీర్తనలు గోటంబరాజన్: గాత్రం. 9-04 చిత్రగానం. మ॥ 12-04 ఎం. భవాని: గాత్రం. 12-50 ఎస్. మారి యప్పన్. 1-04 శ్రీలత. 1-30 చిత్రగానం. 2-10 వార్తగోష్ఠి. 2-30 ఎం. భవాని: గాత్రం. 3-04 టి. ఎస్. కాదుకోటి: వాద్యగానం. సా॥ 5-04 టి. వి. పద్మ. వీణ. 6-20 హిందీలెటెలిగ్. 6-30 రూపకం. 6-45 చిత్రగానం. 7-30 వ్యవసాయదారులకు. 8-04 రాగం. తానం. పల్లవి. 8-45 టాక్. 9-15 టి. ఎ చెట్టి. 9-30 నాదర 10-30 హిందూస్థానీ సంగీతం: బసవరాజ్ గురు: గాత్రం.

మద్రాస్—బి

ఉ॥ 6-55 మంగళధ్వని 7-25 యూనివర్సిటీ ఆఫ్ ది ఎయిర్ 7-45. ఇర్రెగ్యులం మ॥ 12-50 మద్రాస్ వార్త. 1-04 వెస్ట్రన్ మ్యూజిక్ సా॥ 5-30 వెస్ట్రన్ మ్యూజిక్ 6-30 ప్రసంగం. తానపు గేయాలు 7-15 ఇలయరాజా 8-15 రేడియో న్యూస్‌రీల్ 8-25 వెస్ట్రన్‌మ్యూజిక్ 9-15 స్పాట్‌రైడ్ 9-30 ఆల్ ఇండియా కార్యక్రమం. 10-00 పాశ్చాత్య సంగీతం.

కంబోడియాలో బస్ ప్రమాదం

50 మంది మరణం

నాంపెన్, సెప్టెంబర్ 10— ఇక్కడికి ఆరు కిలోమీటర్ల దూరంలో ఒక బస్ లోయలోకి పడి, ఒక సరస్సులో పడిపోగా 50 మంది మరణించారు.

ప్రదర్శకులపై బాష్పవాయు ప్రయోగం

ఢిల్లీలో కరోల్‌బాగ్ వద్ద

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10— హరిజన విద్యార్థిని మురార్ ప్రేమలతరాణా మృతిపై న్యాయవిచారణ జరిపించాలని కోరుతూ సోమవారం ఢిల్లీలోని కరోల్‌బాగ్ వద్ద ఆధిక్య ప్రదర్శనలు జరిపిన ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు బాష్పవాయువును ప్రయోగించారు. మృతి చెందిన హరిజన విద్యార్థిని పరం దక్షిణ ఢిల్లీలోని పాలంలో ఆరుగురు దుండగులతో పట్టుబడి మంగళవారంనాడు కనుగొన్నారు.

ప్రదర్శకులు అయిదు ఢిల్లీ ఆర్.టి.సి. బస్సులను నిప్పుపెట్టినట్లు పోలీసుఅధికారులు తెలిపారు. ప్రదర్శకులు కరోల్‌బాగ్‌లోని ఒక పోలీసు పోస్టుపై రాళ్లు విసిరినట్లు తెలుస్తున్నది.

సెప్టెంబర్ ఎనిమిదవ తేదీ మధ్యాహ్నం ఒంటిగంటనుండి తన కుటుంబ, రెండు వారాల క్రితం హత్యకు గురయిన విద్యార్థిని పరం తల్లిదండ్రులు జరిపిన ప్రదర్శనలు ఇప్పటికీ కొనసాగుతున్నాయి. పోలీసులు బాష్పవాయువును ప్రయోగించి, ప్రదర్శకులను చెదరగొట్టినట్లు సంగీతారామ్ తెలిపారు.

సినిమా ప్రకటనలు - తప్పక చూడండి!

విజయవాడ—శ్రీ మారుతిలో
రాజమండ్రి — మినర్వాలో
పెత్తందార్లు
రామారావు, సావిత్రి

కృష్ణా చిత్రం సమర్పించు జయప్రద పిక్చర్స్
8 పండంటి కాపురం
జి. హనుమంతరాయ
కృష్ణస్థి దర్శకత్వం - సంగీతం
పూర్ణోదయ

81 వ రోజు
ఉషశ్రీ వారి
మానవుడు - దానవుడు
శోభన్‌బాబు, శారద

శ్రీ సారథీ స్టూడియోస్ వారి
ఆత్మీయులు
నాగేశ్వరరావు, వాణిశ్రీ

సుబ్రహ్మణ్య అర్థ పిక్చర్స్
విరాట దంపతులు
దర్శకత్వం: కె. హేమాంబరధరరావు

మనిషి మంచిగున్నాడు!
సరసమాడేను! తప్పా?
బలమున్నవాడికే ఆటది!
గెల్చినవాడిదే రాజ్యం!
అదే నీతికదరా బిడ్డా!!
తప్పక చూడండి!
నౌభాగ్య సకళా చిత్ర
శేషాచల వేంకటేశ్వర
నిర్మాత: డి. రామారావు
భాగ్య-వల్లకనుగుం: షహీద్‌లాల్
LAKSHMI
లక్ష్మీ ఫిలింస్

పతకమూరి సుబ్బారాయుడు సమర్పించు
భామామూవీస్
కన్నతల్లి
"నిన్నరాత్రి నిన్నుజూసి! కల్లోనా విల్లా- అది నిజమైనది చూసుకోవే తెల్లారేకల్లా"
కె. వి. మహదేవన్ మధురసంగీతవాహిని!
అందరినీ విశాద పరిచే ఆనందవాహిని
నిర్మాతలు: డి. వివేకానందరెడ్డి, ఆర్. సీతారామరాజు
దర్శకత్వం: టి. మాధవరావు
సంగీతం: కె. వి. మహదేవన్
Geetha
LAKSHMI
లక్ష్మీ ఫిలింస్

ప్రభో! ఇస్పేటు రాజా! నామీద దయరాదా ఇకనైనా నన్ను బయట వెయ్యరాదా ఆటకే రాణీయమ్మ హారతి చెల్లిస్తా జోకరు బొమ్మా నీకు జోహారులు చేస్తా పేకాటలో రామదాసు పేరు మోగిపోవాలి!
డబ్లియన్ ప్రొడక్షన్స్
అబ్బాయిగారు అమ్మాయిగారు
దర్శకత్వం: వి. రామచంద్రరావు
కథ: డి. బి. నారాయణ
సంగీతం: కె. వి. మహదేవన్
GEETHA
VEEKAY
శ్రీ ఫిలింస్

13వ తేదీ రాత్రి 9-30 గంటలకు వివిధభారతి విజయవాడ 'బి' కేంద్రంలో కృష్ణ, వాణిశ్రీల వ్యాఖ్యానంతో "అబ్బాయిగారు — అమ్మాయిగారు" ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి.

అల్లరి బావగా-
అనురాగమూర్తియైన భర్తగా-
బాధ్యతగల ఇన్‌స్పెక్టర్‌గా-
మోసగాళ్ల పాలిట యమదూతగా-
హీరో కృష్ణ మరపురాని నటన గల చిత్రం!!!
శక్తి మూవీస్
ఇన్‌స్పెక్టర్ భార్య
కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, పాటలు: ఎం. త్రిలోకచందర్ M.A.
సంగీతం: కె. వి. మహదేవన్
అనువాదం: తారకరామ, పి. ఓబుల్‌రెడ్డి, వాణిశ్రీ, కైజూ, శ్రీరామారావు
THACHASANA

90 వ రోజు
రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్
దత్తపుత్రుడు
LAKSHMI

చేనేత కార్మికులకు తగ్గింపు ధరలకు నూలు సరఫరా

కేంద్రం నిర్ణయాన్ని అమలు పరచాలని కార్మిక నాయకుని విజ్ఞప్తి

విజయవాడ, సెప్టెంబరు 10— చేనేత పరిశ్రమకు 60వ నంబరు, అంతకు పైబడిన నంబర్ల నూలును ఆగస్టు నెలనుంచి తగ్గింపు ధరలకు సరఫరా చేయనున్నట్టు కేంద్ర ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఇంతవరకు ఎక్కడ నుంచీ అమలుకాకపోవడంతో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మికుల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ ఎన్. ఎల్లప్పయ్య ఒక ప్రకటనలో విచారం వ్యక్తపరచారు.

పైగా ఆగస్టు మొదటి తేదీనుంచి ప్రత్తి ధరలు పెరిగాయని అయిన అన్నారు.

సహకార సంఘాలకు 15 శాతం నూలు తగ్గింపు ధరకు సప్లయి చేయనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. అదికూడా అమలులో లేదని ఆయన అన్నారు.

కేంద్ర ప్రభుత్వం నూలును తగ్గింపు ధరలకు చేనేత కార్మికులకు సరఫరా చేయాలని, ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఆచరణలో పెట్టాలని ఆయన కోరారు.



విజయవాడ టూరిస్ట్ లయన్స్ క్లబ్ కార్యదర్శి శ్రీ వె. సామిత్రి

నాటకాలలో వేషాలు వేస్తే ధైర్యసాహసాలు అలవడతాయి

విజయవాడ సభలో ఆంధ్ర యూనివర్శిటీ స్టేజి డైరెక్టర్ ఉద్ఘాటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబర్10—నాటకాలలో వేషాలువేయడం వ్యాసకానికే నయినా మనిషికి ధైర్య సాహసాలు అలవడతాయని ఆంధ్ర యూనివర్శిటీ స్టేజ్ డైరెక్టర్ శ్రీ వె. వెంకటేశ్వరరావు చెన్నై సాయంత్రం ఇక్కడ లయోలా కళాశాల నాటక సంఘానికి ప్రారంభోత్సవంచేస్తూ పేర్కొన్నారు.

నాటకాలలో వేషాలు వేసినంతమాత్రాన చెడిపోతారనే భ్రమ మాత్రమేనని వేషాలు వేయడంవల్ల జీవితమార్గం తెలుస్తుందని, మాట్లాడే తీరులో క్రమం ఏర్పడుతుందని ఎదుటి వారి వాదనలను ఎదుర్కొనే శక్తి ఏర్పడగలదని అన్నారు.

చిన్నతనంలో కళాశాలలో చదువుకున్నప్పుడు అదే నాటకాలలోని అనేక సమస్యలను దుమ్మండు జీవితంలో ఎదురైనప్పుడు ధైర్యంతో ఎదుర్కొనే అవకాశం కలుగునని అయన పేర్కొన్నారు.

సమావేశానికి డ్రమాటిక్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ వి. నారాయణరావు అధ్యక్షత వహించారు.

శ్రీ ఎం. సి. దాస్ శ్రీ సి. సుబ్బరామయ్య ముఖ్యఅతిథిని పరిచయంచేస్తూ శ్రీ వెంకటేశ్వరరావు మూర్తీభవించిన కళామూర్తియని "త్రివేణి" నాటకం తెలుగు జాతికి వన్నె తెచ్చింది అన్నారు. ఆయన నటన ప్రతి వారిని మంత్రి ముగ్ధులను చేస్తాయని పేర్కొన్నారు.

కార్యదర్శి శ్రీ పి. తేజోమూర్తి వందన సమర్పణ చేశారు.

లయన్సు క్లబ్బు ఆధ్వర్యాన ఆరోగ్యవారం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబర్ 10—విజయవాడ పట్టణ లయన్సుక్లబ్ ఆధ్వర్యాన ఈనెల రెండవ తేదీనుంచి నిన్నటివరకు ఆరోగ్య వారాన్ని నిర్వహించబడినది.

నేటి సాయంత్రం హోటల్ దుర్గాభవన్‌లో జరిగిన సభకు లయన్సుక్లబ్ అధ్యక్షులు శ్రీ జి ధర్మారావు అధ్యక్షత వహించారు.

పిల్లల పెంపకంలో తల్లుల బాధ్యత అనే విషయంపై డాక్టర్ సరోజినీ రామారావు పసిపాపల ఆహార విషయములపై డాక్టర్ నిహెచ్. సుధాకరరావు. పిల్లల సంక్షేమంపై డాక్టర్ శ్రీ కె. సాంబశివరావు, 'గుండెజబ్బులు' అనే విషయంపై డాక్టర్ వి. మధుసూదనరావు ప్రభృతులు ప్రసంగించారు.

కార్యదర్శి శ్రీ గొట్టిపాటి మురళీమోహన్ వందన సమర్పణ చేశారు.

ఎలక్ట్రికల్ కంట్రాక్టర్ల సంఘం

విజయవాడ, సెప్టెంబర్ 10—ది రైసెన్సుడు ఎలక్ట్రికల్ కంట్రాక్టర్సు అసోసియేషన్ సర్వసభ్య సమావేశం శ్రీ వి. రామానుజయ్య అధ్యక్షతన ఇక్కడ జరిగింది. ఈ దిగువ తీర్మానాలను ఏకగ్రీవంగా ఆమోదించారు.

ది రైసెన్సుడు ఎలక్ట్రికల్ కంట్రాక్టర్సు అను పేరిన సంఘాన్ని స్థాపించి రిజిష్టరు చేయించి, సంఘ అభివృద్ధికి పాటుపడుటకు తీర్మానించారు.

సంఘ నియమాలను విధులను వ్రాసి రిజిష్టరు చేయించవలసినదిగా శ్రీ వి. రామానుజయ్య, శ్రీ యస్. వి. సుబ్బయ్య ప్రభృతులకు అధికారమిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు, ఎలక్ట్రికల్ కంట్రాక్టర్సుకు పైసెన్సింగ్ విధానాన్ని అమలుపరచుటకు తగు చర్య గైకొన్నందుకు అభినందిస్తు తీర్మానించారు.

ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టర్ వి.పబ్లు.డి. రూల్సును, ఎలక్ట్రిసిటీ డోర్డు అనుసరించుటకు సవరణలు సంప్రదించుకొని ఎ. పి. సి. తరగతులను అమలు జరపవలసినదిగా కోరుట

ఈ దిగువ కార్య నిర్వహక వర్గాన్ని ఎన్నుకొన్నది.

అధ్యక్షులు: శ్రీ వి. రామానుజయ్య. కార్యదర్శి: శ్రీ ఎస్ వి. సుబ్బయ్య. సహాయ కార్యదర్శి: శ్రీ టి. సత్యనారాయణమూర్తి.

పారాబిసునకు సన్మానం

విజయవాడ, సెప్టెంబర్ 10— విజయవాడ కొత్తనగరంలో గత నెలరోజుల నుంచి శ్రీ రావకొండ బ్రహ్మోత్తమశాస్త్రి "శివ పురాణం" చెప్పిన సందర్భంలో ఆయనకు ఘనంగా సన్మానించి, 1116 రూపాయల నగదు, పూలదండ్రాలను ఇచ్చి, సత్కరించారు.

సన్మాన సభకు శ్రీ కొంకిపర్తి నాగిశెట్టి షణరావు అధ్యక్షతవహించారు.

బందరు సముద్రతీర గ్రామాల శోచనీయస్థితి

గంజి కేంద్రాలు తెరవాలని సర్పంచ్‌ల విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

బందరు, సెప్టెంబరు 10— బందరు సముద్ర తీర గ్రామాలలో గంజి కేంద్రాలు ప్రారంభించకపోతే అనర్థాలు సంభవిస్తాయని పారిగ్రామికులు ఆకలి చావులకు గురి కాగలరని సర్పంచ్‌లు తమ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

దుర్భిక్షానికి గురియైన గ్రామాల పరిస్థితి సర్పంచ్‌ల పిటిషనులను స్వీకరించి వారి గోడును స్వయంగా వినేందుకు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పండుల వెంకట కృష్ణారావు విచ్చేసిన సందర్భంగా బందరు పంచాయితీ సమితి కార్యాలయంలో జరిగిన సభకు సమితి అధ్యక్షుడు శ్రీ బూరగడ్డ వాయునందనరావు అధ్యక్షత వహించగా తమసమితిలో 50 వేలఎకరాలు సాగుకావలసి వుండే 37వేల ఎకరాలు సాగును ప్రారంభించడం జరిగినదని, వర్షాభావం చేత నాలుగు మాడిపోయినదని అన్నారు. మామిళ్ళ కొరకు కాల్వక్రింద సాగుచేసే రైతులకు తిండికి బదులుగా యమ యాతన పడుతున్నారని, గిరాకిబట్టి, పోలీటిక్సు, పర్లెతుమ్మలపాలెం, కోన గ్రామాలలో త్రాగడానికి నీరుకూడా లభించడం లేదని, చాకరపర్రు విద్యుండిపోలు ప్రతి గ్రామంలో తెరవాలని శ్రీ వాయునందనరావు మంత్రిని కోరారు.

కోన సర్పంచ్ శ్రీ భాగిరెడ్డి మాట్లాడుతూ యులు ప్రసంగిస్తూ సముద్రతీర గ్రామాలలో గంజి కేంద్రాలు తక్షణం తెరవకపోతే ఆకలి చావులు తప్పవని-హెచ్చరించారు.

ఈసనసభ్యుడు శ్రీ విన్నెంటి ఎమిశ్వేశ్వరరావు మాట్లాడుతూ కోనమంచి చినగొల్లపాలెం మధ్యలో వున్న 25 గ్రామాలకు త్రాగడానికిమంచినీరు లభించక ఆప్రాంతం ప్రజలు అనాదినుంచి అనేక బాధలు పడుతున్నారని, బందరు తాలూకా పొలాలు కృష్ణానదికి 70 మైళ్ళ దూరంలో వుండడం వల్ల పొలాలకు జలాలు లేక వంటలు ఎండక చనిపోయినట్లుగా మారాయని, ప్రభుత్వం బందరు తాలూకా రైతులను ఈ తరుణంలో రక్షించకపోతే రైతులు శాశ్వతంగా తలఎత్తలేరని కోరారు.

ఈసనసభ్యుడు శ్రీ పెదకింగు లక్ష్మణరావు ప్రసంగిస్తూ బందరు తాలూకాను క్షామనివారణ ప్రదేశ గ్రామాల జాబితాలో చేర్చాలని కోరారు. రైతులకు తక్కావీ ఋణాలు తక్షణ ఇవ్వాలని, ఇచ్చిన ఋణాలను దీర్ఘకాలం గడువు మంజూరుచేయాలని, కరవు నివారణ నిధులతో శాశ్వత పథకంగా పంట కాల్వలు బాగుచేయించాలని కోరారు.

ఈసనసమితి సభ్యుడు శ్రీ గుంటూరు బాపనయ్య ప్రసంగిస్తూ గ్రామాలు సరిపోను ధాన్యం మిగిల్చి, మిగిలిన ధాన్యం మాత్రం ప్రొక్యూర్ చేయాలని కోరారు. మిల్లర్లవద్ద 60 శాతం ధాన్యం ఆహారసంక్షేమనిధిని పుంటూ మిగిలిన 40 శాతం తమ ఇష్టం వచ్చినట్టు అమ్ముకోవని ప్రభుత్వం పర్మిట్లు ఇవ్వడంవల్ల బియ్యం ధర పెరిగినదని, ప్రభుత్వం ఈ విషయంలో తనకు రానుగా ఆత్మహత్య చేసుకొంటున్నదని ఆరోపించారు.

శ్రీ మండలి వెంకట కృష్ణారావు ప్రసంగం

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు సర్పంచ్‌లు సమర్పించిన నివేదికలు స్వీకరించి వారికి సమాధానంగా ప్రసంగిస్తూ రైతు సమస్యలు శాశ్వత ప్రాతిపదికపై అక్కడికక్కడే పరిష్కరించేతప్ప సమస్యలు పరిష్కారం కావని చెప్పారు.

రైతు సమస్యలు పచ్చే ఆగస్టు 15లోపు పూర్తిగా పరిష్కారం అయ్యేట్టు ప్రభుత్వం ఒక పథకాన్ని రూపొందిస్తున్నదని అయన వెల్లడించారు.

రైతులకు ఎదురులు సకాలంలో సక్రమంగా అందడంలేదనే ఫిర్యాదులు సర్వత్రా వినవస్తున్నాయని, దాని పరిష్కారానికి పెట్ట ప్రాంతం ఎదురులను దెల్టా ప్రాంతాల వారికిచ్చి, వర్షాలు పడిన తర్వాత పెట్ట ప్రాంతాలకు ఇస్తే తక్షణ సమస్య పరిష్కారం కాగలదని సూచించారు. పశ్చిమ కృష్ణాజిల్లా దుర్భిక్ష ప్రాంతానికి గురియై ప్రజలు ఎడారని అనాట్లు పడుతున్నారని, వారి నిత్యజీవితం హృదయ విదారకంగా వున్నదని మంత్రి చెప్పారు.

ప్రతి గ్రామంలోను క్రాష్ ప్రోగ్రాములు చేపట్టాలని, నిధులవున్న పంచాయతీలు తక్షణ రక్షణ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. సముద్ర ప్రాంత గ్రామాలలో చౌకధర దియ్యం డిపోలు నెలకొల్పవున్నామని మంత్రి చెప్పారు. డెలాంట్ ప్రాంతాల భూములకు నీటి సప్లయి చేయడమేగాక తర్వువ కాలంలో పండెని తన్నాలను కూడా ఇవ్వడం జరుగుతుందని శ్రీ పండరి వెంకట కృష్ణారావు హామీ ఇచ్చారు. శ్రీ పెద్ద విరయ్య ప్రసంగిస్తూ బందరులో పరిశ్రమలు నెలకొల్పితే పేద ప్రజలకు ఉపాధి లభ్యంకాగలదని మంత్రిని కోరారు.

'దుర్భిక్ష స్థితికి భయోత్పాతం'

శ్రీ వేణుగోపాలరెడ్డి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కాళహస్తి, సెప్టెంబరు 10— చిత్తూరు జిల్లా కర్షక సమాజ్ అధ్యక్షులు, సత్యవేడు సమితి అధ్యక్షులు శ్రీ ఈశ్వరవాక వేణుగోపాలరెడ్డి ఈ కింది విధంగా తెలియచేశారు:

"ఈ సంవత్సరం వర్షం లేనందున దాపులు, చెరువులు నీళ్ళులేక ఎండిపోయాయి. త్రాగే నీరు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. పొలాలలో వేసిన శనగ, జొన్న, రాగి, కందులు, నువ్వు మొదలయిన పైర్లు తీవ్రమైన అనావృష్టిచేత వాడిపోయి రైతులకు కొల్లకొలది నష్టం సంభవించినది.

రైతులు విసుర్చాహులై పశుసంపోషణ జరపడం ఎలా. చేసిన అప్పులను తీర్చడం ఎలా అని భయభ్రాంతులై దీసులై పోతున్నారు.

పశువులకు మేతలేక కసువులేక, నీళ్ళు లేక బక్కచిక్కిపోతున్నాయి.

వ్యవసాయం కూలీలు పనులులేక కూలి పనులు దొరకక అధిక ధరలతో తిండిగింజలను కొనడానికి శక్తిలేక అల్లాడి పోతున్నారు.

కడచిన శతాబ్దిగా ఎప్పుడూ ఇటువంటి తీవ్రమైన దుర్భిక్షాన్ని కని విని ఎరుగలేదని పెద్దలు అంటున్నారు.

మిరపకాయ నుంచి శనగలను రిగ్గులను వెంటనే రప్పించి కనీసం సమితి ప్రాంతానికి ఒక రిగ్గును, శనగాన్ని పంచి దాపులను త్రవ్వించి త్రాగు నీటి వసతులను వెంటనే కలుగచేయవలసి వున్నది.

ప్రతి పంచాయతి ప్రాంతంలో గంజి కేంద్రాన్ని ఏర్పాటుచేయవలెనని కోరుతున్నాను".

సూళ్ళూరుపేట సమితిలో నీటి ఎద్దడి

సూళ్ళూరుపేట, సెప్టెంబరు 10— పంచాయతీ సర్పంచ్ శ్రీ టి. ఎస్. గణపతి ఈ కింది విధంగా తెలియజేశారు:

"కారి జాత, పాపలమిట్ట గోపాల్‌రెడ్డి పాలెం, సూళ్ళూరు, సర్వారెడ్డి కండ్రిగ, సంతనమాడి, మినపలమాడి, శ్రీధరమల్లి లొగరామాడి మీజూరు, కారికాడు, ఏలుకాడు గ్రామాలలో 50 పుట్లు మొలగొలుకల విత్తనాల నాటమనులు పీడిని పూర్తిగా ఎండిపోయాయి.

ఈ గ్రామాలలో నెకాక, తాలూకా మొత్తం మీద అనేక గ్రామాలలో ఇదే విధంగా నాట్లు ఎండిపోయాయి.

గిద్దలూరు తాలూకా

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

గిద్దలూరు, సెప్టెంబరు 10—ప్రకాశంజిల్లా గిద్దలూరు తాలూకాలో భయంకరమైన పరిస్థితులు ఏర్పడినాయి. గిద్దలూరు తాలూకా మొదటి నుంచి సరయిన నీటివసతులు లేక కేవలంవర్షాధారమే ఆధారపడుతున్న ప్రాంతం. గత సంవత్సరం ఇదుం ప్రకటించిన వచ్చినట్టు అమ్ముకోవని ప్రభుత్వం పర్మిట్లు ఇవ్వడంవల్ల బియ్యం ధర పెరిగినదని, ప్రభుత్వం ఈ విషయంలో తనకు రానుగా ఆత్మహత్య చేసుకొంటున్నదని ఆరోపించారు.

ఇటీవల ప్రజలు తినడానికి తిండిలేక పోవడంవలన దారిదోపిడ్లు జరుగుతున్నాయి. నాలుగు రోజులక్రింద ఇక్కడకు మూడు మైళ్ళ దూరాన తిమ్మాపురం గ్రామంవద్ద ప్రధాన సదుయాన ధాన్యాన్ని తీసుకుపోతున్న ఎడ్లబండిని దోచుకొన్నారు. తంబళ్ళపల్లెవద్ద ఇట్టి సంఘటనే జరిగినది. కొమరవోలు సమీపాన లారీని కొందరు దుండగులు అటకాయించి కొంత ధాన్యాన్ని దోచుకొన్నారు.

అయిదవ తేదీ రాత్రి కొమరవోలు సమీపాన రక్షక భటుల సహాయంతో వెళ్ళే లారీని దోపిడి ముఠా అటకాయించి దౌర్జన్యం చేశారు. ముఠాలో దాదాపు పందమంది వున్నారు. రక్షక భటులు చెప్పినా వినక వారిపై దౌర్జన్యం చేయగా ఇరుపక్షాలకు జరిగిన సంఘర్షణలో దోపిడి ముఠాలో ఒక వ్యక్తి పోలీసువారి కాల్పులకు మరణించడం సంభవించినది.

ప్రభుత్వం ఈ అరాచక పరిస్థితులను గమనించి ప్రజలకు గంజి కేంద్రాలు ద్వారా, అప్పులివ్వడం ద్వారా, చౌక డిపోల ద్వారా ధాన్యాన్ని సరఫరా చేయడంవంటి పరిస్థితులను కల్పించవలెనని, వెంటనే కరవు పనులను ప్రారంభించవలెనని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

కడపలో నాయకులతో ప్రధాని చర్చలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కడప, సెప్టెంబర్ 8— ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఎర్రగుంట్ల ఇతర దుర్భిక్ష ప్రాంతాలు సందర్శించి విమానాశ్రయం వద్దకు తిరిగి వచ్చిన తరువాత విమానం ఎక్కిబోయేముందు శాసనసభ్యులు, పార్లమెంటు సభ్యులు, ఇతర నాయకులతో జిల్లాలోని దుర్భిక్ష పరిస్థితులను గురించి చర్చలు జరిపారు.

పత్రికా విలేకరులను అనుమతింపలేదు.

ఈశ్వర రెడ్డి మెమొరాండం

పార్లమెంటు సభ్యులు శ్రీ వై. ఈశ్వర రెడ్డి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధికి దుర్భిక్ష పరిస్థితులను గురించి వివరిస్తూ ఒక మెమొరాండం సమర్పించారు.

ప్రజలు దుర్భిక్ష పరిస్థితులకు తట్టుకొనలేక పోతున్నారని, అవసరమైన సహాయం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నారని అయన పేర్కొన్నారు.

ప్రజలకు సత్వర సహాయం కల్పించడంలో తీవ్రమైన కృషి ఇంతవరకు జరగలేదని అయన అన్నారు.

ప్రతి తాలూకా, గ్రామంలో కూడా పెద్దఎత్తున సహాయక కార్యక్రమాలు ప్రారంభించాలని వృద్ధులు, అనాథలులకోసం గంజి కేంద్రాలను తెరవాలని అయన విజ్ఞప్తి చేశారు.

అన్ని స్థాయిలలో చౌక దుకాణాలను ప్రారంభించాలని అయన సూచించారు.

భూములు లేని బీదవారికి అవసరంవున్న రైతులకు ఋణాలు మంజూరు చేయాలని, పంచనీటి సమస్యకు పరిష్కారం కనుగొనాలని అయన కోరారు.

చేదలకు ఉపాధి చూపే నిమిత్తం, గుంతకల్, రేణిగుంట మధ్య జంట రైలు మార్గం నిర్మించాలని ఎర్రగుంట్ల వద్ద సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని అయన కేంద్ర ప్రభుత్వానికి సూచించారు.

శ్రీ పార్థసారథి మెమొరాండం

కడప, చిత్తూరు జిల్లాల తరచు క్షామానికి గురి అవుతూ వుండడం వల్ల, పరిశ్రమలు లేనందువల్ల వెనుకబడిన ప్రాంతాలుగా పరిగణించాలని మాజీమంత్రి, పార్లమెంటు సభ్యులు శ్రీ పి. పార్థసారథి తమ మెమొరాండంలో పేర్కొన్నారు.

ఈ జిల్లాలలోని 80 శాతం ప్రజలు తీవ్రమైన క్షామానికి గురి అవుతున్నారని అయన అన్నారు.

ఉదారంగా గ్రాంటు మంజూరు చేయాలని, పెద్దఎత్తున సహాయక కార్యక్రమాలు ప్రారంభించాలని అయన సూచించారు.

ఉపాధి సౌకర్యాలు కల్పించడంలో శాశ్వత ప్రయోజనకరమైన కార్యక్రమాలను చేపట్టాలని అయన కోరారు

రాయలసీమలో దుర్భిక్షాన్ని పూర్తిగా తుడిచిపెట్టే చర్యలు గైకొనాలని అయన కోరారు.

కమ్యూనిస్టు కార్యకర్తల విజ్ఞప్తి

నుమూరు రెండుపండలమంది కమ్యూనిస్టు కార్యకర్తలు కృష్ణాపురం విమానాశ్రయానికివచ్చి, కడపజిల్లాను దుర్భిక్ష ప్రాంతంగా ప్రకటించి, గంజికేంద్రాలను, చౌకదుకాణాలను ప్రతిగ్రామంలోను తెరవాలనివ్యవసాయ కూలీలకు స్వంత పూచీపై రెండుపండలనుండి చేయి రూపాయలవరకు ఋణాలు ఇవ్వాలని ప్రధానిని కోరారు.

వర్తకులు ధరలు పెంచి ప్రజలను దోచుకుంటున్నందువల్ల ఆహార ధాన్యాలు, వస్త్రాలు, పప్పులు, కిరోసిన్ భార్య తైలాల వ్యాపారాన్ని ఊతీయం చేయాలని వీరు కోరారు.

రాయలసీమలో భూగర్భ జల సర్వేజరిపించాలని కోరారు.

వీరు అందరు చేతులో అట్టలను ప్రదర్శిస్తూ విమానాశ్రయం గేటుకి ఎదురుగా నిలుచున్నారు.

వెనుకబడిన వర్గాలకు ఉపాధి సౌకర్యం

శ్రీకాకుళం జిల్లాకలెక్టరుకు శ్రీ పైలా సుబ్బారావు విజ్ఞప్తి

శ్రీకాకుళం, సెప్టెంబర్ 10— జిల్లా వెనుకబడిన తరగతుల సంఘం కార్యదర్శి శ్రీ పైలా సుబ్బారావు, జిల్లాలోని కొన్ని పరిస్థితులను గురించి జిల్లా కలెక్టరును విజ్ఞప్తి పత్రం సమర్పించారు. చేనేతపనివారు, పిల్లిబ్రాహ్మణులు, వడ్రంగం పనివారికి పనులు కల్పించాలని, తక్కావీ ఋణాలు మంజూరు చేయాలని అయన తన విజ్ఞాపన పత్రంలో కోరారు.

పట్టుపనిలో శిక్షణపొందిన 25 మంది హరిజన దారికలకు మిషన్లు సప్లయి చేయడంద్వారా పనులు కల్పించాలనికూడా అయన కోరారు.

పంకధార, పహేంద్రతనయుల మధ్యగల 20 గ్రామాలనుకలిపే బ్రిడ్జి లను పహేంద్రతనయ, సుమ్మడి గెడ్డలపై పెద్దవి నిర్మించాలని అయన విజ్ఞప్తి చేశారు.

రామనపల్లి మునసబు, రైతులకు బంజరు మూలు అమ్మకం, తక్కావీ ఋణాలను ఇప్పించడంలో అవినీతి పనులు చేస్తున్నారని శ్రీ సుబ్బారావుచేసిన లోపణపై జిల్లా కలెక్టరు తక్షణం చర్యలు తీసుకోవలసినదిగా అయా అధికారులను ఆదేశించారు.

పెట్టుబడి విలువపై ఆస్తిపన్ను విధింపు

హైకోర్టులో దావా వేయాలని రాకినాడ రేట్‌పేయర్ల సంఘం నిర్ణయం

రాకినాడ, సెప్టెంబర్ 10— పెట్టుబడి విలువపై ప్రవేశపెట్టనున్న మునిసిపల్ పన్నును వ్యతిరేకిస్తూ, స్థానిక రేట్ పేయర్స్ అసోసియేషన్ ఎకగ్రీవంగా తీర్మానించింది. మొన్న జరిగిన అసోసియేషన్ సమావేశానికి మునిసిపల్ కౌన్సిలర్ శ్రీ కె. సుబ్బారావు అధ్యక్షత వహించారు.

ఈ సమస్యపై ఉత్తర్వులు సవాలు చేస్తూ హైకోర్టులో దావా వేయాలని సమావేశం నిర్ణయించింది. ఈ ఉత్తర్వు అమలు గావుండా కాకినాడ మునిసిపాలిటీని నిలిపివేస్తూ తాత్కాలికంగా ఇంజంక్షన్ ఆర్డరు కోరేందుకు కూడా సమావేశం నిర్ణయించింది.

ఈ ఉత్తర్వు వచ్చే అక్టోబరు ఒకటవ తేదీనుంచి అమలులోకి రావలసివున్నది.

పాలస్తీనా కమాండోల అమానుష చర్య

అచార్య ఎన్. జి. రంగా ఖండన

విజయవాడ, సెప్టెంబరు 10—మ్యూనిక్‌లో ఇజ్రాయెల్ క్రీడాకారులను పాలస్తీనా కమాండోలు హత్యచేయడాన్ని ఖండిస్తూ కిసాన్ సమ్మేళన్ అధ్యక్షులు శ్రీ ఎన్. జి. రంగా మొన్న ఒక ప్రకటన చేశారు.

కడపిన మూడు దళాలుగా ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా అరబ్ రాజ్యాల కూటమి పాగిస్తూ వచ్చిన అమానుషమైన ప్రచారమే ఈ హత్యలకు దారితీసిందని అయన పేర్కొన్నారు.

సహకారబ్యాంకి ఉద్యోగుల ఇబ్బందులు

గన్నవరంసభలో విమర్శ

గన్నవరం, సెప్టెంబర్ 10— స్థానిక బ్యాంకి ఉద్యోగుల సమావేశం ఇటీవల కృష్ణాజిల్లాభూమి తనఖా బ్యాంకి ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. వెంకట రత్నం అధ్యక్షతన జరిగింది.

సమావేశంలో స్టేట్‌బ్యాంకి ఇండియా స్టాఫ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ పి.వి. రాజు బ్యాంకి ఉద్యోగుల సమస్యలపై ప్రసంగించారు. రాష్ట్రంలోని బ్యాంకులు సహకార రంగంలో నెలకొని వున్న ఎదిగిదులను గురించి అయన వివరించారు.

సహకార బ్యాంకులలో పనిచేస్తున్న ఉద్యోగుల వేతనం, పరిస్థితులు ఇతర ప్రైవేట్ పబ్లిక్ రంగాలలోని బ్యాంకి ఉద్యోగులకన్న తక్కువగా వున్నాయని అయన వివరించారు.

స్థానిక బ్యాంకి ఉద్యోగులలో ఒక సమన్వయసంఘం ఏర్పడింది.

మంగళగిరిలో రైతు శిక్షణ శిబిరం

పంచాయతీ సమితి ఆధ్వర్యాన

మంగళగిరి, సెప్టెంబరు 10— దొండ్లపాలెం రైతు శిక్షణా కేంద్రం అధ్వర్యంలో మంగళగిరిలో అయిదురోజులపాటు జరిగే రైతుల శిక్షణాకార్యక్రమం మొన్న ఇక్కడ ప్రారంభమయింది. దీనిలో మంగళగిరి పంచాయతీ సమితికి చెందిన రైతులకు శిక్షణ ఇస్తారు.

నాలుగవతేదీ ఉదయం కార్యక్రమానికి బి. డి. ఓ. శ్రీ ఎ. మోహనరావు అధ్యక్షత వహించారు.

వ్యవసాయ విస్తరణాధికారులు శ్రీ జగన్మోహనరావు, శ్రీరామిరెడ్డి, ఇతర అధికారులుకూడ హాజరయ్యారు. మధ్యాహ్నం శిక్షణకు వచ్చిన రైతుల సందేహాలు పరిష్కరించారు. కాసు వెంకటరెడ్డి ప్రసంగించారు.

రైతులు వ్యవసాయాభివృద్ధి సలహాలను అమలు జరపాలని అయన కోరారు. ఉత్పత్తిని హార్వెస్టింగ్ కమిటీలద్వారా విక్రయించాలనికూడ అయన సూచించారు.

సమితి అధ్యక్షులు శ్రీ గుజ్జల గంగాధర రెడ్డికూడ ప్రసంగించారు.

బి. డి. ఓ. వందన సమర్పణ చేశారు.

దొండ్లకేంద్రానికి చెందిన శ్రీ డి. సీతారామయ్య, శ్రీ వాసుదేవరావుల తరగతులను నిర్వహిస్తున్నారు.

రాష్ట్రంలో వేర్వేరుగా ఆహారమండలాల ఏర్పాటు

రెవిన్యూ బోర్డు సభ్యుడు శ్రీ భగవాన్‌దాస్ వెల్లడి

విశాఖపట్నం, సెప్టెంబర్ 10—

రాష్ట్రంలో ఆహార సరఫరా పరిస్థితిని మెరుగుపర్చడానికి ప్రత్యేకమండలాలను ఏర్పాటు చేయనున్నట్టు రెవిన్యూ బోర్డు మొదటి సభ్యుడు శ్రీ ఎన్. భగవాన్‌దాస్ ద్వారా తెలుస్తున్నది.

ఇలా ఏర్పాటు చేసిన ప్రతి మండలం ఒక రెవిన్యూబోర్డు సభ్యుని అధ్వర్యంలో వుంటుంది. ఈ ఏర్పాటువల్ల నిర్ణయాలు త్వరితగతిన గైకొనడానికి వీలవుతుందని అయన అన్నారు.

నక్కపల్లి పంచాయతీ సమితికి చెందిన లింగరాజుపాలెం గ్రామంలో 72 వేల రూపాయల ఖర్చుతో నిర్మించిన 42 గృహాలు హరిజన కాలనికి శ్రీ భగవాన్‌దాస్ ప్రారంభోత్సవం చేశారు.

సహకార ఉప్పు ఉత్పత్తి సంస్థకుకూడా శ్రీ భగవాన్‌దాస్ ప్రారంభోత్సవం చేశారు.

జిల్లా కలెక్టర్ శ్రీ ఎస్. ఎన్. అవస్థి ఈ సొసైటికి పదివేల రూపాయలతోపాటు, కొంత పెట్టుబడిపై 40 హెక్టార్లు భూమికూడా మంజూరు చేశారు.

"ఒక్క విశాఖ జిల్లాకే అయిదు కోట్లు సహాయం అవసరం"

మంత్రి శ్రీ ధాటం ఉద్ఘాటన

విశాఖపట్నం, సెప్టెంబర్ 10—ఒక్కవిశాఖపట్నం జిల్లాలోని పేద వర్గాల అవసరాలే రానున్న మూడు నెలలకు అయిదు కోట్ల రూపాయల సహాయం అవసరమౌతుందని విద్యా శాఖ మంత్రి శ్రీ ధాట్టం శ్రీరాంమూర్తి నిన్న ఇక్కడ చెప్పారు.

విశాఖపట్నం రెవిన్యూ అవసరాల దృష్టతలను ప్రభుత్వం వివరించుకొని గ్రామీణ ప్రాంతాలను ప్రత్యేక కోటాఇవ్వాలని అయన చెప్పారు.

"ఈ విధమైన ఈ సమసమాజతత్వం సిద్ధాంతం సాధించడంకోసం పెట్టుబడిదారీ స్థితిలో అమలుపరచే ఖర్చేం జరిగితే దీనిలో ఒకటి రెండు—రైతులకు మరీ బాధపెట్టే విషాలు ఉన్నవి కనుక వాటిని అతి జాగ్రత్తలో పరిశీలించాలనివనివిచేస్తున్నాను. నిన్న మొన్నటివరకు రైతుకు రాజు అన్నాము. రేపటికి పెన్నిధి అన్నాము. అతనిని అన్నదాత అని ప్రత్యేకంగాకూడ పిలిచాని వ్యాఖ్యానాలన్నీ చేస్తూ—ఉన్నవాడిని ఉన్నట్టు పుండనివ్వకుండా అతన్ని ఉత్సాహపరచి ఉత్పత్తిచేయని అతనిలోని జనస్వభావాన్నీ ఉపయోగపరచి అతనికి తలమునకలుగా డ్యాంకులలో అప్పులు ఇప్పించి ఇప్పుడు అప్పులన్నీ ఇవాళ మాట చెంపవు, అధికారులనే. అధికారులను దాగులేయుడానికి, మరుక్షణంకోసం పెట్టినటువంటి ఈ అప్పులు మాట చెంపవు. ఆ అప్పులలో కొరివినటువంటి భూములు మాట అక్కరలేదని ప్రభుత్వం చెబుతున్నదీ అంటే—ఇంతకన్నా హాస్యాస్పదమైన విషయం ఇంకలంచెత్తలంటే కృంగిపోయే కతరింది. కుంటుపు చేసేటటువంటి పరిస్థితి వెటగా ఉంటుని మనవి చేస్తున్నాను. ఈ రెండు మూడు మాటలతో నాకు ఈ సమయం ఇచ్చినందుకు తమకు కృతజ్ఞతలు తెలుపుతూ విరమిస్తున్నాను".

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ ప్రశంసలు

"శ్రీ మద్విరాట్ రాజారావు శ్రీ వాకాటి రామగోపాలకృష్ణ మహేశ్వర ప్రసాదరావు మొన్న 28వ తారీఖున దివంగతులయ్యారన్న వార్త విని నేను చాల విచారించినాను. ఆలోచించినాను. "జాతస్య మరణమ్ధ్రువం" అని. మనము పాన్నిహిత్యం వుంటే అ చేదాంతము తప్పవని మాట. ఈ రాజారావు నాకు మహోపకారులు" అని ఆంధ్రప్రదేశ్ అధ్యాపకుల డాక్టర్ విశ్వనాథ సత్యనారాయణ తన జోహార్లు అర్పించారు.

మద్విరాట్ మృతికి పర

కమాండోల షరతుకు పశ్చిమ జర్మనీ లొంగుబాటు

గెరిల్లాల శవాలను అరబ్ దేశానికి పంపడానికి సమ్మతి

కయిరో, సెప్టెంబర్ 9— మ్యూనిక్ సంఘటనలో హతులైన అయిదుగురు పాలస్తీనా కమాండోల భౌతికకాయాలను ఏఅరబ్ దేశానికి అయినా పంపడానికి పశ్చిమ జర్మనీ నేడు అంగీకరించింది.

కయిరోలో పశ్చిమ జర్మనీ రాయబారి హాన్స్ డార్జి షెఫర్ ఈ విషయాన్ని ఎ. సి విలేకరికి తెలియజేశారు.

నేటి ఉదయం 18 అరబ్ దేశాల సమితి ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రియాద్‌తో ఇంటర్వ్యూ జరిగిన సందర్భంగా తమ దేశం గైకొన్న ఈ నిర్ణయాన్ని ఆయనకు చెప్పినట్టు జర్మనీ రాయబారి అన్నారు.



త్రివేంద్రం—తిరుపతి రైలు మార్గానికి త్రివేంద్రంలో ప్రారంభోత్సవం చేయడానికి వెడుతున్న ప్రధాని ఇందిరా గాంధి, ఆమెకు కుడిప్రక్క రైల్వేమంత్రి శ్రీ టి.ఎ. పాయ్, ఎడమ ప్రక్క తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధిని చూడవచ్చు

వాఘా చర్చలలో ప్రతిష్టంభన?

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9— జమ్మూ-కాశ్మీర్ ప్రాంతంలో వాస్తవాధీన రేఖను గుర్తించే విషయంలో భారత పాక్ దేశాల రక్షణాధికారుల మధ్య ఇప్పుడు కొనసాగుతున్న చర్చలలో ఎలాంటి అభివృద్ధిని సాధించలేదని నేడు ఏడవ రోజు సాగిన సమావేశంలో వెల్లడైంది.

నార్తరన్ కమాండ్ ప్రధాన సైనికాధికారి లెఫ్టినెంట్ జనరల్ శ్రీ పి.ఎన్. భగత్ పాకిస్తాన్ ప్రధాన సైనికాధికారి లెఫ్టినెంట్ జనరల్ అబ్దుల్ హమీద్‌ఖాన్, భారత-పాక్ దేశాల సర్వేబృందాలు నేడు వాఘా వద్ద సుమారు మూడు గంటలపాటు సమావేశమైనప్పటికి వారు మిగిలిన 10 ప్రాంతాలకు చెందిన ఏ కొత్త మ్యాప్‌ను బదాలు చేయలేకపోవడం జరిగింది.

రెండు దేశాల సీనియర్ కమాండర్లు రేపు విశ్రాంతి తీసుకొని వచ్చే సోమవారం ఉదయం తిరిగి సమావేశమై చర్చలు కొనసాగించడానికి అంగీకరించారు.

పి. సి. సి. నాయకులకు కాంగ్రెసు అధ్యక్షుని సలహా

ముఖ్యమైన పదవులలోకి అభివృద్ధినిరోధకులు రాకుండా చూడాలని సూచిస్తూ సర్క్యులర్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9—

అభివృద్ధి నిరోధకులు, మతతత్వ పార్టీలకు చెందినవారు, స్వార్థపరులు కాంగ్రెసు పార్టీలోని ముఖ్యమైన పదవులు ఆక్రమించుకోకుండా కడు జాగ్రత్తతో చూడాలని కాంగ్రెసుపార్టీ అధ్యక్షులు శ్రీ శంకరదయాళ్ శర్మ పి.సి.సి.ల అధ్యక్షులు, లెజిస్లేచర్ పార్టీ నాయకులను ఆదేశించారు.

డాక్టర్ శర్మ ఒక సర్క్యులర్ పంపుతూ ఇలా పేర్కొన్నారు.

"మన పార్టీలోని వివిధ కమిటీలలో ముఖ్యమైన పదవులకు ఎన్నిక చేసేటప్పుడు సంఖ్యాబలం కంటె గుణాన్నే ప్రధానంగా తీసుకోవడం అత్యవసరం. వారి నీతినియాయతీలను పరీక్షించి విశ్వాసపాత్రులైన వారిని, పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడివుండే వారినే తీసుకోవాలి."

వివిధ కమిటీలకు డిసెంబరులో ఎన్నికలు జరుగుతాయి.

అవాంఛనీయ వ్యక్తులు పదవులలోకి రాకుండా చేయడానికి పూర్తిగా సంవత్సరం పాటు సాధారణ సభ్యత్వం పూర్తిచేయని వారు యాక్టివ్ మెంబర్స్ కానియకపోవడం ఒకటే మార్గమని అన్నారు.

"కాశ్మీరీల పోరాటానికి చైనా ప్రజల మద్దతు"

పీకింగ్‌కు ప్రతినిధివర్గం: అజాద్ కాశ్మీర్ పాలకపక్షం నిర్ణయం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9— "కాశ్మీర్ ప్రజల పోరాటం గురించి చైనా ప్రజలకు వివరించి వారి నైతిక, ఆర్థిక సహాయం పొందేందుకు" పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని పాలకపక్షం ముస్లిం కాన్ఫరెన్స్ వర్కింగ్ కమిటీ చైనాకు ఒక ప్రతినిధి వర్గాన్ని పంపాలని నిర్ణయించింది.

ఈ విషయం కరాచీ నుంచి వెలువడే ప్రసిద్ధ పత్రిక "డాన్" వెల్లడించింది.

ముస్లిం కాన్ఫరెన్సు వర్కింగ్ కమిటీ సమావేశం రావల్పిండిలో జరిగింది. ఈ సమావేశానికి హాజరైన వారిలో పార్టీ అధ్యక్షుడు సర్దార్ మహ్మద్ ఇబ్రహీంఖాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ ప్రెసిడెంట్ సర్దార్ అబ్దుల్ కయూమ్ ఖాన్ వున్నారు.

ఇట్టి ప్రతినిధి వర్గాలనే యూరప్‌కు, అమెరికాకు, ఇస్లామిక్ దేశాలకు కూడా పంపాలని పార్టీ నిర్ణయించింది.

"కాశ్మీర్ ప్రజల స్వయం నిర్ణయ హక్కుకు విరుద్ధంగా ఇండియా-పాకిస్తాన్‌ల మధ్య కుదిరే ఎట్టి ఒప్పందాన్ని అజాద్ కాశ్మీరీలు ఆమోదించజాలరు" అని పార్టీ పునరుద్ఘాటించింది.

మాజీ రాజాల తుపాకులకు లైసెన్సులు

అందరివలె పొందాలని కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9— తుపాకుల లాంటి ఆయుధాలుగల మాజీ సంస్థానాధీశులు వారి కుటుంబాలు మూడు నెలలోగా అందరివలె లైసెన్సులు పొందాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది.

మూడు నెలలోగా లైసెన్సులు పొందనివారికి వీలుకాకపోయిన పక్షంలో ఆ ఆయుధాలను లైసెన్సులు పంజూరుచేసే అధికారికి అప్పగించాలని కూడా ప్రభుత్వం సూచించింది.

ఆత్మకూరు— కడప మధ్య దారిదోపిడి

నెల్లూరు, సెప్టెంబరు 10— ఆత్మకూరు నుంచి కడప జిల్లాకు సైజులు తీసుకువెడుతున్న ఒకలారీని కడచిన ఆదివారం కడిది నాయుడుపల్లి వద్ద దుండగులు అటకాయించి, ఎనిమిది బస్తాలు దోచుకున్నారు. ఈ సంఘటన జరిగిన అనంతరం కడప - కర్నూలు మధ్య తెల్లవారుఝామున ప్రయాణికుల బస్సులుకూడ 3 గంటలపు నిలిపివేయడం జరిగింది. పోలీసులు సంఘటన జరిగిన ప్రాంతానికి వెళ్ళి సరకును స్వాధీనపరచుకున్నారు. కేసు నమోదుచేసి, దర్యాప్తు జరుపుతున్నారు.

పాట్నాలో ప్రశాంతి

రాష్ట్రంలో చెదురు మదురుగా హింసాయుత సంఘటనలు

పాట్నా, సెప్టెంబర్ 9— నాల్గురోజుల పాటు విస్తృతంగా హింసాత్మక సంఘటనలు జరిగిన అనంతరం పాట్నా నగరంలో నేడు ప్రశాంతి ఏర్పడినట్టు అధికారులు పేర్కొన్నారు.

అయితే రాష్ట్రంలో హింసాత్మక సంఘటనలు జరిగినట్టు కొన్ని ప్రాంతాల నుంచి వార్తలు అందినాయి

పరిస్థితి అదుపులో వుంచడానికి సివిల్ అధికారులకు తోడ్పడే నిమిత్తం సైన్యం, సరిహద్దు భద్రతాదళం, కేంద్ర రిజర్వు పోలీసుదళం ఉత్తర ప్రదేశ్, ఒరిస్సా పోలీసులు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు పంపబడ్డారు.

టూరిస్ బస్సు సైకిల్‌ను ఢీ కొన్న ప్రమాదంలో ఒకని మృతి

కైకలూరు సమీపంలో

గుడివాడ, సెప్టెంబరు 9— శ్రీ యు. నాగభూషణం అనే యువకుడు మరొకనితో కలసి నేటిమధ్యాహ్నం ఒంటిగంటకు భుజబలపట్నంనుంచి కైకలూరుకు సైకిలుపై వస్తుండగా అదే మార్గాన కైకలూరు నుంచి భీమవరం వెడుతున్న ఒక టూరిస్టు బస్సు లక్ష్మీనారాయణపురంవద్ద అ సైకిల్‌ను ఢీ కొన్న ప్రమాదంలో నాగభూషణం గాయపడి మృతి చెందారు. రెండవ వ్యక్తికి బలమైన గాయాలు తగిలాయని తెలుస్తున్నది. గాయపడిన వ్యక్తిని ఆసుపత్రిలో చేర్చారు.

గుడివాడ పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ డి. వి. లింగరాజు, బస్ డ్రైవరును అరెస్టుచేసిన సంఘటన గురించి దర్యాప్తు జరుపుతున్నారు.

విశాఖజిల్లా రావు పోలవరం గ్రామంలో మత్స్యకారుల పథకం

జిల్లాకలెక్టరు ప్రారంభోత్సవం

విశాఖపట్నం, సెప్టెంబర్ 10— నెక్కపల్లి పంచాయతీ సమితికి చెందిన రావుపోలవరంలో మత్స్యకారుల పథకానికి జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. ఎస్. అవంట ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభకు సమితి ప్రెసిడెంటు శ్రీ కె. సీతారామరాజు అధ్యక్షతవహించారు. ఈ గ్రామంలోని మత్స్యకారులకు ఒక్కొక్కటి 900 లు ఖరీదు చేసే పది చిన్న పడవలను కలెక్టరు పంచిపెట్టారు.

ప్రభుత్వం ఈ పడవల అమరికకు 33 లక్షల రూపాయలు వ్యయంచేసి పడవలు, వలలు సరఫరా చేస్తున్నదని శ్రీ ఎ. విశ్వయ్య అన్నారు.

శ్రీ ఎస్. రామరాజు కూడ ప్రసంగించారు. అయిదు వేల రూపాయల వ్యయంతో గ్రామంనుంచి సముద్రపు ఒడ్డు వరకు రోడ్ నిర్మించినందుకు కలెక్టరు, గ్రామస్థులను అభినందించారు. ఆయన 50 బైలాన్ వలలను పంచిపెట్టారు.

"చుట్టుపుట్టండి" నాటక ప్రదర్శనలు

హైదరాబాద్, సెప్టెంబర్ 10— జాతీయ కుటుంబ నియంత్రణ పక్షోత్సవాలను పురస్కరించుకొని, హైదరాబాద్‌లోని సంగీత, నాటక విభాగంవారు సెప్టెంబర్, అక్టోబర్ నెలలలో గుంటూరు జిల్లాలో 15 నాటక ప్రదర్శనలను ఏర్పాటు చేస్తున్నారు.

శ్రీ గోవిందవల్లభపంత్ హిందీలో రచించిన నాటకాన్ని "చుట్టుపుట్టండి" అనే పేరుతో తెలుగులోకి అనువాదం చేశారు. చక్కని హాస్యరసంతో, కుటుంబనియంత్రణ ప్రాధాన్యతను వివరించే ఈ నాటకాన్ని ఆంధ్రప్రదేశ్‌లో ఈ బృందంవారు 181 సార్లు ప్రదర్శించారు.

Printed and Published by
K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10
Editor:
Narla Venkateswara Rao

వియత్నాం యుద్ధంలో 140 లక్షల టన్నుల బాంబుల ప్రయోగం

—విజయవాడ సభలో గెరిల్లా ప్రతినిధి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

విజయవాడ, సెప్టెంబర్ 9— వియత్నాం యుద్ధంలో ఇంతవరకు 140 లక్షల టన్నుల బరువు బాంబులను అమెరికా ఉపయోగించి, మూడు కోట్ల ఏభై లక్షల జనాన్ని నాశనం చేయడానికి పూనుకొన్నదని, వియత్నాం ప్రతినిధి శ్రీ లేమిర్ నేటి సాయంత్రం ఇక్కడ జరుగుతున్న శాంతి ఆఫ్రో ఆసియా సంఘీభావ ఆరవ ఆంధ్రప్రదేశ్ మహాసభలో ప్రసంగిస్తూ తెలియజేశారు.

వియత్నాం నాశనం కోసం ఇంతవరకు 20 వేల కోట్ల రూపాయలు వ్యయపరచినదని, ఈ దురాక్రమణ ఏడు సంవత్సరాల నుంచి సాగుతున్నదని అన్నారు.

పన్నెండు వందల రకాల వైమానికదాడులు, మూడున్నర వేల బాంబులను ఏడు యుద్ధనౌకలను తమ దేశంమీద ఇంతవరకు ఉపయోగించిందని, విచక్షణలేకుండా బాంబుదాడులమీద, శ్రీలంకద కూడ బాంబులవర్షం కురిపించిందని ఆయన అన్నారు.

దేశంలోని ఎనభై శాతం గ్రామాలు సర్వనాశనమయ్యాయని యూనివర్సిటీలు, భవనాలు, కర్మాగారాలు నేలమట్టం చేశారని, అయినా అదాయులను తట్టుకొని పూగర్వంలో యూనివర్సిటీలను, కర్మాగారాలను పునరుద్ధరించుకొని స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం దేశ ప్రజలు వీరోచితంగా పోరాడుతున్నారని ఆయన చెప్పడించారు.

అమెరికన్ బాంబుల గ్రామాలను, నగరాలను నాశనం చేయగలవు గాని ప్రజల దేశభక్తిని, త్యాగనిరతిని మాత్రం తొలగించలేవని ఆయన అన్నారు.

వియత్నాం పోరాటంపట్ల భారత ప్రభుత్వానికి, ప్రజలకు సానుభూతి వున్నందుకు ఆయన హర్షాన్ని తెలియజేశారు.

తొలుత శ్రీ కాట్రగడ్డ నారాయణరావు పతాకావిష్కరణ జరిపారు.

శాంతి ఆఫ్రో, ఆసియా సంఘీభావ సభ హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగింది. సమావేశం రేపు కూడా కొనసాగనుంది.

సమావేశానికి శ్రీయుతులు కాట్రగడ్డ నారాయణరావు, చెన్నుపాటి వేణుగోపాలరావు, అనంతరామయ్య ప్రభృతులు అధ్యక్షులుగా వ్యవహరించారు.

శ్రీ జి. వి. ఎస్. శాస్త్రి స్వాగతం చెప్పారు.

ఆహ్వాన సంఘ కార్యదర్శి శ్రీ వి. వి రాఘవయ్య నివేదికను సమర్పించారు.

శాసనసభ్యులు శ్రీ వేదుల్లు శ్రీకృష్ణ, శ్రీ బలేనోరే ప్రభృతులు శాంతి ఉద్యమంపై ప్రసంగించారు.

సభానంతరం సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి.

రాజమండ్రి తాలూకా కార్యాలయంఎదుట వివిధ పార్టీల 'ధరణ'

ధరల పెరుగుదలకు నిరసన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజమండ్రి, సెప్టెంబర్ 10— బియ్యం, ఇతర నిత్యావసరవస్తువుల ధరల పెరుగుదలకు నిరసనగా స్థానిక తాలూకా కార్యాలయం ముందు నిన్న అఖిల పార్టీ కార్యాచరణ కమిటీ "ధరణ" నిర్వహించింది. శ్రీ పి. శాస్త్రారావు "ధరణ"కు నాయకత్వం వహించారు. శ్రీ శాస్త్రారావు, శ్రీ ఎం. సూర్యనారాయణ, నాక్కరు ఎ. వి. నాగేశ్వరరావు, శ్రీ పి. అప్పారావు తదితర ప్రముఖులు తహసీల్దార్‌తో సంభాషణలు జరిపారు.

ప్రభుత్వం అక్కడక్కడ బియ్యం కిలో రూపాయికి అమ్మేటట్లు ఏర్పాట్లు చేయాలని, సంవత్సర కూడా సూపర్ బజారులో అమ్మేటట్లు వారు కోరారు.

ఆహార ధాన్యాల వర్తకం ప్రభుత్వం చేపట్టాలని వారు నినాదాలు చేశారు.

సాంఘిక మార్పులు : అధ్యాపకుల బాధ్యత

విద్యా మంత్రి శ్రీ భాట్టం ఉద్బోధ

విజయవాడ, సెప్టెంబర్ 9—

విద్యను సాంఘిక మార్పులు తీసుకురాగల సాధనంగా గుర్తించి తమ సంక్షేమంకోసం ఇటీవల ప్రభుత్వం తలపెట్టిన వివిధ సౌకర్యాల దృష్ట్యా, అందుకోసం ఉపాధ్యాయులంతా కృషి చేయాలని రాష్ట్ర విద్యామంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి నేడిక్కడ చెప్పారు.

ఇటీవల ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రభుత్వం మంజూరుచేసిన ఉదారమైన పెన్షన్ పథకం, పెరక్షన్ గ్రేడ్ పద్ధతి వల్ల ప్రభుత్వానికి 2.5 కోట్లు ఖర్చవుతాయని అయన అన్నారు.

ప్రభుత్వం, ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయిలో అవార్డులు, గృహనిర్మాణ పథకాలు కూడా చేపట్టినదని శ్రీరామమూర్తి అన్నారు.

సాంఘిక మార్పులు తీసుకురావడంలో నేడు రాష్ట్రంలోని 2.5 లక్షల మంది ఉపాధ్యాయులకు, 50 లక్షల మంది విద్యార్థులకు బృహత్ బాధ్యత వున్నదని శ్రీ భాట్టం అన్నారు.

బోధన శిక్షణమైనదని, అది రాష్ట్ర కొట్టుడుగా వుండరాదని, ఆధునిక పద్ధతిలో సాగాలని మంత్రి అన్నారు.

"చైనాలో రక్షణ సంధి"

ఇది ఇలావుండగా ప్రసిద్ధ బలూచీ రాజయ నాయకుడు మీర్ అబ్దుల్ బక్ బులూచ్ ఒక ప్రకటనచేస్తూ, "పాకిస్తాన్ సమగ్రతను సక్రమంగా కాపాడుకునేందుకు పాకిస్తాన్—చైనాల మధ్య రక్షణ సంధి అవసరమ"ని కోరారు.

చైనాతో ఇట్టి ఒప్పందం అవసరమని పాకిస్తాన్‌లో ప్రస్తుతం పరిస్థితులు కోరుతున్నవని ఆయన అన్నారు.

అట్టి సంధిని చైనా సూచించినట్టయితే పాకిస్తాన్ వెంటనే అందుకు సంసిద్ధత తెలిపాలని ఆయన కోరారు.

కాశ్మీరీలకు అబ్దుల్లా విజ్ఞప్తి

శ్రీనగర్, సెప్టెంబర్ 9— విచ్ఛిన్నకర సంస్థ అయిన జమాయిత్-ఇ-ఇస్లామీని బహిష్కరించవలసిందిగా షేక్ అబ్దుల్లా కాశ్మీర్ ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

పాకిస్తాన్ విచ్ఛిత్తిలో ఈ సంస్థ పెద్ద పాత్ర వహించిందని శ్రీ అబ్దుల్లా నేడు విమర్శించారు.

ఇట్టిసంస్థ "కాశ్మీరీలనుకూడా విచ్ఛిన్నం" చేయగలదని ఆయన హెచ్చరించారు.

రామానుజపూర్‌లో చెంచు కాలనీ

కేంద్ర మంత్రి శ్రీ రఘునాథరెడ్డిచే ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

వరంగల్, సెప్టెంబర్ 10— ములుగు తాలూకా రామానుజపూర్ గ్రామంలో 22 గృహాలతో నిర్మించిన చెంచు కాలనీకి కేంద్ర కంపెనీ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ రఘునాథరెడ్డి నేడు ప్రారంభోత్సవం చేశారు.

గ్రామీణులలో ఆర్థిక సంబంధమైన మార్పు కొనం అధికారులు, అనధికారులు కలసి కృషిచేయాలని మంత్రి ఉద్బోధించారు.

డాక్టర్ మూర్తి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు జనార్దనరెడ్డి, పిచ్చిరెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

చెంచులకు, గిరిజనులకు అయిదు వేల రూపాయలు ఖరీదుచేసే బియ్యం, వస్త్రాలను శ్రీ రఘునాథరెడ్డి పంచిపెట్టారు.

కర్నూలులో భారీ వర్షం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

కర్నూలు, సెప్టెంబర్ 10— మొన్న ఇక్కడ భారీ వర్షం కురిసింది. మొన్న ఉదయానికి రికార్డయిన వర్షం 67.20. ఇంత వర్షం కురియడంతో ప్రజలలో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. మంచినీరు లభిస్తుందని సంతోషపడుతున్నారు.

ప్రకాశం శతజయంతి నిధికి 9 వేలు విరాళం

కర్నూలు జిల్లా గ్రామాధికారులచే

కర్నూలు, సెప్టెంబరు 10— ప్రకాశం శతజయంతి ఉత్సవాల నిధికి కర్నూలు జిల్లా గ్రామాధికారులు రూ. 9,800 లు విరాళం యిచ్చారు. ఈ విరాళం మొత్తం రాయలసీమ గ్రామాధికారుల సంఘ కార్యదర్శి శ్రీ సంజీవరావు జిల్లా కలెక్టరుకు అందచేశారు.

దూముల గరిష్ఠ పరిమితుల లెక్కలు తయారుచేసినందుకు వారికి ప్రభుత్వం అదనపు వేతనంక్రింద రూ 9800 లు మొత్తాన్ని చెల్లించింది. వారు ఈ మొత్తాన్ని పైవిధంగా విరాళం ఇచ్చారు.



ఎక్కడ
లైఫ్‌బాయ్
ఉన్నదో అక్కడ
ఆరోగ్యము ఉన్నది
లైఫ్‌బాయ్ సబ్బుతో స్నానం చేస్తే మీరు పరిశుభ్రంగా ఉంటుంది. తాజాగా, హాయిగా వుంటారు. లైఫ్‌బాయ్ వాసనం మీకు ఆరోగ్య ప్రదమైనది. క్షామరం వుండకోండి.
లైఫ్‌బాయ్
మురికిలో గల క్రిములను కడిగి వేస్తుంది
లింటాస్ - L.75-140 TL
హిందుస్థాన్ లివర్ వారి విశ్వ ఉత్పత్తి

4 లేబిళ్లకు మీకు

రికారి!
ఒక జార్
రికారి
ఇప్పటినుండి మీ రికారి జార్ మీదనున్న లేబిళ్లను భద్రపరచండి. కప్పు, సాసరు చినగకుండా, 4 లేబిళ్లు యిచ్చి మీకు దగ్గరగా నున్న డీలరునుండి సరిగమగా ఒక 50 గ్రాముల జాడను పొందండి. మీ ప్రత్యేకమైన కాఫీ —రికారి ఇన్‌స్టెంట్.
చిక్కనైన విలువైన, సంతృప్తి కలుగ చేసే మీకు ఇష్టమైన కాఫీని సేవించండి.
ఈ అవకాశము ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మరియు ఒరిస్సా రాష్ట్రములోని కొన్ని ప్రత్యేక పట్టణములలో మాత్రమే.
కొత్తది! అధికస్థాయి
రికారి
ఇన్‌స్టెంట్
ప్రత్యేక రుచిలో ప్రత్యేక కాఫీ


గడువుతేదీ!
మే అవకాశము 30
సెప్టెంబరు 1972వరకే
ACIL-180-303-TEL

సింథాల్ ఇచ్చే వాగ్దానం...

...నిలబెట్టుకో కలిగింది సింథాల్ ఒక్కటే

సింథాల్ ఒక్క చే 11 కలిగియున్న సబ్బు. ఈ అద్భుతమైన క్రిమి సంహారక పదార్థము, శరీర దుర్గంధమును, చర్మ లోపములను కలిగించు క్రిములను రూపుమాపుతుంది. ఈ విధంగా సింథాల్ మీ లావణ్యమును నిత్యనూతనముగా పురి మిమ్ము కోరితో బాగాగా వుంచుతుంది.

Interpub/GSC/5/72R Tel

ఆంధ్రజ్యోతి

సచిత్ర వార పత్రిక

చదవండి

Tenby Pilot

శ్రేష్టతలో, మన్నికలో సర్పాస్ & ఫ్లష్ రేంజ్ ఉపకరణములు ఉత్తమమైనవి.

అంతర్జాతీయంగా 70 సంవత్సరములకుపైగా ప్రశిద్ధి చెందినవి.

మీ సేవకు టెంబీ డీలర్లు సర్వదా సిద్ధం

ఆరోగ్యము మరియు ఆహ్లాదకరమైన వివాహ జీవితానికి మీకు మార్గదర్శి

శాస్త్రీయ పద్ధతిలో శస్త్ర చికిత్స లేకుండా పూర్తి ఆరోగ్యాన్ని పొందుటకు సెక్స్ స్పెషలిస్టును సంప్రతించండి. (22 సంవత్సరాల అనుభవం.) డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిస్టర్డు) నీకనము, నరముల బలహీనత చికిత్సద్వారా నయం చేసుకొని మీ వైవాహిక జీవితాన్ని సుఖవంతం చేసుకోండి. నరముల బలహీనతను మందులద్వారానే గాక ఎలక్ట్రిక్ చికిత్సవల్ల కూడా నయం చేయబడును. ఆంధ్రప్రదేశ్‌లో 1950 లో స్థాపించబడినది.

సంప్రదించువేళలు: ఉ॥ 8-00నుండి 1-00గం. సా॥ 4-00నుండి రాత్రి 9-30వరకు

రాయ్ మెడికల్ హాల్ బ్రాంచి ఆఫీసు: మొదటి అంతస్తు గాంధీనగరం (అలంకార్ టాకీస్ ఎదుట) విజయవాడ-3 (ఫోను: 74658)

హెడ్ ఆఫీసు: మొదటి అంతస్తు, పెయింట్ మేరీ రోడ్, (మనోహర టాకీస్ పక్క) సికింద్రాబాద్ (ఫోను: 72184)

అఖిల భారత అంకెల పోటీ

537 బహుమతులు పంచబడును.

బహుమతి కొరకై మీ అదృష్టము నిరీక్షిస్తూంది.

ఎంట్రీఫీజు లేదు ..... తెలివితేటలకు సంబంధించిన పోటీ

ఒక మొదటి బహుమతి: రాజదూత్ మోటారు సైకిలు
ఒక రెండవ బహుమతి: టెలివిజన్ సెట్
135 మూడవ బహుమతులు: 4 బ్యాండ్ ఆల్ వర్లు ట్రాన్సిస్టర్లు. ఒక్కొక్కటి ధర రు. 260/-
400 నాల్గవ బహుమతులు: ఆల్ వర్లు 3 బ్యాండ్ ట్రాన్సిస్టర్స్. ఒక్కొక్కటి ధర రు. 180/-

నిలువుగా, అడ్డముగా, అయిమూలగా ఎటుకూడినా ఇరువది ఒకటి (21) మొత్తము వచ్చునట్లు పై ఖాళీలు పూరించవలయును. ఒక అంకె ఒకసారి మాత్రమే ఉపయోగించాలి.

ఎంట్రెన్సు ఫీజు: ఫీజులేదు—ఇది తెలివితేటలకు సంబంధించిన పోటీ మాత్రమే

ఆఖరి పోస్టింగ్‌తేదీ: 22-9-72 ఫలితంతేదీ: 25-9-72

సహాయము కొరకు 18 మొత్తముగల సమానా

4	11	3
5	6	7
9	1	8

పోటీకి నిబంధనలు: (1) సాదా కాగితం ఉపయోగించాలి. (2) సవరణలు, దిద్దులు కల ఎంట్రీలు అంగీకరించబడవు. (3) ప్రమోటర్ల తీర్పానము ఖాయమైనది మరియు చట్టబద్ధముగా న్యాయమైనది. ఈ పోటీ వివరములో ఇది ఒక ముఖ్యమైనవరతు. (4) ఎంట్రీలమొక్క సక్రమము మా అఫిషియల్ సీల్డు సొల్యూషన్‌తో సరిపోల్చి జాగ్రత్తగా చూడబడును. (5) మొదటి బహుమతి మా అఫిషియల్ సొల్యూషన్‌తో సక్రమముగా వున్నట్లు కనుగొనబడిన దానికి ఇవ్వబడును. (6) రెండవ బహుమతి: పైన అడ్డముగావున్న రెండు వరుసలలో సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (7) మూడవ బహుమతి: మా అఫిషియల్ సొల్యూషన్‌తో ఏ వరుసలోనైనా, సంఖ్యలోనైనా సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (8) నాల్గవ బహుమతి: డాలో ప్రమోటర్లకు సంతృప్తి కలిగించిన ఎంట్రెంట్స్‌కు ఇవ్వబడును. (9) గెలుపొందినవారు సదరు బహుమతులు పొందుటకు పోస్టేజి, ప్యాకింగ్, లైసెన్సు ఫీజు చెల్లించాలి. (10) 3 మరియు 4 బహుమతులు పొందినవారుకూడా పైన తెల్పిన ఖర్చులతో కూడా ట్రాన్సిస్టరు ఖరీదులో సగం చెల్లించాలి. మరియు మా నిబంధనలకు, షరతులకు లోబడి వుండాలి. (11) పరీక్షలకు 45 పైసల పోస్టలు స్టాంపులు పంపండి. (12) మీవిడనామా ఇంగ్లీష్ లేదా హిందీలో వ్రాయండి. (13) ఒక దుటుంబము ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. (14) కటింగ్ లేక నిబంధనల కాపీ భవిష్యత్తులో ఉపయోగార్థము ఉంచుకోండి.

General Manager,

Air Marshal Agents

Gandhi nagar, Delhi-31

లక్షలకొద్దీ కుటుంబాలు ఉపయోగించు

Prestige

ప్రెస్టీజ్ ప్రెషర్ కుక్కర్—
మూడువిధాల లాభకరము

విస్తారత • శీఘ్రత • భద్రత

ప్రెస్టీజ్ 6 అనుకూలమైన సైజులలో లభిస్తూంది. దీంతోపాటు ఉపయోగకరమైన ఆల్ స్టీమ్-బట్లు, వంటఇంటి ఉపకరణాలు కూడ లభిస్తాయి. అమ్మకమైన తరువాత అతి విస్తృతమైన సర్వీసు సౌకర్యము.

తయారీ:
టిటి. (ప్రైవేట్) లిమిటెడ్, బెంగళూరు 16

TTP-7123

దక్షిణ మండలములకు
డిస్ట్రిబ్యూటర్లు:

మెస్సర్స్ మహమ్మద్ ఇబ్రహీం & కం. ప్రై. లిమిటెడ్
11A/1, మౌంట్ రోడ్, మద్రాసు-2.

బ్రాంచి ఆఫీసు:
మెస్సర్స్ మహమ్మద్ ఇబ్రహీం & కం. ప్రై. లిమిటెడ్
5-8-522, అబిడ్ రోడ్, హైదరాబాద్-1

సేల్సు & సర్వీసు

హైదరాబాద్	మెస్సర్స్	మహ్మద్ ఇబ్రహీం & కం. ప్రై. లిమిటెడ్. 5-8-522, అబిడ్ రోడ్.
	"	క్రిస్ స్టోర్స్, అబిడ్ రోడ్.
సికింద్రాబాద్	"	చెల్కో ఎంటర్‌ప్రైజెస్, రాష్ట్రపతి రోడ్.
విజయవాడ	"	కృష్ణా మెటల్ స్టోర్స్, ప్రకాశంరోడ్, గవర్నర్‌పేట
గుంటూరు	"	గ్యాస్ & జనరల్ ట్రేడర్సు, బ్రాడీపేట.
రాజమండ్రి	"	హిందూస్తాన్ ఏజెన్సీస్, మెయిన్ రోడ్.
బందరుపట్టణం	"	ఆరిఫ్ షాప్ (ఏజెన్సీస్) మెయిన్ రోడ్.
	"	ప్రీతి ఎంపోరియం, మెయిన్ రోడ్.
కాకినాడ	"	రాజు ఎంపోరియం, సుధాస్ రోడ్
పాలకొల్లు	"	హేమీ హోం గ్యాస్ కం., మెయిన్ రోడ్.
నెల్లూరు	"	కాంతి స్టోర్సు, 18/285, చిన్నబజారు.
తిరుపతి	"	ట్రేడ్ సెంటర్, ప్రకాశం రోడ్

సెప్టెంబర్ 15 విడుదల!
ఉదయంతోటతో
విజయవాడ: శేష్‌మహల్
ప్రథమ ప్రారంభ చిత్రం మరియు
నవరంగ్ (A/C)

ఉత్తరహిందూస్థాన్‌లో రికార్డు కలెక్షన్లతో నడుస్తున్న మేటి చిత్రం!

రాఖీ
మనోజ్‌కుమార్
ప్రేమ్‌నాథ్ ఇతరులు

ఫిల్మ్‌నగర్ సమర్పించు...

బేయిమాన్

ఈస్ట్‌మన్ కలర్

సంగీతం: శంకర్ జైకిషన్

ఆంధ్రా: గిరీష్ రితిజ్; సిబిఎ: శోభనాథ్ రితిజ్ రితిజ్. SUHRNA

గ్రామ్స్:
"షుగర్స్"
తణుకు

ఫోనులు:
ఎ. బి. యక్స్. 261, 262 & 263
(మూడు లైనులు)

ది ఆంధ్ర షుగర్స్ లిమిటెడ్

వెంకటరాయపురం, తణుకు సౌత్ సెంట్రల్ రెల్వే, పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్

(స్థాపితం: 1947)

ఉత్పత్తిదారులు

తణుకు ఫ్యాక్టరీలో
- షుగర్
- ఇండస్ట్రియల్ ఆల్కహాల్
- డినేచర్డు స్పిరిట్
- ఎసిటిక్ ఎన్‌హైడ్రైడ్
- ఎసిటిక్ యాసిడ్
- ఎథిల్ ఎసిటేట్
- సోడియం ఎసిటేట్

కొవ్వూరు ఫ్యాక్టరీలో
- సూపర్ ఫాస్ఫేటు
- సల్ఫ్యూరిక్ ఏసిడ్
- క్లోరిన్
- హైడ్రోక్లోరిక్ ఏసిడ్
- కాస్టిక్ సోడా
- (లైక్విడ్, సాలిడ్, ఫ్లేక్)